*Issued :—* 1955.

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## FRIDAY THE 5th NOVEMBER 1954.

## VOLUME X – NO. 5

CONTENTS


| | Pages |
|---|---|
| I. Questions and Answers | 1 |
| II. Privilege motion re: 'Visalandhra' dated 5-11-1954 casting aspersions on the Members of the Legislative Assembly. | 29 |
| III. Motion under Rule 48 of the Madras Assembly Rules (contd.) | 32 |


PRINTED FOR ANDHRA GOVERNMENT PRESS
BY VEMKATRAM POWER PRESS, ELURU.

1955

*Price 6 annas.*

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Friday, 5th November, 1954**

The House met in the Assembly Chamber, Kurnool, at eleven of the clock, Deputy Speaker (Sri P. Suryachandra Rao) in the Chair.

## 1. QUESTIONS AND ANSWERS

### Starred Questions.

### Land cultivation on cooperative basis.

* 20 Q.—Sri S. VEMAYYA Will the Hon'ble the Minister for Planning and Public Health pleased to state:

(*a*) whether the Government of India called for any proposals of land cultivation on Co-operative basis, and

(*b*) if so, what the proposals are?

The Hon. Sri D. Sanjivayya.—

(*a*) and (*b*) In connection with the recommendations of the Conference of the State Ministers of Agriculture and Co-operation held in September, 1953, for the setting up of large mechanised farms by the Government of India to reclaim cultivable waste lands and cultivate them as Central Farms, the Government of India in the Ministry of Food and Agriculture have, among others, suggested that State Governments may draw up schemes for settling landless labourers on co-oprative lines, on blocks of newly reclaimed and cultivable waste lands. Co-operative Land Colonisation Societies which aim at improving the economic condition of agricultural labourers and increasing food production by reclaiming waste lands and bringing them under the plough, have already been in vogue in this State. The suggestion of the Government of India is, however, under examination in consultation with the Registrar of Co-operative Societies and the Board of Revenue.

Sri S. Vemiah:— May I know, Sir, how long will it take for the Government to submit all the schemes to the Government of India? May I also know whether this scheme applies to private land also?

5th November 1954]

The Hon. Sri D. Sanjivayya — I do not think the scheme would apply to private lands. In regard to the first part of the question, the Government would soon send a report to the Government of India.

Sri Pragada Kotaiah .—ఆర్యా, రాష్ట్రంఅంతటా వ్యక్తిగతముగా సేద్యము జరుగుతున్న సందర్భములో సమిష్టి సహకార పద్ధతులమీద సేద్యము మంచిదని ప్రభుత్వంవారు భావిస్తున్నారా ?

The Hon. Sri D. Sanjivayya — సమిష్టి సహకారపద్ధతుల మీదచేస్తే బాగానేఉంటుంది గాని ఇక్కడఉన్న పరిస్థితులవల్ల కొన్ని సరిగా పనిచెయ్యడములేదు.

Sri C. V. K. Rao .—స్టేటుగవర్నమెంటు యూనియను గవర్నమెంటుకు ఇచ్చిన ప్రపోజల్సు కాపీలు రేపటిలోగా అందచేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya :— స్టేటు గవర్నమెంటు సెంట్రలు గవర్నమెంటుకు ప్రొపోజల్సు ఏమీ పంపలేదు. సెంట్రలు గవర్నమెంటే కొన్ని స్కీములను పంపి వాటిమీద మా అభిప్రాయం పంపమంది. మేము మా అభిప్రాయాలు పంపించాము.

Sri P. Venkatasubbayya:— సహకార పద్ధతులలో వ్యవసాయము సాగించినపుడు ప్రభుత్వం ఇంప్లిమెంట్సుద్వారానూ, మెన్యూర్సు సప్లైచేసి, బులుడోజర్సు ఇచ్చి సహాయం చేస్తారు. రిక్లమేషను చార్జీలుకూడా ఇస్తారా ?

The Hon. S ri D Sanjivayya:— బులుడోజర్ల విషయమై నాకు తెలియదు. పర్చేజి ఆఫ్ మెన్యూరు, రిక్లమేషనుచార్జస్ విషయమై డబ్బు ఇస్తారు.

**Village Level Workers.**

•28 Q. Sri S. Vemiah :—Will the Hon'ble Minister for Planning and Public Health be pleased to State :

(*a*) Whether the Government of India asked this State to submit the names of women who are willing to work as Village Level Workers.

(*b*) If so, how many names were submitted by this Government so far ?

[ 5th November 1954

The Hon Sri D. Sanjivayya —

(a) No such reference has been received.

(b) Does not arise

Sri S Vemiah —— ఇప్పుడు ఈ స్టేటులో village level workers ఎంతమంది పనిచేస్తున్నారు? అందులో ఎంతమంది స్త్రీలు ఉన్నారు? క్రొత్తగా ఎవరినైనా village level workers ను అప్పాయింటు చేయడానికి ప్లానుకుంటూరా?

The Hon Sri D Sanjivayya —— I would like to have notice. కొత్తగా ఎవరినైనా అప్పాయింటు చేస్తారా అని అడుగుతున్నారు. నూరుమందిని అప్పాయింటుచెయ్యాలని అనుకొంటున్నాము.

Sri R. Siddanna Gowd·—— ఇప్పుడు రాష్ట్రం పర్యంతము Notional Extension Service అని పెట్టారు. విలేజి లెవెలు వర్కర్లు అగ్రికల్చరల్-ఎకనమిక్స్ గ్రాడ్యుయేట్సు, సోషాలజీలోతర్ఫీదు అయినవారు ఎంతమంది ఉన్నారు?

The Hon. Sri D. Sanjivayya·—— దాదాపు 80 మంది ఉన్నారు. అందులో అగ్రికల్చరలు గ్రాడ్యుయేట్సు, ఎకనామిక్సు గ్రాడ్యుయేట్సు, సోషలు ఎకనామిక్సు, సోషియాలజీవారు ఎంతమందో వివరములులేవు. ప్రత్యేక ప్రశ్నవేస్తే వివరములు తెప్పించి చెప్పగలను.

Sri V. Sri Krishna:—— విలేజి లెవెలు వర్కర్సులో కొంతమంది అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్సు ఉన్నారు. వారికి వెటర్నరీ డాక్టర్లకు ఇచ్చే దానిలో సగంకంటె తక్కువగా ఇస్తున్నారు. స్కేల్సు పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నంచేస్తుందా?

The Hon. D. Sanjivayya:—— విలేజి లెవెలు వర్కర్సుకు 45/- ఇస్తున్నాము. అగ్రికల్చరలు గ్రాడ్యుయేట్సును అప్పాయింటుచేసినపుడు రు. 60/-తో ప్రారంభంచేసి రు. 80/-వరకు పెంచుతారు.

**Dy. Tahsildars, Tahsildars & U. D. C. s in Nellore District.**

*139 Q.—Sri S. Vemiah :- Will the Hon. the Minister for Land Revenue be pleased to state :

The number of officers working as Deputy Tahsildars, Tahsildars and Upper Division Clerks in Nellore District and the Number of Harijans in each category ?

5th November 1954]

The Hon. Sri K. Koti Reddi — The number of officers working as Tahsildars, Deputy Tahsildars and Upper Division Clerks in the Nellore District is as below

| | |
|---|---|
| Tahsildars | 19 |
| Deputy Tahsildars | 27 |
| Upper Division Clerks | 73 |

There are no harijans in any of these categories.

తాసీల్దార్లు 19, డెప్యూటీ తాసీల్దార్లు 27, U D. C లు 73 అందులో హరిజనులు ఎవరూ లేరు.

Sri S. Vemiah — ఈ మూడు కేడర్లలో ఒక్క హరిజనుడూ లేడు. కాబట్టి lower division clerks ను కొంతమందిని Upper division కు ప్రమోటు చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? డిప్యూటీ తాసీల్దారునుండి తాసీల్దారుగా ప్రమోటు చెయ్యడానికి ఎంతకాలము పడుతుందో సెలవిస్తారా?

The Hon. Sri K. Koti Reddi :— డిప్యూటీ తాసిల్దారు గ్రేడులోనా? డిప్యూటీ కలెక్టరు గ్రేడులోనా? వీటిరెండింటికి reservation ఉంది. Qualification లు ఉంటే reservation ప్రకారము ప్రొమోషను చెయ్యవచ్చును. మీ జిల్లాలో బహుశః qualified వారు లేరేమో! ఎందుకుగాను ఆ జిల్లాలో ఎవరూ లేకుండా ఉన్నారో నేనుచెప్పలేను. Educational qualification ఉన్నవారు ఎవరూ లేరేమో. U.D.C. నుండి డిప్యూటీతాసీల్దారు, తాసీల్దారునుండి డిప్యూటీ కలక్టరుగాను ప్రొమోటు చేస్తారు. నా దగ్గరకు నెల్లూరు విషయం రాలేదు. ఏదైనా వచ్చినపుడు సామాన్యముగా general efficiency సరిగాఉంటే కొన్ని కొన్ని కేసులకు age limit అయిపోయినా రికమెండు చేస్తున్నాము. Backward classes, scheduled classes విషయంలో age గమనించకుండా exemption ఇవ్వవలెనని general instructions లోకూడా ఉంది. Lower division నుండి upper division కు పంపేటప్పుడు జాగ్రత్తగా గమనించవలెనని ఇన్స్ట్రక్షన్సుఉన్నవి. బహుశః educational qulifications ఉన్నవారు లేరేమో? ఏమైనప్పటికి ఇప్పుడు వస్తున్నారు. Future లో చాలా బాగుండవచ్చును.

Sri Pillalamarri Venkateswarlu — నెల్లూరు జిల్లాలో lower division లోగాని, upper division లోగాని అసలు హరిజనులు ఎందుకుగాను లేకుండా ఉన్నారు? అసలునాటివి ప్రామాణ్యంచేసి ప్రపోర్షనుకు తగినట్లుగా చేయడానికి ప్రభుత్వం ఏమి steps తీసుకొంది? ఇకముందు ఏమిచేసేదానికి పూనుకుంటుంది?

The Hon Sri K Koti Reddi —Age restrictions గూర్చి నించకుండా ఇస్తునేఉన్నాము. అప్పరు డివిజనుకు age restriction లేదు Lower division లో కూడా ఎవరూలేరేమో! అందుచేత U D C లు లేరు. U D C కి direct recruitment లేదు. నెల్లూరులో ఇదివరకు ఎక్కువమంది హరిజనులు లేకుండా ఉండవచ్చును.

Sri V Chidanandam —హరిజనులు అంటే హరిజన christians కూడా చేరుతారా?

The Hon Sri K. Koti Reddi —నేరుగా హరిజనులుగా నుండేవారు క్రిష్టియన్ మతం అవలంబిస్తే హరిజనులు అనేపదం apply అవుతుంది.

Deputy Speaker .— Regarding Question No. 140, the Member has told me that he is not putting the question

**Accumulation of silt in Godavari river.**

* 61 Q.—Sri K. Krishna Rao :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state·

(*a*) The steps proposed to be taken by the Government to remove the accumulation of silt in the Godavari river at the crest of the anicuts between Dowlaishwaram and Vijeswaram.

(*b*) the steps proposed to be taken by the Government to remove the accumulation of silt in Nellore Tank, and the Kanigiri Reservoir in Nellore District; and

(*c*) the period before which the irrigation systems in (a) and (b) are proposed to be renovated ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—

(*a*) Except to keep the approach channels to the three head sluices clear, nothing else is feasible or necessary.

[..] no steps are proposed to be taken to remove the s[ilt] [..] the crest of the Anicuts.

(b) When storage is seriously affected, it is restored by raising the bund a foot or so to restore the capacity and no desilting of tanks is done.

(c) The question does not arise in view of the replies to (a) and (b) above

ఆనకట్ట దగ్గరనుంచి మూడు head sluices దగ్గర మేట పడకుండా చేయటంతప్ప వేరేమార్గం ఇప్పుడు ఏమీలేదు. వేరేచర్యలు ఏమి తీసుకోకంలేదు. ఆనకట్టదగ్గర ఎక్కువమేట చేరినప్పుడు ఆనకట్ట యొక్క ఎత్తును 1, 2 అంగులు పెంచటంతప్ప silt తీయడంజరగదు.

Sri K. Krishnarao ——ఈవిధంగా silt accummulate అవడం వల్ల East & West Godavari లలో second crop కాని, నెల్లూరు జిల్లాలో కొన్ని ఆయికట్లల్లో చేరిన lands కాని నీరులేకపోవడం జరుగుతోంది. ఉపయోగకరమైన mechanised methods ద్వారా silt remove చేసేప్రయత్నము చేస్తారాఅని అడుగుతున్నాను.

The Hon. Sri N Sanjeeva Reddi — మనకున్న విధానాలతో, పద్ధతులతో తృప్తిపడాలి. Mechanised methods సంగతి ఎప్పుడో చూసుకోవాలి. తాత్కాలికంగా మన engineers ఇచ్చే సలహాలు ఇవి మాత్రమే.

Sri B. Lakshminarasa Raju·—— విజ్జేశ్వరంలాకు మొగలో విపరీతమైన ఇసుకమేటలువేసి West Godavari లో సుమారు 50000 ఎకరాలలో పంటనష్టమైనట్లు గవర్నమెంటుకు తెలుసా? వచ్చే సంవత్సరం పంటకైనా నష్టంలేకుండా చూస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi·—— ప్రభుత్వానికి తెలుసును. ప్రభుత్వం తగుచర్యలు తీసుకుని హెచ్చునష్టం రాకుండా చేసింది. ఈ సంవత్సరంకూడా ఇసుకతిన్నెలు వుండవచ్చునని పిస్తోంది. తప్పకుండా ప్రభుత్వం తగుచర్య తీసుకుంటుంది.

**Sri S. Narayanappa**:——ఒక నెల్లూరు జిల్లాలోవుండే చెరువులలో మన్నును తీసివేసేదేకాకుండా రాష్ట్రంమొత్తంమీద శతాబ్దాల

తరబడి కట్టిన చెరువులలో వుంటేమట్టిని తీసివేసేవిషయంలో ప్ర... ప్రత్యేకంగా ఒక సమగ్రమయిన పరిశీలన జరిపించి, ఒకస్కీము ... చేయించి, వాటిని మంచిస్థితిలో వుంచేదానికి ఏర్పాటు ...

Deputy Speaker —ఒక ప్రశ్నరూపంగా వుండాలి ... కాదు.

The Hon Sri N Sanjeeva Reddi — ఉపన్యాసమైన తరువాత question mark పెట్టారు కాబట్టి చెబుతాను ఈ ప్రాంతంలో కూడా రాయలనాటి చెరువులు పూడిపోయాయి అని తెలుసు వాటికి మార్గం ఒకటే కట్టలు ఎత్తుచేయడం ... చేస్తాయి

Sri P Pundarikashacharyulu —Generalగా river channels దగ్గర వుండే silt remove చేయడం ప్రభుత్వబాధ్యతా? రైతుల బాధ్యతా? ప్రభుత్వంచేస్తే రైతులవద్దనుండి contribution వసూలు చేస్తున్నారా?

Thn Hon Sri N. Sanjeeva Reddi.— చిన్న కాలువలకు ప్రజలే చేసుకుంటారు. పెద్దపెద్ద ఆనకట్టలకు లక్షలురూపాయలు ఖర్చు చేయాలంటే ప్రభుత్వమే ఆ బాధ్యత స్వీకరిస్తుంది పటికాలువలు కొన్ని వున్నాయి వీటికి పట్టెడుసుకితిన్నెలు రైతులే తీసుకుంటారు. డెల్టా areas లో లక్షలు అవుతుంది కాబట్టి ప్రభుత్వమే యీ కాస్త భారాన్ని తీసుకుంటుంది. వీటికి contribution గా ప్రభుత్వం ఏమీ వసూలుచేయడం లేదనే నాభావం.

**Agreement about the apportionment of the proceeds of the temple lands.**

*62 Q. Sri Vavilala Gopalakrishnaiah Will the Hon. the Minister for Finance and Law be pleased to state

(a) Whether there was any agreement between the Government and the Archakas of the temple about the apportionment of the proceeds of the temple lands; and

(b) if, so what they are and on what basis they are worked out?

The Hon. Sri T. Viswanatham:—

(a) and (b) : The mater is under the consideration of the Government.

ఆలోచనలోవుంది ఈ వ్యవహారం.

5th Novemeer 1954]

Sri Vavilala Gopalakrishnaiah:—ఈ సమంగా Advocate-General గారు, Endowments Commissioner, మంత్రిగారు ముగ్గురు కలిసి ఆలోచించి ఒకనిర్ణయానికి వచ్చారు అని పత్రికలలో వచ్చింది. అబద్ధం అనుకోమంటారా? అభ్యంతరం లేదు.

The Hon. Sri T. Viswanatham —— వ్రాయటానికి అబద్ధం, అబద్ధం ఎందుకు? ఆ పేర్లలో రెండు పేర్లు నిజం మిగతాది తప్పు.

**Supersession of the Co-operative Central Banks.**

*63 Q.—Sri K. Krishna Rao:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state :

(*a*) the names of the Co-operative Central Banks which are under supersession, and the date from which each of such Banks are under continuous supersession and the reasons for such supersession in each case, and

(*b*) Whether the State Co-operative Bank was consulted before each order of supersession, and before each order of re-newal of supersession, and if so :

(i) in what cases the prior approval of the State Bank was obtained before the order of supersession, and

(ii) in what cases supersesion orders were passed without such prior approval or against the opinion of the State Bank refusing to recommend supersession ?

The Hon. Sri D. Sanjivayya :—

(*a*) The Cuddapah District Co-operative Central Bank Limited is the only Bank which is under supersession at present. The Committee of the Bank was superseded for a period of one year from 26-5-53 in the first instance as many defects and irregularities were noticed in its working and as it was considered expedient to safeguard the interests of the depositors and other creditors and to place the affairs of the Bank on a proper and stable footing. As there was still some work to be done by the Special Officer to pull up the affairs of the Bank and to revitalise its affiliated societies, the period of supersession was extended by another year from 26-5-54.

[5th November 1954

(*b*) The Madras State Co-operative Bank was consulted by the Registrar of Co-operative Societies prior to the supersession of the Committee of the Cuddapah District Co-operative Central Bank as required under section 43 (5) of the Madras Co-operative Societies Act 1932 and the State Bank agreed to the proposal of the Registrar to supersede the Committee. As no consultation with the State Bank is necessary for extension of the period of supersession and as the Registrar is competent to extend the period of supersession at his discretion under section 43 (1) of the Madras Co-operative Societies Act, 1932, the State Bank was not consulted in regard to the extension of the period of supersession. A copy of the proceedings of the Registrar extending the period of supersession has, however, been communicated to the Andhra State Co-operative Bank.

Sri M. Kune Rao. — Point of order, Sir, తెలుగు అంటే ఎక్కువ ఇష్టంవున్న డిప్యూటీ స్పీకరుగారు కూడా సమాధానాలు తెలుగులో కాకుండా ఇంగ్లీషులో చెబితే ఊరుకుంటున్నారు. దీనివల్ల ఇంగ్లీషురాని సభ్యులకు అన్యాయం జరుగుతుంది. ఈ అన్యాయం నుంచి కాపాడాలని కోరుతున్నాను.

Deputy Spearer·— దీనికి point of order ఎందుకో తెలియడంలేదు. ఈ విషయంలో "should" అని చెప్పడానికి Chair కు constitutional గా అధికారం లేదనుకుంటాను. తెలుగులో సమాధానాలు చెప్పడం మంత్రుల ఆదరాభిమానాలతో కూడుకున్న విషయం. వారు చెబితే నాకు అభ్యంతరంలేదు.

**The Hon. Sri D. Sanjivayya:**— ఆదరాభిమానాలతో చెప్పమంటారా? దీన్ని translate చేయుటానికి అరగంట పడుతుంది.

**Deputy Speaker·—That is your will. I cannot say.**

**The Hon. Sri D. Sanjivayya:**—ప్రస్తుతం ఒక **bank** మాత్రం **supersession** లో ఉన్నది. అది కడప **District Co-operative Central Bank.** 26-5-53 నుంచిఒక సంవత్సరం వరకు **supersede** చేయబడింది. ఆ **bank** యొక్క పరిస్థితులు బాగులేనటువంటి కారణంచేత, తరువాత

5th November 1954]

యింకో సంవత్సరంవరకు యీ superession period పొడిగించబడింది. Madras Co-operative Societies Act 43, 5 సెక్షను ప్రకారంబక Bankను supersede చేయవలసినప్పుడు state bank తో సంప్రదించి చేయవలసి వున్నది. ఆవిధంగా రిజిస్ట్రారుగారు Madras state Co-operative State Bankను consult చేసినాక superside చేశారు. Extension చేసేటప్పుడు రిజిస్ట్రారు state Bank ను cosult చేయవలసిన అవసరంలేదు కాబట్టి సంప్రదించలేదు

Sri K Krishna Rao — చికాకోల్ Central Bank యిదివరకు supersede చేశారు సాధారణంగా over dues వున్నాయని దావాలువేస్తే డిక్రీలు అమలుజరిపి supersede చేస్తున్నారు. వాటికి సహాయంచేసి ఆదాయాభివృద్ధి చేయకుండా supersede చేసి రైతులవద్ద డబ్బు గుంజుకున్నారు ఇప్పుడైనా ధనసహాయం చేస్తారా ?

The Hon. D. Sanjivayya :— డబ్బు రాబట్టకపోతే రైతులకు డబ్బు అప్పుయివ్వడం అనేపనిని banks చేయలేవని నాఅభిప్రాయం.

Sri N. Sivarami Reddi — కడప సెంట్రలు బ్యాంకులో ఉన్న కొంతమంది పెద్దమనుష్యులు రు 20 వేలు తినివేయడం జరిగింది దీనినిగురించి విచారణ జరిపించడానికి మంత్రిగారు పూనుకుంటారా ?

The Hon. D. Sanjivayya·— విచారణ జరిపాము నిజంగా misbehave చేసినవాళ్ళను తీసేసి Special Officer ను వేశాము.

Sri Pillalamarri Venkateswarlu·— పెద్ద సమాధానాలు చదువుతూవుంటే follow కావడానికి సభ్యులకు కష్టంగా వున్నది. ఈ విషయం మంత్రులకుకూడా తెలుసు ప్రశ్నలకు పూర్తిగా న్యాయం చేయాలంటే ముందుగా అవి cyclo style చేసో, print చేసో table పైన పెట్టించమని నా suggestion. దానిని ఆమోదించమని కోరుతున్నాను.

**Exemption to handloom cloth from Sales Tax.**

*64. Q.—Sri V. Rama Rao:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state :

(a) Whether the Central Government had asked the State Government to grant exemption to handloom cloth from sales tax; and

[5th November 1954

(*b*) If so, the action taken thereon by the State Government ?

The Hon Sri S B P Pattabhirama Rao —

(*a*) The Government of India commended to the State Government, the recommendation of the All India Handloom Board for the exemption of handloom cloth from the levy of sales tax.

(*b*) The Government in their order No 147, Finance, dated 22-2-1951 exempted persons who deal *exclusively* in handloom cloth from liability to sales-tax.

(a) కేంద్రప్రభుత్వం All India Handloom Board వారి recommendations బట్టి ఆంధ్ర ప్రభుత్వానికి యీ చేనేతగుడ్డకు sales tax పూర్తిగా exempt చేయమని recommend చేశారు

(b) ఆంధ్రప్రభుత్వం 147 Finance 22-2-54 తేదీ గల ఆర్డరులో ప్రత్యేకంగా చేనేతగుడ్డలను విక్రయించినవారికి యీ sales-tax నుంచి మినహాయింపు యివ్వబడింది

Sri V. Rama Rao —ఆర్డరు ఏ తేదీనుంచి అమలులోకి వచ్చిందండి ?

The Hon Sri S B. P. Pattabhirama Rao- First April 1వ తేదీనుంచి.

**Compost pits in the State**

*65 Q — Sri S. Vemiah — Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state :

(*a*) the number of compost pits in the State under the control of the Agricultural Department during 1953-54; and

(*b*) the amount of money incurred in the matter to form pits ?

The Hon. Sri P. THIMMA REDDI —

(*a*) Nil.

(*b*) No amount was incurred by the Government.

53-54 సంవత్సరములో వ్యవసాయ శాఖ వారి అధ్వర్యంక్రింద compost pits యేమీ త్రవ్వలేదు. అందువల్ల ఖర్చు ఏమీ కాలేదు.

5th November 1954

Sri S Vemiah — ఈ compost pits త్రవ్వకపోడానికి గల కారణమేమిటండి? అవసరంలేదని ప్రభుత్వం భావిస్తున్నదా?

The Hon. Sri P Thimma Reddi — ఈ compost pits అవసరాన్ని రైతులు గమనించి వారే త్రవ్వుకుంటున్నందువల్ల ప్రభుత్వం వాటిని త్రవ్వే అవసరం లేదని ఆ ఖర్చు మానుకున్నాము.

**Lands under the possession of ryots possessing more than 5 acres of land.**

*66. Q —Sri T. Lakshminarayana Reddi — Will the Hon the Minister for land Revenue be pleased to state whether the Government have asked the District Collectors to prepare a list of lands under the possession of ryots possessing more than 5 acres of land?

The Hon. Sri K. Koti Reddi —
The answer is in the negative.
కలెక్టర్లకు ఆవిధంగా instructions యివ్వలేదు.

Sri T. Lakshminarayana Reddi .— అయిదెకరాలకంటె ఎక్కువ పట్టా వున్నటువంటి పట్టాదార్లు శివాయి జమాదార్లుగా ఎంత మందివున్నారో యితరులకు తెలియడం ఎట్లా వీలవుతుందండి.

The Hon. Sri K. Koti Reddi.—ఈ ప్రశ్న ఏ వుద్దేశంతో వేశారో తెలియదు. వీరందరినీ భూస్వాములలో చేర్చాలని వుద్దేశంతో అడిగారా?

Sri K. Rajagopala Rao —ప్రభుత్వం వ్యవసాయ సంస్కరణలు చేయవలసిన అవసరంవున్న యీ రోజులలో రైతుల land holdings లెక్కల గురించి సంపూర్ణమైన భోగట్టా అవసరమని గుర్తిస్తారా? గుర్తిస్తే అందుకు తగిన ఏర్పాటు చేయిస్తారా?

The Hon. Sri K. Koti Reddi:—ఏర్పాటు జరుగుతుంది. Special గా Government of India యీ land holdings గురించి Sample survey చేయబోతున్నది. బహుశః అయిదారు నెలలలో పూర్తి కావచ్చును.

Sri T. Nagi Reddi:— Holding యేమాత్రం వున్నవో తెలుసుకోడానికి sample survey జరుగుతుంది అన్నారు. అసలు ఆంధ్ర దేశంలో వున్నటువంటి holdings ఏస్వరూపంలో వున్నావో

తెలుసుకోడానికి ఒక Statistical Committee వేసి గ్రామంలోనే లెక్కలు సేకరించడానికి ప్రభుత్వం పూనుకుంటుందా? అట్లా పూనుకుంటే మీరు land reforms కొరకు వేసినకమిటీ తటస్థత సక్రమంగా నిర్వహించగలదని గ్రహించారా?

The Hon Sri K. Koti Reddi — కమిటీలు వేయడానికి మేము సిద్ధంగానే వున్నాం ఆలస్యం జరుగకుండా Government of India చర్య తీసుకుంటుందనుకుంటాను

Sri T. Nagi Reddi — ఆ సమాచారాన్ని గ్రామకరణాల వద్దనున్న లెక్కలద్వారా సేకరించ వచ్చునని, దానికి ఏర్పాట్లు, పూనికలు పట్టనక్కరలేదని ప్రభుత్వానికి తెలుసునా?

The Hon Sri K Koti Reddi —ఇప్పుడు చేసినటువంటి ఏర్పాటులు చాలవని ప్రభుత్వానికి తోస్తే మీరుచెప్పిన సలహా ఆలోచిస్తారు

Sri A Venkatramaiah —అయ్యా! ఈ భూములక్రింద లెక్కలు తీసుకున్నట్లే ఎవరెవరికి banks లో ఎంతధనంవుందో ఆ లెక్కలు కూడా సేకరిస్తారా?

The Hon. Sri K Koti Reddi —Banks లో లెక్కలుంటాయికాబట్టి సేకరించడం కష్టంఅయిన పనికాదు ఎప్పుడుకావాలిస్తే అప్పుడే సేకరించవచ్చు.

**Minor ports on the coast of Andhra districts.**

*67 Q. —Sri K. Krishna Rao:— Will the Hon. the Deputy Chief Minister be pleased to state:—

(*a*) the names of the Minor Ports on the coast of Andhra districts which were struck off from the list of Minor Ports and where the offices of the State Port Department were closed between the years 1940—53, and the reasons for the said places being struck off from the list, the date on which each of them were closed; and

(*b*) the names of ports, which though they are not on the list of Minor Ports in the years 1954—55, and the stage at which the matter of inclusion of each new port stands at present?

5th November 1954]

The Hon Sri N. Sanjeeva Reddi — (*a*) The following ports and port offices in the coastal districts comprised in the Andhra State were closed between the years 1940—53 owing to lack of trade.

1. Vadarevu Port (Guntur District) Date of closure 27-12-49

2. Baruva Port. (Srikakulam District). 22-5-51.

(*b*) There is a proposal to open a minor port on the estuary of the river Khandaleru in the Nellore District. The matter is under the consideration of the Government.

ఈ క్రింద కనపరచిన **ports** 1940-53 సంవత్సరముల మధ్య మూసివేయబడ్డాయి.

ఓడరేవు port 27-12-49 న మూసివేయబడ్డది.

బారువ port 22-5-51 న మూసివేయబడ్డది

ఇక నెల్లూరుజిల్లాలో కండ్లేరు దగ్గర ఒకటి ప్రారంభించడానికిగాను ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

**Sri K. Krishna Rao** —అధ్యక్షా! యుద్ధకాలంలో కొంత మంది Marine Engineers వీటిని develop చేయాలని అన్నారు. ఈ **ports** లేనందువల్ల ఆంధ్ర ప్రాంతములో ఉన్నటువంటి వాళ్లు కలకత్తారేవుకో, మద్రాసు రేవుకో వెళ్ళవలసి యుంటుంది. కనుక తిరిగి బారువాను passenger port గా చేయడానికి ఓడరేవును తిరిగి తీసుకోడానికిని ప్రభుత్వం ఏమైన చర్యలు తీసుకొంటుందా ?

**The Hon. Sri N. Sanjeeva Reddi:**— ఈ బారువా port 1951 సంవత్సరములో మూసివేయబడింది. అప్పుడు trade లేదు. Trade లేకపోవడంవల్ల మూసివేయబడిందని అన్నారు. ఇప్పుడు వ్యాపారం బాగా జరుగుతున్నదని, ఉపయోగముంటుందంటే తప్పకుండా ఆలోచించవచ్చు. కాని నాకు వచ్చిన information బట్టి ఇప్పటికికూడ ఏమి improve కాలేదనే తెలుస్తున్నది.

**Sri G. Latchanna:**—బారువారేవులో వ్యాపారం తగ్గిపోయినందువల్ల దానిని ఎత్తివేయడం జరిగిందని అన్నారు. కాని యుద్ధం వచ్చిన తరువాత, విశాఖపట్టణంహార్బరును అభివృద్ధి చేసినందువల్ల,

ఇక్కడ వ్యాపారం నడిపించేదానికి అవకాశం లేకపోయింది కనుక ఇప్పుడు ఈ కోస్తాప్రాంతాలలో వ్యాపారాభివృద్ధికి, [illegible] లలో ఉన్నటువంటి ఈ మత్స్యపారిశ్రామికులకు [illegible] కల్పించ[illegible]దానికి ఉపయోగకరంగా ఉండేటట్లుగాను, కలకత్తా, మద్రాసు, [illegible] మీదుగా కోస్తావ్యాపారం జరిగేటట్లు, .. ..

Mr. Deputy Speaker.—Is it a question ?

Sri G. Latchanna.— Yes, sir. దీనిలో representation ఉన్నది. కలకత్తా, మద్రాసు కోస్తాలలో ఉన్న వంటి రేవులమధ్య ఈకోస్తా నావికా విధానాన్ని ఏర్పాటు చేయవలసిందిగా మనరాష్ట్ర ప్రభుత్వము కేంద్రప్రభుత్వాన్ని కోరే విషయము పరిశీలనలో ఉన్నదా ?

The Hon. Sri N. Sanjeeva Reddi — లచ్చన్నగారు ఇచ్చి నటువంటి information బట్టి వారికి నా ధన్యవాదాలు అర్పిస్తూ నాకు వచ్చినటువంటి information తెలుపుతున్నాను The defunct Baruva port was closed in 1951, as there was no trade at that port. 1951 సంవత్సరంలో మరి ఏమిజరిగిందో నాకు తెలియదు. లచ్చన్నగారు బారువా నుండి వచ్చినటువంటివారు గనుక వారికి తెలిసిన విషయాలు చెప్పారు. వారు చెప్పిన విషయాలు గమనించాము.

Sri K. Govinda Rao .— భీముని పట్నముపోర్టు లోగడ ప్రసిద్ధమైన వర్తక కేంద్రము కాబట్టి ఆ పోర్టునుకూడ అభివృద్ధి చేయ డానికి ఏమైనా ఆలోచన ఉన్నదా ?

The Hon. Sri N. Sanjeeva Reddi .—నేను దాన్నిగురించి ఇప్పుడేమీ information ఇవ్వలేను. ప్రత్యేకప్రశ్న వేస్తే చెప్పతాను.

Sri Pillalamarri Venkateswarlu —ఈ ports ను maintain చేయడానికి ఎంతడబ్బు అవుతుందండీ ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— It is a sweeping general question and I cannot answer it. (Interruption) Even then, I have to consider the financial aspect of it. డబ్బుకుసంబంధించిన information నా దగ్గర లేదు. వేరేప్రశ్న వేస్తే అన్ని ports కు సంబంధించిన విషయాలు తెప్పించి చెపుతాను.

5th November 1954]

Sri C. V. K. Rao .—ఉపాధ్యక్షా, ఆంధ్రదేశంలో ఎక్కువ కోస్తాప్రాంత మున్నది గనుక కోస్తావ్యాపారము అభివృద్ధి అవడానికి అవకాశమున్నది. అందుచేత ఈప్రాంతములో, కాకినాడవంటి ప్రదేశము లలో కొన్ని ముఖ్యమైనటువంటి ports ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము ఏదైన ఒక కమిషన్ ఏర్పాటు చేస్తుందా ?

The Hon. Sri N Sanjeeva Reddi — ఆంధ్రదేశములో కాకినాడ ముఖ్యమైనటువంటిది అందులో శాసనసభ్యులైన C V K రావుగారు ఇంకా ముఖ్యమైనవారు వారిని విడిచిపెట్టి కమీషను ఎక్కడైనా వేయగలుగుతామా ! ఈ విషయము తప్పకుండా ఆలోచిస్తాము.

Sri B. Lakshminarasa Raju —తక్కువఖర్చుతో ఎక్కువ ఫలితము ఇచ్చేటటువంటి నరసాపురము minor port ను గురించి ఆలోచిస్తున్నారా ?

The Hon. Sri N. Sanjeeva Redd .— నరసాపురములో నరసరాజుగారిని చూచి గాకపోయినా, మా సానుభూతిపరుడు అల్లూరి సత్యనారాయణగారినైనా జూచి చేయవలసి యుంటుంది. కనుక దాన్నిగురించికూడ ఆలోచిస్తాము.

**Co-operative Housing Schemes.**

*68 Q·— Sri S Vemiah :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state.

(*a*) the maximum amount allowable to be paid to the Co-operative society under Co-operative Housing Schemes; and

(*b*) the number of types of houses in each scheme ?

The Hon. Sri D. Sanjeevayya :—

(a) The maximum limit upto which loans are granted to Urban Housing Societies in the State are as follows:

(i) Housing Societies in Guntur Town only. Rs. 15,000/-

(ii) Housing Societies in all the other Districts in the state. 10,000/-

[5th November 1954

(iii) To the new Societies registered on or before 1-10-48, and old societies entrusted with approved Housing Schemes before that date (Districts other than Guntur). 12,000/-

(b) There are the following five types of houses in the housing societies.

| *Type of House.* | *Plinth Area.* | *Eligibility for State Loan.* |
|---|---|---|
| A Class. | 50 Cents. | Nil |
| B Class. | 30 Cents. | Rs. 7,000 to 10,000/- |
| C Class. | 15 Cents. | 4,000 to 5,000/- |
| D Class. | 10 Cents. | 2,000 to 3,000/- |
| E Class. | 5 Cents. | 1,000 to 2,000/- |

(a) అధ్యక్షా, సహకార గృహనిర్మాణసంఘాలకు గుంటూరు జిల్లాలో ఉన్నటువంటి వాటికి ఒక్కొక్క ఇంటికి 15 వేల రూపాయల వరకు ఇస్తున్నాము. మిగతా జిల్లాలలో ఉండేవాటికి పదివేల రూపాయల వరకు యిస్తున్నాము. తరువాత 1-10-1948 తేదీకి పూర్వముగాని - ఆ తేదీనగాని స్థాపించినటువంటి సహకార గృహనిర్మాణ సంస్థలకు, గుంటూరుజిల్లా మినహాయించి 12 వేలరూపాయలవరకు ఇస్తున్నాము.

(b) అయిదు తరగతులకు చెందినటువంటి ఇండ్లు కట్టబడు తున్నాయి.

Sri S. Vemiah :— ఈ సొసైటీలకు ఎంతమొత్తము ఇస్తున్నది మంత్రిగారు చెప్పారు. తరువాత 5 తరగతులకు చెందిన భవనాలు ఉన్నాయని అన్నారు. అవేవో వాటిలో ఒక్కొక్కదానికి ఎంత అవుతుందో సెలవిస్తారా ?

The Hon. D. Sanjivayya :—

| | | | | | |
|---|---|---|---|---|---|
| మొదటి తరగతికి | 7 | వేలు | మొదలుకొని | 10 | వేలవరకు |
| రెండవ | ,, | 4 | ,, | 5 | ,, |
| మూడవ | ,, | 2 | ,, | 3 | , |
| నాల్గవ | ,, | 1 | ,, | 2 | ,, |

Sri S. Malakondayya :- ఇప్పుడు మీరు ఏర్పాటు చేసి టువంటి ఈ సొసైటీలలో మొత్తము గుంటూరుజిల్లాలో ఒక్క హరిజన సొసైటీకూడ లేదు, అట్లా ఎందుకు జరిగిందో సెలవిస్తారా ?

5th November 1954]

ఒక Building society పెట్టినటువంటిది కూడ తీసివేశారు. ఎందుకో చెప్పతారా ?

The Hon. Sri D. Sanjivayya — జమ్ములపాలెంలో పెట్టిన సొసైటీని తీసివేయలేదు అక్కడనే ఉన్నది తీసివేశారని నాకు తెలియకుండా వారికెట్లు తెలిసిందో అర్థం కావడంలేదు భూమి స్వాధీనం గురించి ఆ విషయములో కొంతజాగు జరుగుతున్నది. తరువాత హరిజనులకు ఎందుకు societies పెట్టలేదు అని అడుగుతున్నారు. దీన్ని గురించి శాసనసభలో ఉపన్యాసములలో ఎన్నోమార్లు చెప్పాను. ఎన్నిమార్లు చెప్పినా పదేపదే అడుగుతారు. ఈ సహకార గృహ నిర్మాణ సంఘమును స్థాపించి అందులో సభ్యుడుగా ఉన్నటువంటి ప్రతివాడుకూడ, గృహనిర్మాణార్థము ఎంతఖర్చు అవుతుందో, దాంట్లో అయిదవ భాగము మొట్టమొదట share capital గా కట్టవలసి యుంటుంది. తరువాత, మిగిలిన 4 భాగాలు ప్రభుత్వము అప్పుగా ఇస్తుంది. దానికి వడ్డీకూడ చెల్లించవలసియుంటుంది 20 సంవత్సరాలలో ఒక్కొక్క సంవత్సరానికి ఇంతఅని కంతులుగా తీర్చవలసి యుంటుంది. అటువంటి ఆర్థికస్తోమత గలిగినటువంటి హరిజన సొసైటీని ఏర్పాటుచేసే దానికి ఎవరు రాకపోతే నన్ను ఏమిచేయమంటారు ?

Sri T. Nagi Reddi — మంత్రిగారు ఇచ్చినటువంటి జవాబు చాలా బాగున్నది. అందుకు నా అభివందనములు అర్పిస్తున్నాను. ఆర్థిక స్తోమత గలిగినటువంటివారికి అప్పులు ఇచ్చి ఇళ్లు కట్టించే విషయం చెప్పారు. కాని ఆర్థిక స్తోమతలేనివారికి ఇళ్ళుకట్టించే ప్రయత్నాలు ఏమైన జరుగుతాయా ?

The Hon. Sri D. Sanjivayya:—ప్రజలకు ఉచితంగా ఉదార స్వభావంతో డబ్బుఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర అంత ఎక్కువ డబ్బు లేదు. అసలు ప్రభుత్వము ప్రజలనుంచి అప్పులు రూపంగా డబ్బును ఏ రేటు ప్రకారం సేకరిస్తారో, దానికి 1½% ఎక్కువగా ఇవ్వవలసి యుంటుంది. ఇది ఒక వడ్డీవ్యాపారముగా జరుగుతుందిగాని, ఏదో లక్షలకొలది సహాయం చేస్తుందని అనుకోవడం పొరబాటు.

Sri C. Subbarayudu:— ఇప్పుడు ఈ building societies గురించి share capital $\frac{1}{5}$ వ భాగము ఉండాలి అన్నారు. Plots

తక్కువగా ఉన్నటువంటి ప్రాంతాలలో ఆ share capital డబ్బు రూపంలో కట్టవలసిన అవసరం వస్తున్నది. ఆ కట్టనటువంటి share capital పైనకూడా interest కలిపి మొత్తమొత్తం instalments గా వసూలుచేయడం జరుగుతున్నది. ఇది సవరించవలసి యున్నది. తాడిపత్రి co-operative society గురించి ఈ amount ready చేశాము. గ్రామప్రాంతాలలో కంటె పట్టణాలలో ఈ societies అభివృద్ధి కావడానికి వీలుఅవుతుంది కనుక దీన్ని గురించి ఆలోచిస్తారా?

The Hon. Sri D. Sanjivayya — మొన్ననే తాడిపత్రి వెళ్ళడం జరిగింది ఆలోచిస్తానని కూడ చెప్పాను మళ్ళీ ఇప్పుడు అదే ప్రశ్న వేశారు ఇప్పుడుకూడా అదే సమాధానం చెప్పుతున్నాను.

Sri M. Venkata Subba Reddi —అధ్యక్షా, ఈ co-operative housing schemes క్రింద A class, B class, C class, D class అని ఈవిధంగా ఉన్నతరగతులు కడుతున్నారు. A class కు విపరీతంగా డబ్బును ఖర్చుపెట్టకుండా దేశంలో గృహనిర్మాణసమస్య చాలా తీవ్రంగాఉంది కాబట్టి అన్నీ 5 వేల రూపాయలకు తక్కువగా ఉండేటటువంటి ఇండ్లనుకట్టిస్తే ఇంతకు నాలుగింతలు అదనంగా ఇండ్లను కట్టేందుకు వీలుంటుందని అది గృహనిర్మాణసమస్యను పరిష్కారం చేసేట్లుగా ఉంటుందని ప్రభుత్వం గుర్తిస్తుందా?

The Hon. Sri D. Sanjivayya — అంతా ఆలోచించాము. గత అనుభవాన్నిబట్టి ఇది నిజంగా మంచిదికాదని అనుకొంటున్నాము. అంతేకాకుండా అనేకచోట్ల societies వున్నాయి ఒక్కొక్క society లో A, B, C, అనే తరగతులు కొన్ని ఉన్నాయి. D and E, అనే ఆఖరు తరగతులకు applications రాకుండా ఉన్నాయి. అక్కడ ఉన్నటువంటి House sites అమ్ముడుబోకుండా ఉన్నాయి. అందువల్ల ఇది తగ్గిస్తే బాగుండదని అనుకుంటున్నాము.

Sri G. C. Kondaiah —ఈbuilding construction societies కు డబ్బును అన్నిజిల్లాలకు ఏ basis మీాద యిస్తారండి? ఇది కేవలం flat rates గా అన్నిజిల్లాలకు విభజిస్తారా, లేకుంటే అక్కడ అవసరాన్ని గుర్తించి యిస్తారా? తక్కువ ఖరీదులో రు. 1000/-

5th November 1954]

రు. 2000/- ల లోపు ఇండ్లనుకట్టుట ప్రోత్సహించడానికి ప్రభుత్వానికి ఏమైనా plan ఉందా ?

The Hon. Sri D Sanjivayya — ఒక్కొక్క జిల్లాలోను కొన్ని society లు ఉన్నాయి ఒకజిల్లాలో రెండు వుండవచ్చు ఇంకొక జిల్లాలో 20 సొసైటీలు ఉండవచ్చు అటువంటప్పుడు ప్రతి జిల్లాకుకూడా ఒకేమొత్తం యిస్తారా అంటే అది ఎట్లా సాధ్యమో నాకు అర్థంకావడంలేదు సొసైటీలనుబట్టి, ఆ సొసైటీలలోనివారు ఎంతమంది ఇప్పుడు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారో ఆ విషయాల నన్నింటినిబట్టి ఈ అప్పులను యిస్తాము ఇక రెండవ భాగానికి, చిన్నతరగతి ఇండ్లకు వెయ్యి రూపాయలు మొదలుకొని రెండువేల రూపాయలవరకు ప్రభుత్వం యివ్వాలని చూస్తున్నాము. 116 Urban Housing Societies పెద్దపెద్ద పట్టణాలలో Major పంచాయితీలలో ఉన్నాయి, చిన్నచిన్న గ్రామాల్లోకూడా societies ను పెట్టాలని చాలా కృషిచేస్తున్నారు. 25 Rural Housing societies ఇప్పుడు ఉన్నాయి.

Sri T. Nagi Reddi — మంత్రిగారు సమాధానంయిస్తూ ఇవి అప్పుగా యిస్తున్నాముకాని మేము ఏమీ ఉదారంగా యివ్వడంలేదు వడ్డీ కూడా వసూలు చేస్తున్నాము అన్నారు. ఈ అప్పులు, వడ్డీలు 20 ఏళ్ళలో కంతులప్రకారం తీర్చుకోడానికి ఆర్థికస్తోమతు వున్నవాళ్ళకే ప్రభుత్వం యివ్వాలని నిశ్చయించిందా ? ఆర్థికస్తోమతు లేనివాళ్ళకుకూడా కొద్దిగా ఈపాటిసౌకర్యం చేసేటట్లయితే వారి స్థోమతను బట్టి అభివృద్ధిని పొందటానికి వీలుంటుందని ఆలోచించి ఇక ముందైనా వ్యవసాయ కూలీలుగా ఉన్నటువంటివారికి, తదితరులకు ఇటువంటి అప్పు సౌకర్యం ఇవ్వడానికి 20 ఏళ్ళలో, 25 కంతులలో తీర్చుకోడానికి ప్రభుత్వం ఏమైనా సహాయపడుతుందా ? అని అడుగుతున్నాను.

The Hon. Sri D. Sanjivayya:—వారు ఏమైనా ఇటువంటి పథకాన్ని సూచించినట్లయితే తప్పకుండా ఆలోచిస్తాము. ఊరికే ఏదో చేయాలి, చేయాలి అని చెప్తారుకాని, ఖచ్చితమైన పథకము ఇవ్వరు.

The Hon Sri N. Sanjeeva Reddi —ఇప్పుడు ఆర్థిక స్థోమత వున్నవాళ్ళూ, లేనివాళ్లూ అనికాదు. 1/5 of the amount ఇస్తే Rural Societies కూడావున్నాయి పల్లెటూళ్ళలో వాళ్ళు ఇష్టంతో గల్గితే కొన్ని వందలనుకోండి 4 వందలో, 5 వందలో, పదివేలో, రెండువేలో కావాలంటే వాళ్ళుకూడా co-operative societies గా form కావడానికి possibilities ఉన్నాయి Rural societies లో కూడైనా కొన్ని ఏర్పాటులుచేసి 1/5th of the amount లేకుండా ఉచితంగాయిళ్ళుకట్టవచ్చు

1/5th amount యిచ్చినపుడు నిజంగా వారికి ఆసక్తి అనేది ఉంటుంది కాని 1/5th కూడాలేకపోతే ఇళ్ళుకట్టాలనే అభిలాష ఉండదు

## Adult Education Schools in the State.

69 Q:—Sri S. Vemiah.— Will the Hon. the Minister of Education and Industries be pleased to state

(a) the number of Adult Education Schools in the State now,

(b) the number of students (1) men and (2) women getting education in them, and

(c) the amount incurred by the State in 1953-54?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao.—

(a) The total number of Adult Literacy Schools in the State on 31-3-1954 was 1851 (Local Bodies 340, Private Agencies 1482, Schools managed by teachers in Government Services 29).

(b) 53,408 Adults are under instruction. Separate figures for men and women are not readily available.

5th November 1954]

(c) An amount of Rs. 3,11,081/- was incurred on Adult Education from 1-10-1953 to 31-3-1954. The figures relating to expenditure incurred prior to the formation of the Andhra State i e from 1-4-1953 to 30-9-1953 are not readily available.

(a) 31-3-1954 వ సంవత్సరానికి ఆంధ్రరాష్ట్రంలో వయోజన విద్యాకేంద్రాల్లో వెరసిసంఖ్య 1851-అంటే స్థానికసంస్థల పాఠశాలల్లో వయోజన విద్యాకేంద్రాల్లో 340 మందికి, వ్యక్తిగత వయోజన విద్యాకేంద్రాల్లో 1482 మందికి, ప్రభుత్వ ఉద్యోగులుగాఉండే వారిచే నడుపబడుతున్న వయోజన విద్యాకేంద్రాల్లో 29 మంది

(b) మొత్తం 53,408 మంది వయోజనులు విద్యను అభ్యసించినట్లు, వయోజన విద్యాకేంద్రాల్లో కన్పిస్తోంది. అయితే స్త్రీ పురుషుల ప్రత్యేకమైన సంఖ్యమాత్రం దొరకలేదు.

(c) 1-10-1953 లగాయతు 31-3-54 వరకు అంటే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినతరువాత అర్థసంవత్సరానికి వయోజనవిద్యకోసం ఖర్చుపెట్టిన మొత్తం 3,11,081 రూపాయలు అయితే అంతకుముందు అర్థసంవత్సరానికి 1-4-1953 లగాయతు, 30-9-54 వరకు ఆంధ్ర రాష్ట్రం రాకపూర్వము లెక్కల సంఖ్య ప్రత్యేకంగా దొరకలేదు.

Sri S. Vemiah:— వ్యక్తిగతంగా నడుపబడుతున్నటువంటి schools అంటున్నారే? ఈ వ్యక్తిగతంగా నడపడానికి ఏ ఏ నిబంధనలు ఉన్నాయి? వాటిని నడపడానికి ఎవరైనా స్కూళ్లు పెట్టుకొంటే గవర్నమెంట్ ఏమైనా remuneration యిస్తుందా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— వ్యక్తిగతంగా నడుపుతున్నటువంటి teachers కు యిస్తున్నా నెలకు 12 రూపాయలుచొప్పున అంటే ఇదివరకు ప్రభుత్వ వయోజన విద్యాకేంద్రాల్లో శిక్షణపొందినటువంటి ఉపాధ్యాయులకు నెల 1కి 12 రూపాయల teaching grant ను, లాంతర్లు వెలిగించి వయోజనవిద్యాకేంద్రాలను నడపడానికి నెల ఒక్కొంటికి 4 రూపాయల flat rate చొప్పున

యిస్తున్నారు. అయితే ఈ వయోజన విద్యా కేంద్రాలు గుర్తింపు పొందని ఉపాధ్యాయవర్గానికి 8 రూపాయలు నెల ఒక్కంటికి teaching గ్రాంటును, light లకు 4 రూపాయలు యివ్వబడుతోంది.

Sri K Rajagopalarao —ఇంతవరకు మొత్తం ఖర్చు పెట్టుచున్నటువంటి ఈ వయోజన విద్యాకేంద్రాలు సక్రమంగా జరగడంలేదని చాలమంది అభిప్రాయ పడుతున్నారు. అందువల్ల దీనిని ఎక్కువ ఉపయోగకరంగా చేయటంకోసం పల్లెల్లో వ్యవసాయపనులు లేకుండా ఉండే తీరికసమయాల్లో seasonal తరగతిలలాంటివి ఏర్పాటుచేసి more effective గాను, more organised గాను జరిపించినట్లయితే ఎక్కువ ప్రయోజనం ఉంటుందేమో. ఈ పద్ధతి పల్లెలలోను, పట్టణాలలోను పెట్టి డబ్బు దుర్వ్యయం కాకుండా private agency వాళ్ళు అపహరించకుండా చూడడానికి ఏమైనాచర్యలు తీసుకుంటారాండి ?

The Hon. Sri S. B. P Pattabhirama Rao — ఇప్పుడు నడుపబడుతున్న వయోజన విద్యాకేంద్రాలు సరిగాగాని, సక్రమంగాగాని జరగనట్లైతే గౌరవనీయ సభ్యులు ఏదైనా ఒక ప్రణాళికను తయారుచేసి ప్రభుత్వానికియిస్తే, దానిని పరీక్షచేయించి దానిలో మంచిఉంటే ఆమంచిని గ్రహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవిచేస్తున్నాను. అయితే ఈ వయోజనస్కూళ్ళు ప్రజల కొరకు నడుపబడుతున్నాయి అందువల్ల సభ్యులుకొంచెం శ్రద్ధచేసి, ఆస్కూళ్ళను తనిఖీచేసి అవి ఎలా పనిచేస్తున్నాయో కొంచెం శ్రద్ధ తీసుకుని విచారణచేస్తే ఇంతకంటె విద్యాపద్ధతి బాగుంటుందని నేను సూచనచేస్తున్నాను.

**Number of cattle in the State according to last census.**

* 70 Q. — Sri S. Vemiah :— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state the number of cattle in the State according to last census?

The Hon. Sri P. Timma Reddi :—According to the figures from the census of Livestock collected in 1951,

5th November 1954]

the toal numbei of cattle under various categories in this State is 1,20,80,066 This figure is for the Andhra State a whole excluding the cattle of the three taluks of former Bellary District, now added on to Kurnool and Anantapur Districts for which no separate figures are available.

| | |
|---|---|
| ఆబోతులు | 20,350 |
| దున్నపోతులు | 30,607 |
| సేద్యంచేసే ఎద్దులు | 25,63,873 |
| సేద్యంచేసే దున్నపోతులు | 7,52,969 |
| మిగతా ఎద్దులు | 3,27,851 |
| మిగతా దున్నపోతులు | 1,61,897 |
| మొత్తం ఎద్దులకు సంబంధించినవి | 29,13,074 |
| మొత్తం దున్నపోతులకు సంబంధించినవి | 9,45,473 |
| ఆవులకుసంబంధించి పాలు ఇచ్చేవి | 7,97,745 |
| ఎనుములు, బఱ్ఱెలు పాలు ఇచ్చేవి | 10,50,659 |
| వట్టిపోయిన ఆవులు | 9,77,104 |
| వట్టిపోయిన బఱ్ఱెలు | 7,79,632 |
| కట్టుప్రాయంలోఉన్న ఆవులు | 8,59,309 |
| మొత్తం ఆవులు | 28,19,156 |
| మొత్తం బఱ్ఱెలు | 22,50,613 |
| 1 సం॥రం మొదలు 3 సం॥రములవరకు గల ఆవుపెయ్యలు | 12,70,758 |
| ,, ,, ,, బఱ్ఱెలు | 9,50,618 |
| 1 సం॥రం లోపువి, ఆవులకు సంబంధించినవి | 6,83,167 |
| ,, ,, బఱ్ఱెలకు సంబంధించినవి | 7,14,207 |

ఇది 1951 census ను బట్టి.

Deputy Speaker :—మొత్తంలెక్క సరిపోయిందాండి ?

The Hon. Sri P. Timma Reddi :— అధ్యక్షా ! లెక్క వ్రాసినవారు కూడిచెప్పాలి.

Sri Vavilala Gopalakrishnaiah :—Point of order, Sir, అధ్యక్షులవారు ప్రశ్న వేయవచ్చునా అధ్యక్షపీఠంనుండి ?

Sri G. Nagabhushnam :— Are the Government aware that according to expert opinion Ongole breed bull is the best in structure and size ? What steps have the Government taken not only for improving the breed, but also for preventing bulls being exported to Brazil where they are sold at the rate of Rs. 15,000 per bull ?

The Hon Sri P. Thimma Reddi —ఇవి ప్రశస్తమైన పశువులు. ఈ ఒంగోలు పశువులు అంతర్జాతీయంగా ప్రశస్తమైనవి. వాటికి ఇతరదేశాలలో మంచి గిరాకీ ఉంది ఎవరికీ తెలియకుండా ఇతర దేశాలకు ఎగుమతిచేయాలని ఈ మధ్య ప్రయత్నాలు జరిగాయి. దానికి మనప్రభుత్వం చర్యతీసుకొని ఆవిధంగా జరగకుండా చేసింది. కాని మంచిధర వచ్చేవాటిని అమ్ముకోకుండా పెట్టుకోడం అంత ఉచితమైన పనికాదు. ఎక్కువ అమ్మితే ఎక్కువ డబ్బువస్తుంది. ఎక్కువగా వాటిని తయారు చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి వాటిని సక్రమంగా అమ్మడానికి మన ప్రభుత్వం తీసుకోవలసిన చర్య తీసుకుంటుంది.

Sri M. Kune Rao:—ఉపాధ్యక్షా! ప్రతి సంవత్సరం కూడా లక్షలాది పశువులు అంటురోగాలతో చనిపోతున్నవి. మామూలుగా మేత season లో డెల్టాప్రాంతంనుంచి మెరకప్రాంతాలకువచ్చేపశువులకు టీకాలు వేస్తే అంటువ్యాధులనుంచి రక్షింపబడతాయి. అందుకు ప్రభుత్వం ఏమైనా ఏర్పాట్లుచేస్తున్నదా ?

The Hon. Sri P Thimma Reddi :— పశువులు ప్రతి సంవత్సరం ఎక్కువగా జబ్బులతో చావడం ఉంది. దానికి తీసుకొనే చర్యలు తీసుకొంటున్నాం కాని ప్రతిసంవత్సరం టీకాలు వెయ్యాలంటే సాధ్యమయ్యేపనికాదు.

Sri D. Ramabrahmam:— అధ్యక్షా ! ప్రస్తుతం మన ఆంధ్రరాష్ట్రంలో పాలిచ్చే పశువుల సంఖ్య చాలా తక్కువని చెప్పారు. పశువులుమేసే బీళ్ళన్నీ వ్యవసాయ భూములుగాను, రిజర్వుభూములుగాను మార్చేస్తున్నారు. కాబట్టి పశువులకు కావలసిన పచ్చికబయళ్లను అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri P. Thimma Reddi:—పశువులు మేయడానికి కావలసినబీళ్ళుకావాలని చెప్పుతున్నారు. కాని అడవులనుకూడా దున్నే దానికి ఇమ్మని చెప్పేవాళ్ళు చాలామంది ఉన్నారు. కాని ఈ పెంపకం చేసేదానికి అడవులలో గడ్డినాటించాలని ప్రయత్నం చేస్తున్నాం. ఈ edible purposesకు అంటే పశువులు బాగా మేసేదానికి, పశువులకుబాగా

ఒట్లుపట్టే ఆకులనుకూడా అడవుల్లో మేయడానికి శాయశక్తుల ప్రయత్నిస్తున్నాం.

Sri R Siddanna Gowd — ఇప్పుడు గౌరవనీయులైన మంత్రి గారు ఎన్ని ఒట్టెలు ఎన్ని ఆవులు ఉన్నాయనేది చెప్పారు. వీటిని serve చేసేదానికి buffalos bulls ఉన్నాయండి ?

The Hon. Sri P. Thimma Reddi —

| | |
|---|---|
| కోడెలు | 21350 |
| దున్నపోతులు | 30607 ఉన్నవి |

Sri Vavilala Gopalakrishnaiah — ఇప్పుడు పశువులకు చాలా అంటువ్యాధులు ఉన్నాయని చెప్పుతున్నారు కాబట్టి ప్రతి తాలూకాలోకూడా touring dispensaries కాకుండా veternary hospitals ఏర్పాటుచేయడానికి ఒక ప్రణాళిక తీసుకొని పనిచేస్తారా ?

The Hon. Sri P. Thimma Reddi — కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఈ సంవత్సరం కృష్ణకు దక్షిణభాగంలో ఉన్న అన్నిజిల్లాల్లో కూడా రెండర్ పెస్ట్ అనే వ్యాధికి గురి అయి ఉన్న పశుసంపద అంతటికీ టీకాలువేయడం ఈ సంవత్సరం ప్రారంభించాం. ఇక్కడ పూర్తి అయిన తరువాత రెండవ ప్రాంతంలోకూడా ఈ రెండర్ పెస్ట్ అనేవ్యాధిని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక చేసింది. తాలూకాకు ఒక ఆస్పత్రి కావాలని చెప్తే మనుషులకే తాలూకాకు ఒక ఆస్పత్రిలేదు, పశువులకు ఎక్కడనుంచి వస్తుంది ? కనుక ఈమాదిరిగా పెట్టవలెననే ప్రయత్నంచేస్తున్నాం. ప్రతి సంవత్సరం కొన్నిచోట్ల పెడుతున్నాం. అనేక జిల్లాల్లో 5, 6 గ్రామ పంచాయితీలుకలిసి చందాలు వేసుకొని పశువులఆస్పత్రి పెట్టిస్తున్నారు. ఈమధ్య మామూలు పశువైద్యశాలే కాకుండా insemination తో కూడిన పశువైద్యశాల పెట్టుకుంటాం అని తెనాలితాలూకానుంచి శ్రీ శ్రీరాములుగారు proposal పంపించారు. దాన్ని approve చేయబోతున్నాం. పంచాయితీలు చందాలు వేసుకొనేటట్టయితే తాలూకాకు ఒకటేకాదు, ఫిర్కాకి ఒకటి పెట్టవలసిన అగత్యంఉంది. ఈ పంచాయితీలను మనం కొంత అభివృద్ధికి తీసుకువచ్చి వాటికి ఇవ్వవలసినప్రాముఖ్యం ఇస్తే ఆస్పత్రులను అభివృద్ధిచేయడానికి పంచాయితీలుకూడా చాలా ఉపయోగపడతాయి.

[5th November 1954

**Beriz deduction paid to the artisans in the State.**

*71 Q —Sri S Vemiah —Will the Hon. the Minister for Land Revenue be pleased to state

(a) the amount of beriz deduction paid to the artisans in the State in 1953,

(b) whether there are any arrears outstanding, and

(c) if so, the reasons for accumulation ?

The Hon. Sri K. Kotı Reddı — (a) The amount of Beriz duduction paid to the artisans in the State in 1953 is Rs. 47,493-12-2

(b) The arrears outstanding payment are Rs. 38,037.-1-7.

(c) Accumulations are due either to the failure on the part of the working artisans to claim payments or the claims being under correspondence.

**Passenger traffic in Baruva and Calingapatnam Ports.**

*72 Q —Sri K. Krishna Rao :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether it is a fact that the ports of Baruva and Calingapatnam were having on extensive traffic in the embarkation and disembarkation of passengers in the past, but this traffic had dwindled to nothing now, and if so, the steps that the Government have taken or propose to take, to develop the passenger traffic in these ports ?

The Hon. Sri N. Sanjeeva Reddi — It is a fact that there was heavy embarkation and disembarkation of passengers in the past at the ports of Calingapatnam and Baruva. The passenger traffic at these ports was occasioned by the recruitment of labour from the areas adjoining these ports and the movement of the labour force to and from Burma. As no labour is being recruited by Burma from these ports for some time past, the passenger traffic has dwindled.

There has been no trade at these ports for a number of years and the possibility of its revival is remote. The Government do not therefore propose to undertake any large scale measures to develop passenger traffic at these two ports.

5th November 1954]

ఈ ప్రశ్నకు ఇంతకుముందు ఇచ్చిన సమాధానాన్నే చెప్పిఉంటే సరిపోయేది కాని అప్పుడు సరిగా చూడలేదు. ఇది బారువకి సంబంధించిన ప్రశ్న బారువనుంచిబర్మా దేశానికి కూలివాళ్ళుఎక్కువగాపోయేరోజుల్లో ఈ sea port లో ఎక్కువగాపని ఉండేడిది. కాని ఇప్పుడు బర్మాకు మన కూలివాళ్ళు ఎక్కువగా పోవడంలేదు. అక్కడనుంచి రావడం లేదు. ఈ sea port లో ఎక్కువ పనిలేదు అందుచేత అది మూసివేయబడింది కళింగపట్నం వ్యాపారంకూడా తగ్గిపోయింది కాబట్టి ఎక్కువ ఖర్చుపెట్టి దాన్ని revive చేయాలని ప్రభుత్వం అనుకోడంలేదు.

## Toy industry in Yellamanchili taluk, Visakhapatnam district.

*73 Q — Sri K. Govinda Rao — Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(*a*) Whether the Government propose to start a co-operative society for the craftsmen engaged in the Toy Industry in Yellamanchili taluk, Visakhapatnam district, and

(*b*) if so, when?

The Hon. Sri D. Sanjivayya:—

(*a*) No Sir.

(*b*) Does not arise.

(a) లేదు.

(b) ఈ ప్రశ్న ఉద్భవించదు.

## Establishment of a Soda Factory in Andhra State.

*74 Q. —Sri S. Vemiah :— Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether it is a fact that the Government decided to assist the establishment of a Soda Factory in Andhra State?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— No such decision has been taken by the Government.

Even though no decision has been taken, the Government have under consideration, proposals to render assistance for the establishment of factories for the manufacture of Soda Ash and Caustic Soda and not of Soda.

### Intensive Manuring Schemes.

*75 Q :— Sri V Rama Rao — Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state .

(*a*) the date on which the Government have sanctioned money for intensive manuring schemes, and

(*b*) the date on which the Agricultural Department was instructed to proceed with the disbursement of the loan and the reasons for the delay ?

The Hon. Sri P. Thimma Reddi —

(*a*) The scheme was sanctioned by Government of India on 22—6—1954.

(*b*) Instructions were issued by the Director of Agriculture and Fisheries to his subordinates in the districts on 23—6—1954. There was no delay in the matter.

ఈ intensive manure scheme ను కేంద్రప్రభుత్వం 22-6-1954 న approve చేసింది ఈ విషయాన్ని జిల్లాల్లోఉన్న వ్యవసాయఆఫీసర్లకు 23-6-1954 న communicate చేయటంఅయింది.

---

## II. Privilege Motion Re: 'Visalandhra' dated 5-11-54 casting aspersions on the Members of the Assembly.

(At this stage Mr. Speaker occupied the Chair)

Mr. Speaker :—The privilege motion of Sri M. Venkatasubbareddi.

Sri M. Venkatasubbareddi :— అధ్యక్షా, నా యొక్క privilege motion ను యీవిధంగా ప్రతిపాదిస్తున్నాను.

"This House records that the report in the "Visalandhra" dated the 5 th November 1954 brings this House into contempt by casting aspersions on the Members of this House."

Mr. Speaker :— ఆ paper లో ఏభాగము under line చేశారో అవి చదవండి.

Sri M. Venkatasubba Reddi.— Underline చేసినది చదవ మంటారా ?

## 30 VISALANDHRA DATED 5-11-54 CASTING ASPERSIONS ON THE MEMBERS OF THE ASSEMBLY



అధ్యక్షా, యీరోజున ప్రకటితమైన "విశాలాంధ్ర" పత్రికలో నిన్న గవర్నరుగారి ఉపన్యాసమునకు ప్రతిపాదించబడిన సవరణలలో ప్రజాసోషలిష్టుపార్టీ, కమ్యూనిష్టుపార్టీతో కలసి ఒక ఒడంబడికకు వచ్చినదనీ, యేయేసవరణలు యేయేసమస్యలపైన ఒత్తిడి చేయాలి, యే యేసవరణలు వుపసంహరించుకోవాలిఅనేటటువంటివాటిపైన కమ్యూనిష్టుపార్టీ ప్రజాసోషలిష్టుపార్టీతో ఒక అంగీకారానికి వచ్చినదని ప్రకటించబడింది. అవిశ్వాస తీర్మానమును చర్చించుటకు రావలసినదని చెప్పి, ప్రధానమైన ప్రతిపాదనలు విషయంలో వారు, కమ్యూనిష్టుపార్టీ, కృషికార్ లోక్ పార్టీ, ప్రజాసోషలిష్టుపార్టీ సభ్యులు ఒక నిర్ణయమునకు వచ్చారని బాగాస్పష్టంగా అన్నారు. అలాంటి నిర్ణయమునకు యేమైనా రావాలంటే ప్రజాసోషలిష్టుపార్టీ శెక్రటరీ అయినటువంటి నాతో రావాలి. అలాంటివియేవీ జరుగలేదని, అలాగున జరుగనటువంటి విషయాలనుగూర్చి ప్రత్యక్షంగా యీ దినపత్రికలలో సర్వాబద్ధం ప్రకటించడం (Interruption)

Mr. Speaker:— You merely read your motion and the portion under-lined. I have not yet admitted the motion.

Sri M. Venkatasubba Reddi:— P. S. P. సభ్యులు పూర్వంలోలాగుననే, యిప్పుడు యెందుకు వ్యవహరించాలని వారి చర్యలు పరోక్షంగా మంత్రివర్గానికి అనుకూలించుతున్నాయని వారు ఆరోపణలు చేశారు. సవరణలపై voting లెక్కింపు ముగిసినతరువాత కాంగ్రెసుసభ్యులు శ్రీమూర్తిరాజుగారు లేచి, శ్రీవిజయనగరం రాజు గారు ప్రభుత్వానికియెప్పుడూ ఆపద్బాంధవుడనిచెప్పి, 'ఆయనకు ధన్యవాదాలు సమర్పించారని అంటున్నారు. మూర్తిరాజు గారు లేచి, ఆవిధంగా అసంబ్లీ వేదికపైన ప్రకటనచేశారని పచ్చి అబద్ధాలను ఆ పత్రికలలో ప్రకటించారు. ఆ విధంగా మూర్తిరాజు గారు చెప్పలేదు. వారు యిక్కడే వున్నారుకనుక వారిని కనుక్కోవాలని చెప్పి నేను మిమ్ముల్ను కోరుతున్నాను. విజయనగరం రాజాగారు యెప్పుడూ ప్రభుత్వానికి ఆపద్బాంధవులనిచెప్పి, "నేను యెప్పుడూ అనలేద"ని వారు deny చేస్తూన్నప్పుడు, ఆ గౌరవసభ్యునియొక్క-

హక్కులను భంగపరచి, యీ విధంగా ప్రకటించడం అనేది విశాలాంధ్ర సంపాదకులైన శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు గారు ప్రతిపక్షంలో కూర్చొనివుండి, ప్రత్యక్షంగా అలాంటి పచ్చి అసత్య ప్రచారాలు పత్రికలద్వారా చేయటం అనేది చాలా శోచనీయమైనది, యీ విధంగా రాజకీయ పార్టీలు సభ్యులహక్కులకు భంగం కలుగ జేస్తున్నదని నేను మీకు స్పష్టంగా మనవిచేస్తున్నాను.

The Hon. Sri T. Viswanatham :— ఆ privilege motion తో సంబంధం అట్టే హెచ్చుగాలేకపోయినా, వారు మాట్లాడేదానిలో రెండు, మూడుమాటలు "పచ్చి అబద్ధం" అనిచెప్పుతూ వచ్చారు. ఇది చాలా unparliamentary language అనిచెప్పి, మనం యీచర్చలలో కూడాను, "అబద్ధం", "పచ్చిఅబద్ధం", "సర్వఅబద్ధం"అనిచెప్పకుండా వుంటే మంచిదని నేను అంటున్నాను.

Sri M. Venkatasubba Reddi :—మరి యేలాగున చెప్పాలండి?

The Hon. Sri T. Viswanatham :— అది నిజానికి దూరంగా వుందనిచెపుతే మంచిది

Sri M. Venkatasubba Reddi :—అబద్ధమని చెప్పబడని దానిని ప్రకటించారంటే, అబద్ధమని అంటాము. ఎవరైనా వస్తువులను దొంగిలించినట్లయితే, వారిని దొంగ అంటాము, స్త్రీ వ్యభిచరిస్తే వ్యభిచారిణి అంటాము అట్టివాటికి నిఘంటువులలో పదాలు వున్నప్పుడు యీ విధంగా అబద్ధాన్ని ప్రత్యక్షంగా వ్రాసినప్పుడు, అదేపదాలను చెప్పినప్పుడు (Interruption)

Mr. Speaker :—Order, order, please take your seat. Do not make any comments. This will be called again tomorrow.

Sri K. Rajagopala Rao :—అయ్యా, తమరు దానిని చర్చకు తీసుకొన్నప్పుడు, మా అభ్యంతరాలుకూడా తీసుకోవాలని వారు తిరిగి అభ్యంతరము చెప్పినప్పుడు, వారు అభ్యంతరముచెప్పిన భాగాలు యేమైతే వున్నాయో అట్టిభాగాలను మాకు అందజేయాలని నేను కోరుతున్నాను. (Interruption).

Mr. Speaker :—If I feel there is a necessity, I will certainly call upon you to answer.

Sri N. Venkatayya.—అధ్యక్షా, ఈనాడు యీసమావేశం ముందువున్న విశ్వాసరాహిత్య తీర్మానంపై అనేకమంది మిత్రులు మాట్లాడివున్నారు రాజకీయంగాను తదితరంగానూ, నేను బాగుగా ఆలోచించగా, యీ సమస్య తాటిచెట్టుసమస్యఅని అనుకొంటున్నాను. ఎందుకంటె, యీతాటిచెట్లే దేశంలో లేకపోతే మద్యపాననిషేధం గాని, మద్యనిషేధంగాని, రామమూర్తి కమిటీగాని, రామమూర్తి కమిటీపై పరిణమించిన యీ విశ్వాసరాహిత్య తీర్మానముకూడా వుండేదా? అని నేను అనుకొంటున్నాను. అందుకని, దీనికి మూల కారణం తాడిచెట్లే. (Interruption – తాడిచెట్లూ, యీతచెట్లూ రెండూకూడా.) నేను చిన్నప్పుడు పశువులతో పొలాలకు పోతున్నప్పుడు నాకన్న పెద్దవారు నన్ను భయపెట్టేవారు. తాటిచెట్టును చూపించి తాటిచెట్టుదగ్గర దయ్యం వుంటుందన్నప్పుడు అది దయ్యమేమోనని భయపడేవాడిని చిన్నప్పుడు. క్రమేణా భయంపోయింది. కాని యీనాటి పరిస్థితులు చూస్తే ఆంధ్రదేశంలోవున్న 50 లక్షల తాడిచెట్లూ యీలాగున దయ్యాలై ప్రజలందరిని ఆవేశించి, యీ రాష్ట్రాన్ని ఒక వూపు వూపుతొందేమోయని అనుకొంటున్నాను. కాని, యిటువంటి బాధ యెల్లకాలం వుండదని ఆశిస్తున్నాను. ఎందుకంటె, దానికి మూలకారణంయేమిటో మనంబాగుగా విచారించి, దానిని తర్కించి పరీక్షచేసినట్లైతే యివన్నీ మనం తీర్చుకోగలమని చెప్తున్నాను. ఈ తాటిచెట్టు విషయంలో మనం యే వుద్యమం start చేసినప్పటికీ, దానికివెనుక ఒక economic reason కూడా వుంటుంది. ఈ తాటిచెట్టు యింత అలజడిని తీసుకురావడానికిగల కారణం అందులో యేదో ఒక మహత్తరమైన శక్తివుండాలని నేను అనుకొంటున్నాను. అది నిజంగా పరీక్షచేసి చూస్తే, అందులో గొప్పవిశేషము వుందని తెలుస్తుంది. ఈ తాటిచెట్టునుగాని, యీతచెట్టునుగాని గీసినప్పుడు, దానిలోవుండేరసం చాలా మధురంగావుంటుంది. దానిలో నూటికి14, 15 వంతులు చక్కెరవుంటుంది. అది చాలాతియ్యని పదార్థం. దానిని కొంచెం పులువబెడితే అది కల్లు అవుతుంది. Sweet toddy ని నీరా అంటారు. పులిసినదానిని కల్లు అంటారు. ఈ sweet toddy లో వుండే విశేషము యేమిటంటే, ఒక ounce sweet toddy త్రాగితే, సుమారు 17 కాలరీలు యిచ్చే ఆహారపదార్థం అందులో

వుంది. ఒక పదిఔన్సులు కనుక మనం త్రాగితే, అది 170 కాలరీల బలం యిస్తుంది అంటే మనం సామాన్యంగా తీసుకునే ఆహార పదార్థలలో 10-వ వంతు ఆహారపదార్థములను చేకూరుస్తుంది.

మనకు ఆహారసమస్యలు క్లిష్టంగావున్న రోజులలో మన ప్రభుత్వము, మనప్రజలు వివేకవంతులై ప్రతి ఒక్కమనుష్యునకు ఒక గ్లాసు నీరా యిచ్చిన యెడల మనకు India లో ఆహారసమస్య వుండదని నేను అను కొంటున్నాను అదే ఒక యీతచెట్టు సంవత్సరానికి 600 పౌనుల రసం యిస్తుంది. ఆ రసంనుంచి బెల్లంచేస్తే 66 పౌనుల బెల్లంవస్తుంది దానినుంచి చక్కెర చేస్తే సుమారు 50 పౌనులచక్కెర వస్తుంది. ఇటువంటివి. మన హిందూదేశం మొత్తంమీద పదికోట్లు చెట్లువున్నాయని అంచనా వేశారు ఈ పదికోట్ల చెట్లనుండి వచ్చేకల్లునుండి చక్కెరచేస్తే సుమారు 20 లక్షల టన్నుల చక్కెరను మనం తయారు చేసుకోవచ్చు. మన India లో యిప్పుడు 18.5 లక్షలటన్నులు sugar కావాలని అంచనా వేశారు మన వుత్పత్తి 12 మొదలుకొని 13.18 లక్షల టన్నులు. ఈసంవత్సరం sugar లేదని 5 లక్షల టన్నుల sugar అంటే, 40 కోట్ల రూపాయలు విలువగల sugar, మనం విదేశాలనుంచి తెప్పించుకొన్నాము. అటువంటి పరిస్థితులలో నేను యీ సమస్యను యీ విధంగా ఆలోచించదలచు కొన్నాను.

మన ఆంధ్రరాష్ట్రంలో ఎన్నో చెట్లువున్నాయి. లెక్కలు నేను వేసుకోలేదు గాని కొన్నిరికార్డులవల్ల 50 లక్షల చెట్లున్నాయని నేను అనుకొంటున్నాను. వాటినుండి ఒకలక్ష టన్నుల పంచదారను మనము చేయగలము. నేడు 8 కోట్ల రూ॥లు విలువగల పంచదారను మనం చేయగలము. అయితే ఇది సాధ్యమా? అసాధ్యమా? దీని యొక్క ఎకనమిక్సు ఏమిటి? అనే అనుమానమునకు ఆధారము లేదు. కల్లునుండి పంచదార వస్తుందా అని చెప్పి కొందరుమిత్రులు అడిగారు. ఒక ఎకరంలో తాటిచెట్లు ఉన్నాయంటే సుమారు

40 వుంటాయి. వాటిలో 20 చెట్లు రసమియిచ్చేవి ఉంటాయి. అటువంటి ఒక ఎకరంలో తాటిచెట్లనుండి సుమారు 4, 5 టన్నుల పంచదార తయారు చేసుకోవచ్చును. ప్రస్తుతమువున్న మన చెఱకు పరిశ్రమలో ఎకరానికిమన ప్రాంతాల్లో మూడు టన్నుల పంచదార కన్న ఎక్కువరాదు ఇండియాలో సాధారణంగా 7 టన్నులకంటె ఎక్కువరావడంలేదు. ఈ తాటిచెట్లనుండి ఒక ఎకరము చెఱకు నుండివచ్చే పంచదార కంటె రెండురెట్లు ఎక్కువ వస్తుంది.

మన ఇండియాలో మూడురకాలుగా పంచదార చేయవచ్చును. యూరపులో బీటుదుంపనుంచి చేస్తున్నారు. మనదేశంలో సుగరుకేన్ నుంచి చేస్తున్నారు. ఇప్పుడుసుగరుకేనుకు పెట్టుబడి ఎంత పెడతామో అంచనా వేసుకోండి. ఈ తాడిచెట్లు ఎక్కడఅయినా పెరుగుతాయి. చవిటి భూములలోను, ఇసుకభూములలోను, బంజరుభూములలోను ఈ తాటిచెట్లు బాగా పెరుగుతాయి. మన చెఱకుకు ముఖ్యంగా మంచి ఫర్టైల్ సాయిల్సు, రిచ్‌సాయిల్సు కావాలి. తరువాత నీళ్ళుకావాలి. తాటి, ఈతచెట్లకు నీళ్ళు అవసరంలేదు ఏమాత్రము అవసరములేదు. తరువాత చెఱకు ఎంతో వ్యవసాయకంగా పనిచేస్తేనే గాని పండదు. ఎంతోపెట్టుబడి పెట్టాలి. తాటిచెట్టుకు వ్యవసాయక మైన భూమి అవసరంలేదు. పెట్టుబడి అవసరములేదు. ఏదో నేచరులో పుట్టుతుంది. తరువాత ఈ తాటిచెట్లు సుమారు 100 సంవత్సరములు బ్రతుకుతాయని చెబుతారు.

**Sri K. Rajagopala Rao.**— పాయింట్ ఆఫ్ ఆర్డరు. ఇప్పుడు మనము అవిశ్వాసతీర్మానము గురించి చర్చ జరుపుతున్న సందర్భంలో వారు చెబుతున్నది చాలా బాగానే వున్నది. వేరే లెక్చరు ఏర్పాటు చేస్తే అందరము వినడానికి అభ్యంతరములేదు. చక్కెర ఈ రకంగా తయారు చేయడము, చెరకు, దాని వుపయోగములు ఏమిటో చెప్పటానికి అభ్యంతరములేదు. కాబట్టి ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పుడు చెబుతున్నటువంటిది సందర్భంగా లేదని నాఅభ్యంతరము.

[ 5th November 1954

Sri N V. Rama Rao —అధ్యక్షా! వారు అవిశ్వాసతీర్మానం మీదనే మాట్లాడాలిగాని ఇంకొకదానిమీద మాట్లాడకూడదని చెబుతున్నారు అయినప్పటికే వారు ఆవిషయముమీదనే ఈసమస్య వచ్చింది కనుక ఆవిషయము explain చేస్తున్నారు కనుక ఏమి చేయబోతున్నారో చెప్పేముందు మనకు ఇంతతొందర ఎందుకు అని చెబుతున్నాను.

Sri N. Venkatayya — ఒక ఎకరం చెరకు పెంచాలంటే సుమారు 7,8 వందల టన్నులు కావలసి వస్తుంది. తాటికేమీఅవసరము లేదు. ఇటువంటివి natural wealth ను ఉపయోగించుకోలేక పోతున్నా మంటే అది మన దౌర్భాగ్యమనే చెప్పవలసివస్తుంది. ఇంతవరకు ఈ విశ్వాసరాహిత్య తీర్మానము ముఖ్యంగా ఏపార్టీ పెట్టినప్పటికి అది మాజీ గీతపనివారలకు వుద్యోగము పోయిందనే వారికి వుద్యోగముకావాలనే వాదిస్తున్నారుగాని కల్లు కావాలని ఎవరు వాదించటంలేదు. నేనుచేసే ఈసూచనలో ఈ తాటిటేపర్లందరికీ వుద్యోగము చూపించవచ్చు. వారి ఒక్కరికే వుద్యోగము చూపించివుంటే ఇతరతరగతులు, ఇతర గ్రామీణప్రజలుకూడా మనదేశంలో ఎంతోమంది నిరుద్యోగులై వారి కంటె హీనంగా యున్నారు. వారికి ఒకరికేకాకుండా ఇతరులకుకూడా ఉద్యోగము చూపించడానికి వీలయ్యేస్కీము నేనుఒకటి తయారుచేశాను.

ఇప్పుడు మన 50 లక్షల తాటిచెట్లు మనము వుపయోగించ గలిగినట్లయితే 2 లక్షల 50 వేలమంది టేపర్లకు వృత్తి చూపించ గలము. అంతాచేసి అది కల్లుకై యిచ్చిననాడు ఆ టేపర్సుతోనే ఆ పరిశ్రమ ఆగిపోతుంది. తరువాత ఆహారపదార్థముగా వున్న పంచ దార ఆల్కహాలులో ఇగిరిపోయి ఆహార పదార్థములోవున్న విలువ లేకుండాపోతుంది. నేను చెప్పిన స్కీము మీరు అమలు పరచకలిగి నట్లయితే ఈ తాటిటాపర్లకు వుద్యోగము చూపించడమే కాకుండా ఇతరులకు సుమారు 30 వేలమందికి వుద్యోగము చూపించ గలరు. ఒక లక్షటన్నుల పంచదార ప్రొడ్యూసు చేయగలరు. 8 కోట్ల రూపా యలు విలువ వచ్చును. అది ఇంతవరకు లేనివిలువను మన స్టేటు దక్కించుకో గలదని మనవి చేస్తున్నాను.

పనికి, పంచదార పరిశ్రమకు తేడా లేదు పంచదార అనేది అందరికి కావలసిన వస్తువు దేశంలో కావలసిన వస్తువు ఎప్పుడూ కావలసిన వస్తువు ఇప్పుడు మనదేశమునుంచి దానిని పారద్రోల లేము. పంచదారపరిశ్రమలో లాభాలువస్తాయి. దీనిలో కూడా అలానే వస్తాయి కాబట్టి ఈ సమస్యను పరిష్కారము చేయాలంటే ఇది కనుక చేసినట్లయితే తాటిటాపర్సుకు వుద్యోగము చూపించడమే గాక యింకా 30 వేలమందికి వుద్యోగము చూపించగలము తరువాత అక్కడక్కడ పరిస్థితులనుబట్టి చిన్నచిన్న యూనిట్లు పెట్టుకున్నట్లయితే మనకాటేజి పరిశ్రమలక్రిందగాని, విలేజి పరిశ్రమలక్రిందగాని, ఫారెస్టు పరిశ్రమలక్రిందగాని పెట్టుకున్నట్లయితే దేశమును పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి అవకాశము వుంటుంది. కాబట్టి యివన్నీ చేసి చూసిననాడు ఈ సమస్య పూర్తిగా పరిష్కారమౌతుందని, తాటి టేపర్లకు తక్కినవారికి కూడా నిరుద్యోగసమస్య పోతుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను

మన విశ్వేశ్వరయ్యగారు ఒక పుస్తకము వ్రాశారు. ఎకనమిక్ డెవలప్‌మెంటు ఆఫ్ ఇండియా అని చాలా విపులంగా వ్రాశారు. ఏదేశంలోనైనా వ్యవసాయముమీద ఆధారపడి 100 కి 40 కంటె ఎక్కువ ప్రజలు వున్నదేశము ఎప్పుడు పేదరికములోనే వుంటుంది అన్నారు. మనదేశంలో 100 కి 85 మంది వ్యవసాయముమీదనే ఆధారపడి వున్నారు. మనదేశము అభివృద్ధి చెందాలంటే, మన ఆర్థిక పరిస్థితి అభివృద్ధిచెందాలంటే మన ప్రజల జీవనపరిమాణము పెంచాలంటే, మనం ఆర్థికంగా వృద్ధిలోకి రావాలంటె ఈ 100 కి 45 మందికి gainful and useful employment చూపించాలి ఆ పరిస్థితులలో ప్రజలను అగ్రికల్చరునుండి ట్రేడు, కామర్సు, బిజినెస్, ఇండస్ట్రీస్ మొదలైనవాటికి మార్చిననేగాని శ్రేయోరాజ్యంఏర్పాటుచేసికోలేము. అగ్రికల్చరలుగా వదలివేస్తే ఎప్పుడూ పేదవాళ్ళుగానేవుంటాము. ఈవిషయంలో నేను యిచ్చిన స్కీమువల్ల తాటిటేపర్సుకు మాత్రమే కాక ఇతరులకు కూడా వుద్యోగము లభిస్తుంది.

నేను ఒకదానికి విచారిస్తున్నాను. నేను K. L. P. సభ్యుడను. మా పార్టీ విశ్వాసరాహిత్య తీర్మానము ఇచ్చారు. దానికి వారితో

చేను ఏకీభవించలేకపోవడానికి నేను చింతిస్తున్నాను [illegible] మాత్రమే కాకుండా యితరులకు కూడా ఉద్యోగము లభించే ఒకస్కీము యిచ్చినప్పుడు నా స్కీమును గవర్నమెంటు ఒకవేళ ఆమోదించినట్లయితే, నేను గవర్నమెంటును సపోర్టు చేయలేకుండా పోతానేమో నని భయపడుతున్నాను

In all humility it is very difficult for me to vote down my own scheme if the Government accept it. At the same time I realise my responsibility to my party and I humbly beg leave to support my own scheme in as much as it fulfils all the items in our election manifesto when I stood on this ticket I beg leave of my party to differ from them. Thank you. (Applaues from Government block.)

**Sri G. Lachanna:**—Point of information Sir. ఇప్పుడు వెంకటయ్యగారు చెప్పినట్లు స్కీముమీద ప్రభుత్వంయొక్క అభిప్రాయము తమద్వారా తెలిసికొనదలచి అర్థిస్తున్నాను. ఇప్పుడు వెంకటయ్యగారు చెప్పిన స్కీమును ప్రవేశపెట్టడానికి రామమూర్తి కమిటీ సిఫార్సులు అమలుపరచడం అభ్యంతరముగా వస్తుందనే అభిప్రాయము ప్రభుత్వానికి ఉన్నదా? ఉంటే ఏవిధముగా అభ్యంతరమో కాస్త మాకు explain చెయ్యగలరా అని చెప్పి తమద్వారా కోరుచున్నాను.

**Mr. Speaker:**— The point of information should be addressed to the Hon. Member who just now spoke and not to me. I am disallowing it.

**Sri Lachanna:**—ఎవరి ఉపన్యాసముమీదనైనా point of information అడుగవచ్చును.

**The Hon. Sri N. Sanjeeva Reddi:**—ఎవరిస్పీచిమీద సందేహము వస్తుందో దానిమీద information కావలెనని అడుగవచ్చును. దానిమీద నేను ఏమైనా చెప్పగలను.

5th November 1954]

Sri G. Latchanna :—ప్రభుత్వం తరఫున Floor Leader గానైనా చెప్పవచ్చును. ప్రభుత్వ మంత్రిగానైనా చెప్పవచ్చును. ఆ concerned మంత్రిగారు అయినా చెప్పవచ్చును.

Mr. Speaker :—I cannot call the Government to give the information now. The point of information should be addressed to the Hon. Member who made the speech.

Sri G. C. Kondayya :—

ఈవేళ రామమూర్తికమిటీపైన చర్చ సందర్భములో ప్రొహిబిషన్ యొక్క మెరిట్సు, డిమెరిట్సుపైన నేను ప్రస్తావించ తలచుకొనలేదు సాధారణముగా ప్రజాస్వామ్య పద్ధతులమీద ఎన్నికైన అసెంబ్లీ ఏవిధముగా ఉండవలెనో దానిమీద చెప్పదలచుకున్నాను. కాంగ్రెసువారు ప్రొహిబిషన్‌ను fundamental policy గా చెబుతున్నారు. అపోజిషను పార్టీవారు, తక్కినవారు ప్రొహిబిషన్ సరిగా అమలు కాలేదు కాబట్టి తీసివేయాలని అంటున్నారు. కాంగ్రెసువారు fundamental principle అని చెప్పుకొంటు నీరా ఇస్తామని, నీరా భవనాలు పెడతామని చెబుతున్నప్పుడు వారు ఆ fundamental ideas నుండి విడిపోతున్నారని తెలుస్తున్నది. ప్రొహిబిషను విషయంలో ప్రజల సహకారము ఉన్నదా ? ప్రజలు దానికి అండగాఉన్నారా ? అంటే లేదనేచెప్పవలెను. రాజకీయపార్టీలు తమను రక్షించుకొనడానికి ఇది చేస్తున్నారని స్పష్టము అగుచున్నది. ఈవేళ ప్రజాస్వామిక సూత్రముల ప్రకారము అసెంబ్లీ ఒకసారి ప్రభుత్వానికి తన మెజారిటీ అభిప్రాయము తెలిపిన తరువాత ప్రభుత్వం రాజీనామా ఇచ్చి వెంటనే వెళ్ళవలసి ఉండేది. అది జరుగలేదు. పోనీ దాని తరువాత confidencel motion తో వచ్చి fundamentals మీద మేము ఓడిపోయినాము. అసెంబ్లీ అభిప్రాయం ఏమిటి అని అడిగితే పరిస్థితులు వేరే రకముగా ఉండేవి. ఇవి రెండూ చెయ్యలేదు. ప్రజాస్వామ్యం అని చెబుతూ ఆచరణలో మాత్రం దానికి విరుద్ధముగా ఉండడం ప్రపంచ చరిత్రలో ఎక్కడా కనబడదు. ప్రొహిబిషను విషయంలో అది అఫీషియలు రిసొల్యూషను కాదు. నానఫీషియలు రిసొల్యూ అనే issue తీసుకొని రావచ్చును.

ప్రొహిబిషను fundamental issue అని కాంగ్రెసువారు చెబుతున్నారు. కానివ్వండి. దానిని గురించి ఇక్కడ, బైట కూడా ప్రచారము చెయ్యవచ్చును. గాని ఈ సభ అభిప్రాయం ఖచ్చితంగా తెలుపబడింది.

ఇదితప్పుఅని అసెంబ్లీచెప్పినప్పుడు దానిని ప్రజాస్వామికము అని అంగీకరించవలెను. ఆపద్ధతులతో ప్రభుత్వం నిర్వహించలేకపోతే ప్రజాస్వామిక సూత్రాలప్రకారము ఈ మంత్రివర్గము రాజీనామా ఇచ్చి ఉండవలసినది ఆరకముగా లేనప్పుడు ఈ no confidence motion ను బలపరచడం తప్ప మరి ఇంకొక మార్గము ఏమీలేదు ప్రొహిబిషను fundamental issue అయితే కావచ్చును. కాని ప్రజాభిప్రాయమునకు భిన్నముగా ఏ ప్రభుత్వం ప్రవర్తించకూడదు.

నిన్న మొన్న డిప్యూటీ ఛీఫ్ మినిష్టరుగారు తాము ఎలక్షన్సుకు సిద్ధముగా ఉన్నామన్నారు. అది మంచిదని నేను అభిప్రాయపడు చున్నాను. ప్రజలు మావైపు ఉన్నారంటున్నారు. ఈనాడు no confidence motion వచ్చింది కాబట్టి మీమీద ప్రజలకు కాన్ఫిడెన్సు ఉన్నదీ లేనిదీ తేల్చుకోవలెను. అందుకనే no confidence motion అంగీకరించి తక్షణమే మనము పోలింగుకు వెళ్ళవలసిన అవసరం ఉంది. మనకు అనేక విషయాలలో భేదాభిప్రాయములు ఉన్నవి. ప్రజలు మావైపు ఉన్నారంటే మావైపు ఉన్నారని చెప్పుకుంటున్నారు ఇరుపక్షాలవారు. కాబట్టి ప్రభుత్వం డిసాల్వుచేసి పోల్సుకు వెళ్ళడమే మార్గమని నేను అనుకుంటున్నాను. ఆల్టర్నేటివు ప్రభుత్వంకాదు, గవర్నరు ప్రభుత్వంకాదు మనకు వచ్చేదని నేను అభిప్రాయ పడుతున్నాను. గవర్నరుపరిపాలన ప్రజాస్వామ్యపరిపాలన కాదు. అది మెరుగని నేను అనలేను. అందుచేత మనము వెంటనే పోల్సుకు వెళ్ళవలెనని నేను కోరుచున్నాను. ప్రజలు అంతిమతీర్పు ఇవ్వవలెను. No confidence motion ను బలపరచి వెంటనే అసెంబ్లీ డిసాల్వుచేసి పోల్సుకు వెళ్ళవలెనని సభ్యులందరిని కోరుచున్నాను. కాంగ్రెసు సభ్యులు, మినిష్టర్సు కూడా చెప్పేరు ఈమాట. అది సరిఅయిన పద్ధతిగా తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడమని కోరుచున్నాను.

5th November 1954]

Sri Raja Sagi Suryanarayana Raju — అధ్యక్షా, మంత్రి వర్గము పై విశ్వాసరాహిత్య తీర్మానము చర్చజరుగుచున్నది విశాఖ పట్టణంలో రామమూర్తికమిటీ రిపోర్టు అమలు జరుపవలెనని తీర్మానించితిమి. మేము, ప్రజాపార్టీవారు, మిగతా స్వతంత్రులు ఆలోచించియే ఈ తీర్మానమును జయించితిమి. కాని శ్రీ లచ్చన్నగారు మాజీగీతపనివారల సత్యాగ్రహము ప్రారంభించి సుమారు అయిదారు వందలమందిని జయిలుకుపంపిరి. లోక్‌పార్టీవారికి ప్రాముఖ్యత వచ్చెను గదా అని, పి. యస్. పి. వారు కరివెనసత్యాగ్రహము ప్రారంభించిరి. ఈ పై రెండుపార్టీలకు ప్రాధాన్యము హెచ్చిపోవునని ఆగష్టు పదిహేనవ తేదిన కమ్యూనిష్టుపార్టీవారు సుమారు పదిహేను, లేక పదహారు వందల మందిని మభ్యపరచి జయిలుకు పంపిరి. వారుకూడా ఈ మాజీ సత్యాగ్రహములో పాల్గొనిరి. మంత్రులు ఎత్తులువేసి సత్యాగ్రహములను జయించిరని ప్రతిపక్షమువారు సెలవిచ్చుచున్నారు ఏ ప్రభుత్వమైనను ఎత్తులువేయుట సహజమే పి. యస్. పి. వారు ఈనాములను రద్దుచేసి 1947 నుంచి ఈనాందారులను బహిష్కరణ చేయవలయునని మంత్రి వర్గమునకు రికమండుచేసిరి. ఎక్కడో కొట్టితే ఏవో రాలినట్లు పి. యస్. పి. వారు సత్యాగ్రహము విరమించుకొన్నారు. అందుచేత వారిని జైలునుంచి విడిచి, మాజీ గీతసత్యాగ్రహులు క్షమార్పణ కోరితే విడిచివేస్తామనిరి. అంతట ఇంచుమించు అందరు క్షమార్పణకోరి బైటకువచ్చివేసిరి, అందుచేత సత్యాగ్రహములకు విలువ లేకపోయినది. బహుశా శ్రీ లచ్చన్నగారికి మంత్రిపదవి పోయినదిగాదా. ఛీఫ్ మినిష్టరు కావచ్చును అని ఈ మాజీగీత సత్యాగ్రహము ప్రారంభించి వుండవచ్చును. (నవ్వులు) పోయిన జనవరి పదునాల్గవ తారీఖున మంత్రి వర్గము ఆరువేల ఖైదీలను వదలివేసింది. సబబుకాదని నేను చాలా బాధపడితిని. ప్రకాశంపంతులుగారు బహుశా మన ఆంధ్రలీడర్లు ఈలాంటి సత్యాగ్రహములు ప్రారంభిస్తారని ఎరిగివుండియే జైళ్ళు ఖాళీచేసి వుండవచ్చును. (నవ్వులు)

శ్రీ లచ్చన్నగారు మా మాజీగీతపనివారు నాలుగు కులాల [illegible] వున్నామని సెలవిచ్చిరి. వారికి ఏ ఆధారములేక ఈ మాజీగీత

[Sri Raja Sagi Suryanarayana Raju [5th November 1954

సత్యాగ్రహము ప్రారంభించిరని చెప్పిరి మాజీ సంస్థానాధిపతులు, మాజీ యస్టేటు లాండు హోల్డర్లు, యింకా మాజీ మంత్రులు వగైరా చాలమంది వున్నారు. వీరందరిసంఖ్య చాలా మైనార్టి మేమందరము ఏమి సత్యాగ్రహము చేయనలయును. (నవ్వులు)

Sri K. V. S. Padmanabha Raju·— మీరు మాజీసంస్థానాధిపతులు, మరి ఏమేమో ?

Sri Raja Sagi Suryanarayana Raju — తమరు చాలా ప్రశ్నలకు ఛాలంజీలు చేస్తారు మా పి వి. జి. రాజుగారు ఏఒక్క రైతునైనా తప్పించినట్లు రుజువు చేయగలరా అని ఛేలంజీ చేశారు మన విజయనగరం మహారాజావారు 1947 మొదలు ఇప్పటికి యిద్దరు రైతులను తొలగించిరి. 1947 మొదలు 1950 వరకు పి. యల్. యన్ రాజుగారు విజయనగరం పెదచెరువును సాగుచేయగా వారిని తొలగించి 1951 లో పాకలపాటి సీతారామరాజుగారికి యిచ్చిరి. వారు 1952 వరకు సాగుచేయగా వారినితొలగించి 1954 లో పూసపాటి సీతారామరాజుగారికి అనగా చిట్టిబాబుగారికి ఎకరమునకు ౧౨ బస్తాల ధాన్యమునకు అమరకము చేసిరి. వారు ఈ విషయం కాదంటారా ? మా మహారాజా వారి పూర్వులు ప్రతిరాజు ఒక అగ్రహారము చొప్పున ఒక సంవత్సరములో 365 అగ్రహారము లిచ్చినారు. వారు కళలు పోషించుటకును, భాషాభివృద్ధికొరకును, శాస్త్రములు నిలుపుటకును, మతాభివృద్ధి కొరకును అనేక ఈనాములు ఇచ్చిరి. ఇప్పటికి మా మహారాజావారు సంస్కృత పాఠశాల, సంగీతపాఠశాల, సత్రంవగైరా ధర్మసంస్థలు జరుపుచున్నారు.

అటువంటివారు అక్కడ అన్నిరకముల ఈనాములు వదలి, ఇచ్చట కరివెనసత్యాగ్రహము చేయుట చాలా విచారకరము. ఇది బహుశ యమ్. వి. సుబ్బారెడ్డిగారి మహాత్మ్యం. అన్ని పార్టీలలోను రెడ్డిల మహిమేలెండి. (నవ్వు) మొన్నటిరోజున చేలుకోతలకు ఇంకొక పదిరోజులు ఎసెంబ్లీ పొడిగించవలెనని నేనుకోరగా కమ్యూనిష్టుసభ్యులు, శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసింహరాజుగారు ఎసెంబ్లీసభ్యులకు ఎవ్వరికి కోతలు లేవనిచెప్పిరి. చేలుకోసే కొడవలి వారిజెండాపై. నేను

5th November 1954] [Sri Raja Sagi Suruyanarayana Raju

కొన్నారు. ఆకోడవలి చేలుకోయుటకా, లేక పీకలుకోయుటకా అని వారిని అడుగుతున్నాను. (నవ్వులు)

శ్రీ లచ్చన్నగారు మంత్రిగావున్నప్పుడు రామమూర్తికమిటీని వేయించిరని చెప్పిరి ఇప్పటివరకు మంత్రిగావుంటే ఇప్పుడు అలజడి లేకుండా రామమూర్తికమిటీ సిఫార్సులకు అంగీకరింపజేయుదురుగాదా.

నేను ఎప్పుడుకూడా ప్రొహిబిషనుకు వ్యతిరేకుడనే అయినప్పటికి ఆంధ్రరాష్ట్ర క్షేమముకొరకు, విశాలాంధ్ర నిర్మాణముకొరకు ప్రభుత్వం అవుసరము. వచ్చే జూను నెలలోపల ఫజులు ఆలీ కమీషను రిపోర్టు వచ్చును. అప్పటికి మనము సిద్ధముగా వుండవలెను నేను విశాలాంధ్ర రానిచో ప్రాణములర్పించుటకు ప్రమాణము చేసితిని. అందుచేత నేను ఎంతఆలోచించుచున్నను అవిశ్వాసతీర్మానము ఇప్పుడు సరికాదు అని తోచుచున్నది.

పోయిన ఆగష్టు ఒకటవ తేదీని పాయకరావుపేటలో మీటింగు చేసినారు. ఆ మీటింగులో ఈ సంగతులన్నియు విపులముగా మాట్లాడి నన్ను ఏమిచేయమన్నారని ప్రజలను అడిగితిని. వారు ఏకగ్రీవముగా మంత్రివర్గమును బలపర్చమని ఆదేశించిరి. నేనుకర్నూలు వచ్చుచున్నపుడు చాలామంది పెద్దలు రైలుస్టేషనుకువచ్చి ప్రభుత్వంను నిలబెట్టమనిచెప్పిరి. ముఖ్యముగా ప్రకాశంపంతులుగారు లేకపోతే ఇప్పుడు ఆంధ్రరాష్ట్రంలో ప్రభుత్వమేలేదు. అందుచేత ప్రకాశం పంతులుగారి ప్రభుత్వం లేకపోతె విశాలాంధ్రస్థాపనకు భంగము కలుగును. వారు వున్నన్నాళ్ళయినా ప్రభుత్వం నిలుపవలయును.

**Sri V. Rama Rao:**—ప్రకాశంపంతులుగారి తరువాతను?

**Sri Raja Sagi Suryanarayana Raju:**—వారి తరువాత మీరు వున్నారుగదా! (నవ్వు) తమందరు విశాలంధ్ర క్షేమముకోరి ప్రస్తుత ప్రభుత్వమును నిలుపవలసివున్నవి. శ్రీ వెంకటయ్యగారి సీరా, పంచదారచేసే స్కీమువల్ల మాజీ గీతపనివారికి పని కలుగును. శ్రీ వెంకటయ్యగారిలాంటి తెలివిగలవారిని యిలాంటిస్కీము తయారుచేసి దేశము బాగుచేసేయోగ్యులనే ప్రజలు యమ్. ఎల్. ఎ. గా ఎన్నుకొనుట దేశమునకు క్షేమము. గనుక ప్రభుత్వం త్వరగా ఈ స్కీమును అమలుపరుచుతామని మాకుహామీయిచ్చి, ఆరు మాసములనాటికిగాని,

Sagi Suryanarayana Raju] [5th November 1954

సంవత్సరము దాటకుండగాగాని, మన ఆంధ్రదేశమంతటను ఈ స్కీము ప్రవేశపెట్టి మాజీ గీతకార్మికులకు పని చూపించకోరుచూ ఇంతటితో నేను శలవుతీసుకొనుచున్నాను.

Sri M. Venkatasubba Reddi.— అధ్యక్షా! ప్రజాసోషలిస్టు పార్టీ యొక్క విధానాన్ని నిన్న గవర్నరు గారి వుపన్యాసంపైన ప్రతిపాదించిన సవరణలోనే మేము స్పష్టంగా వెల్లడిచేశాము. ఆసందర్భంలో శాసన సభ్యులలో majority సభ్యుల అభిప్రాయాల ప్రకారం నిర్ణయమైనటువంటి సమస్య అమలు జరుపకుండా ప్రజాస్వామికానికి విరుద్ధమైన పద్ధతిలో వ్యవహరిస్తున్నటువంటి ప్రభుత్వంపైన కించిత్తయినా విశ్వాసం ప్రకటించడానికి వీలులేదనిస్పష్టంగా ప్రకటించాము. ఈప్రభుత్వం యొక్క దివాలాకోరు విధానం మనకు తెలిసినదే సత్యాగ్రహం గాంధీగారి సిద్ధాంతాల ప్రకారం చేసినా గుర్తించని ఈ ప్రభుత్వంకు యినాందారులపట్ల వున్నటువంటి భక్తిప్రపత్తులను ఈ శాసనసభ తెలుసుకోగలదు. సంజీవరెడ్డిగారు మొన్నటి రోజున చర్చకు సమాధానంయిస్తూ ప్రజా సోషలిస్టుసభ్యులకు క్రమశిక్షణలేదని All India Party మద్యపాన నిషేధాన్నిసమర్ధిస్తూ చేసిన తీర్మానాన్ని వ్యతిరేకించామని చెప్పారు. కాని వారు చెప్పినట్లుమేము రాజకీయంగా వారికన్న వెనుక కండ్లు తెరిచినప్పటికీ వయోవృద్ధులైనవారికి యువకులైన మేమురాజకీయాల్లో, ప్రజాస్వామ్యంలో పాఠాలు నేర్పవలసి వచ్చిందని విచారిస్తున్నాను. అసెంబ్లీలో అధికసంఖ్యాక సభ్యులు చేసిన నిర్ణయాలను అనుసరించకుండా తమపార్టీ సిద్ధాంతాలకు మాత్రమే పరిమితంచేయడం, శాసనసభ నిర్ణయం తృణీకరించడం చాల శోచనీయమైన విషయం. ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు రాజ్యాంగ సాంప్రదాయాలకు వివాదమైన విషయమని స్పష్టంగా వెల్లడిచేస్తున్నాను. ఐతే ఎవరి తప్పులు వారు ఒప్పుకుంటారా? పోతే యినాం సమస్యకు, ప్రొహిబిషన్ సమస్యకు ముడిపెట్టచూస్తున్నారు.

5th November 1954]

**Sri M. Venkata Subba Reddi** — ఈ యినాందారులను, భూస్వాములను బలపరచి భూస్వామిక విధానాన్ని సుస్థిరంగా చేయాలనే యీ ప్రభుత్వం చూస్తున్నట్లు ప్రత్యక్షంగా వెల్లడి అవుతున్నది. 5 ఎకరాలుకూడా లేని ఈనాందారు లున్నారని వారు చెప్పారు 38 ఎకరాలకు తక్కువకాకుండా భూవసతి కలిగినవా రున్నారని నూర్ల ఎకరాలకు పైనవున్నవారు 2800 యినాందారులున్నారని, 1100 యినాం గ్రామములున్నవని స్పష్టంగా ప్రకటించాను.

ప్రభుత్వలెక్కలను నమ్మకుండా ఇనాంకు సంబంధించినవిషయాలు కరివెనలో సేకరించడానికి పార్లమెంటు సభ్యులను పంపి ఉపముఖ్యమంత్రిగారు సేకరించిన విషయాలేమిటంటే కరివెనలో 5, 10 ఎకరాలకుకూడా తక్కువున్న యినాందారులు ఆ గ్రామంలో వున్నారని. ఈ విధంగా ఈనాందారులతరఫున వకాల్తాపుచ్చుకొనివాదించారు ప్రభుత్వం యొక్క Chief Whip అయిన రంగారెడ్డిగారు, కాళహస్తి నియోజకవర్గంలో సంజీవరెడ్డిగారిని బలపరచిన బలరామరెడ్డిగారు, అల్లూరు సత్యనారాయణరాజుగారు-మొదలైనవారిని ఆరోజు కరివెన పంపించారు. నేను అప్పుడు ఆత్మకూరులో వున్నాను శ్రోత్రియందార్లకు పోలీసు van పంపించి వాళ్ళనురప్పించి వాళ్ళ అభిప్రాయాలు తెలుసుకున్నారు. కాని, అక్కడి యినాం రైతులను ఒకరినైనా పిలిచి వారి అభిప్రాయం తెలుసుకోలేదు.

2800 సర్వే యినాంలున్నవని, 2900 ఎకరాలున్నవని ప్రభుత్వ లెక్కల ప్రకారం స్పష్టంగా తెలుస్తోంది. 1940 జంతు జనాభా లెక్కల ప్రకారం ఇనాందార్లకు 18 కాండ్ల సేద్యం మాత్రం వున్నదని యినాం రైతులకు 150 కాండ్ల సేద్యం వున్నదని స్పష్టంగావున్నది. తరువాత procurement లెక్కలలో ప్రభుత్వం తోంటిచెయ్యి చూపించారు. విషయం యిలావుండగా 5, 10 ఎకరాలకంటె తక్కువ వున్న యినాం దార్లెక్కువగా వున్నారని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఈ సందర్భంలో సంజీవరెడ్డిగారి కొక సవాలుచేస్తున్నాను. 38 ఎకరాలకంటె తక్కువ వున్నవారుంటే నేను శాసన సభ్యత్వానికి రాజీనామా యిస్తాను. లేకపోతే వారు రాజీనామా యిస్తారా అని అడుగుతున్నాను.

38 ఎకరాల కంటె తక్కువగల యినాందార్లులేరు. అటువంటి వారిని చూపించగలుగుతారా ! చూపించలేకపోతే సంజీవరెడ్డిగారు

Sri M Venkata Subba Reddi] [5th November 1954

వారి పదవిని వదలుకొంటారా అనిఅడుగుతున్నాను. ఆ విధంగా వారు చూపించగలిగినట్లయితే నేనుశాసనసభకు రాజీనామా యివ్వగలను. ఇది ప్రభుత్వానికి ఒకసవాలు అని చెప్పుచున్నాను 'సవాలుచేస్తే స్వీకరించ డానికిప్రభుత్వం సిద్ధంగాలేదు. అక్కడ ఉన్నటువంటి లెక్కలన్నీ శ్రోత్రి యందార్లకు మద్దతుయిస్తూ వాళ్ళతరఫున వకాల్తాపుచ్చుకొని ఆవిధంగా సత్యదూరమైనటువంటి ప్రకటనలు ప్రభుత్వము చేయడం చాలా విచారకరంగా యున్నదని మనవిచేయుచున్నాను. దీని విషయమై ప్రభుత్వమే అంగీకరించింది. మేము ఈ రోజున చెప్పేటటువంటిది కాదు. ఇది కాంగ్రెసు శాసనసభాపక్షము అంగీకరించి అమలు జరుపుతామనిచెప్పి, అన్నీ ఎన్నికప్రణాళికలలోను, కాంగ్రెసు ప్రభు త్వాలు, కాంగ్రెసు మంత్రులు ఆవిధంగా ప్రమాణాలుయిచ్చి, ఎప్పటి కప్పుడు వాగ్దానభంగాలు చేయడం జరిగింది అటువంటప్పుడు ఈ రోజున ప్రభుత్వముపైన విశ్వాసప్రకటన చేయుటకు మాకు ఎంత మాత్రము అవకాశము లేదని నేను ఖచ్చితముగా మనవిచేస్తున్నాను.

Sri P. Ranga Reddi :— సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ నేనున్నూ, అల్లూరి సత్యనారాయణరాజుగారు, తరువాత బలరామరెడ్డి గారు కరివెనకువెళ్ళి వారిని ఆహ్వానించమని చెప్పి మమ్ము సంజీవరెడ్డి గారు కోరినట్లుచెప్పారు. అదిచాలాపొరపాటు. అదిసత్యదూరముకూడ. సంజీవరెడ్డిగారు మాకు చెప్పినది ఏమిటంటే, అక్కడ సత్యాగ్రహాము జరుగుతున్నది, కనుక నిజపరిస్థితులేమిటో, ఇనాందారులకు, రైతులకు ఉండే సమస్య ఏమిటో తెలుసుకొని చెప్పండని చెప్పారు. దానిమీద మేము వెళ్ళి సుబ్బారెడ్డిగారిని కలుసుకోవడం తటస్థించింది. అక్కడ మేము 'ఎందుకు అనవసరంగా, అప్రస్తుతంగా సత్యాగ్రహాము చేస్తున్నారు? కాంగ్రెసుపార్టీ లీడర్‌గాఉన్న సంజీవరెడ్డిగారు ఈ సమస్యను చాలా సుహృద్భావముతో ఆలోచించడానికి సిద్ధంగా ఉన్నారు. మీరు వారిని కలుసుకొని మాట్లాడండి' అని సలహా యిచ్చాము. అక్కడ ఇనాంరైతులను కలుసుకోలేదు అని చెప్పడం చాలా అన్యాయం, చాలాపొరపాటు. రైతులను కలుసుకొన్నాము. ఇనాందారులనుకూడ కలుసుకొన్నాము. అక్కడ ఉన్నటువంటి సమస్యలన్నీ వారికి చెప్పడం జరిగింది. కాని వీరికోరకే ప్రత్యేకంగా సంజీవరెడ్డిగారు మమ్ములను పంపించడం జరిగింది అని చెప్పడం చాలా

5th November 1954] [Sri P. Ranga Reddi

పోరపాటు వారితరఫున ఆహ్వానించడానికి మేము వెళ్ళలేదు అని మనవి చేస్తున్నాను

Sri Venkata Subba Reddi — అధ్యక్షా ! నేను వారుచెప్పిన దానికి తప్పక సమాధాన మివ్వవలసి యుంటుంది.

Mr. Speaker —On that you want to explain and again on that he wants to explain. Like this, there will be no end. Please take your seat.

Sri G. Latchanna —ఇప్పుడు సుబ్బారెడ్డిగారు ఏదో చెప్పగా దానికి రంగారెడ్డిగారు personal explanation ఇవ్వడానికి అవకాశం ఇచ్చారు. అటువంటి అవకాశాన్ని సూర్యనారాయణరాజుగారిమీద కల్పించనందుకు చాలా బాధగా ఉన్నది.

Mr. Speaker —సూర్యనారాయణరాజుగారిమీద ఎవరికీ ఇవ్వ దలచుకోలేదు.

Sri D. Dasarathararamaiah:—అధ్యక్షా, ఈరోజున ఈ సభ వారి ముందుకు శ్రీ గౌతు లచ్చన్నగారిచే తీసుకురాబడినటువంటి విశ్వాసరాహిత్య తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నానని విషయాన్ని సభవారికి తెలుపదలచుకొన్నాను. లచ్చన్నగారు భారతస్వాతంత్ర్యపోరాటంలో కృషిచేసిన ప్రముఖులలో ఒకరు. వారి ఉపన్యాసములలోనే వారు 'కల్లంగళ్ళదగ్గర, తాటిచెట్లదగ్గర picketing చేశామని, ఆ picketing లో చాలా బాధలుకూడ పడ్డామని, picketing చేసేటప్పుడు ప్రజలుతాగడం మంచిదికాదని, దాన్ని మానివేయాలని, తాటిచెట్లనుంచి కల్లుగీయడం మంచిదికాదని, ఆ వృత్తికూడా మంచిదికాదు అనే అభిప్రాయాన్ని సంపూర్ణంగా కలిగి, దానిని నమ్మి అందుకుగాను picketing చేశామని' చెప్పారు. అటువంటి అభిప్రాయాలు కలిగినటువంటి లచ్చన్నగారు ఈ రోజున వారి అభిప్రాయాలను మార్చుకొని ఈ సభవారి ముందుకువచ్చి ఈ prohibition వల్లనే మాకు ప్రభుత్వముమీద విశ్వాసములేదని చెప్పడం ఏమాత్రం బాగాలేదని మనవి చేస్తూ, వారు అటువంటి అభిప్రాయాన్ని మార్చుకోవలసిందని కోరుతున్నాను.

లచ్చన్నగారు వారి ఉపన్యాసములోనే సంజీవరెడ్డిగారు ప్రజలు ఎవరి అబ్బసొమ్ము కాదని అన్నారని, ప్రజలు ఎవరి అబ్బసొమ్ము కాదని, ప్రజలు ప్రజలేనని మనవిచేశారు అదే సందర్భములో ప్రజలంతా నా అబ్బసొమ్మే, ప్రజలందరిని జైళ్ళకు పంపిస్తానని సంజీవరెడ్డిగారు చెప్పారని మనవిచేశారు.

Sri G. Latchanna - On a point of personal explanation Sir, ప్రజలందరిని కాదు నేను రెచ్చకొట్టగలిగిన అమాయకులను, పంపించగలరు అని చెప్పాను. హెచ్చుగా జైళ్ళకట్టండి అని చెప్పాను. నేనుచెప్పింది వినడంలో పొరబాటుపడ్డారేమో ననుకొంటాను.

Sri D Dasaratharamaiah :— అట్లైనప్పటికీ కూడ, వారు రెచ్చకొట్టగలిగిన ప్రజలుకూడ వారిసొమ్ము కాకపోవచ్చును. లచ్చన్నగారికి అమాయకులని తెలిసికూడ, అమాయకులను రెచ్చగొట్ట డానికి ప్రయత్నం చేయకుండా ఉండడం మంచిదేమోనని అభిప్రాయ పడుతున్నాను.

Sri G. Latchanna :— అమాయకులను నేను రెచ్చగొట్టు తున్నానని ప్రభుత్వమువారు చెప్పుతున్నారు. అటువంటి అమాయకులు ప్రభుత్వ దృష్టిలో ఉన్న అమాయకులే గాని, లచ్చన్న దృష్టిలో అమాయకు లెవరు లేరు. దశరథరామయ్యగారు సైతము అమాయకులే.

Sri D. Dasaratharamaiah :—తరువాత వృత్తులు పోయినవని లచ్చన్నగారు చెప్పారు. వృత్తులుపోయినవారికి వృత్తులను మళ్ళీ పున రుద్ధరించడానికి ఏరకంగా అవకాశమున్నదో లచ్చన్నపార్టీ సభ్యులైన వెంకటయ్యగారు విపులంగా విశదీకరించారు. ఈ Prohibition Act వల్ల, ఈ ప్రభుత్వానికి కొన్ని కోట్లరూపాయలు నష్టము వస్తున్నదని చెప్పబడుచున్నటువంటి దానిని ఏరకంగా పూడ్చుకొని, దాన్ని ప్రజోపయోగానికి ఉపయోగించుకోడానికి వీలవుతుందో అదికూడ వెంకటయ్యగారు మనవిచేశారు. వారి అభిప్రాయముతో లచ్చన్నగారు ఏకీభవించి ఇప్పటికైనా ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవలెనని కోరుచున్నాను. రాజగోపాలరావుగారు ఇదే విశ్వాసరాహిత్య తీర్మానంమీద

మాట్లాడుతూ, మోపిదేవిలో ఏమిటో సంఘటనలు జరిగాయని, అనేక రకాలుగా చెప్పారు. అక్కడ Headmaster గారు ఏదో పిల్లలను మందలిస్తూయుంటే, ఈపిల్లల పెద్దవాళ్లు జోక్యం కలుగజేసుకోనడం వల్ల అక్కడ సంఘర్షణ జరిగిందని చెప్పారు. Headmaster గారిని మందలించడానికి, పిల్లల తాలూకు తండ్రులువెళ్లితే, వాళ్లను కొట్టడానికి కర్రలు తీసుకొని రాజగోపాలరావు అనుయాయులు ఎందుకు వెళ్లవలసివచ్చిందో తెలియడంలేదు. రాజగోపాలరావుగారు అదంతా నిజంగా సంపూర్ణంగా ఆలోచించి మాట్లాడారా అనే అనుమానం కలుగుతోంది. ఏమిలేనటువంటి ప్రదేశములోనికి, కర్రలు, గొడ్డళ్లు, గడ్డపలుగులతో వెళ్లవలసిన అవసరం ఎందుకు ఏర్పడిందో వారు చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈ దొంగసారాబట్టీలను కాంగ్రెసు వారే ఎక్కువ పెట్టిస్తున్నారు, కాంగ్రెసువారే ఇదిచేస్తున్నారనిజెప్పి అనేకమంది ఇక్కడ మనవి చేశారు. కాంగ్రెసువారు పెట్టిస్తున్నారో, లేక ప్రతిపక్షీయులే పెట్టిస్తున్నారో మనము అర్థంచేసుకోవచ్చు. మాలకొండయ్యగారు చెప్పుతూ, ఎవరో పోలీసులు సారాబట్టీదగ్గరకు వెళ్లితే, డబ్బు ఇమ్మని సారాచేసేవాళ్లు అడిగితే డబ్బులేదని పోలీసులు చెప్పితే, ఆ బుట్టలు అక్కడ పెట్టిపొండని సారాచేసేవారుచెప్పారని అన్నారు. కాని సారాచేసేవారికి, పోలీసులను బుట్టలుపెట్టి పొమ్మని చెప్పేంతటిధైర్యము ఉన్నదా అని అడుగుతున్నాను. ప్రభుత్వాన్ని మరమ్మతుచేసి, ప్రభుత్వయంత్రాంగాన్ని మరమ్మతు చేసేయాలనేటటు వంటి ప్రతిపక్షసభ్యులను, ఆ బుట్టల నంబర్లు ఏమిటని అడిగితే, చెప్పలేరు. చెబితే వారి ఉద్యోగాలుపోతాయి కనుక చెప్పంఅంటారు. కాని వీరు ఎవరికి ఎటువంటిహాని కలిగించకుండా ప్రభుత్వ యంత్రాంగాన్ని నడుపగలుగుతారా అని నాగిరెడ్డిగారిని అడుగుతున్నాను.

**Mr. Speaker**:—I hope the Hon. member has closed his speech.

**Sri D. Dasarathararamaiah Naidu**:— No, Sir, ఇంకా మాట్లాడుతున్నాను. ఈ మద్యపాన నిషేధాన్ని మనము అమలుపరచే [illegible] ఇది ఒక బ్రహ్మాండమైన సంస్కరణ అని, ఈ సంస్కరణను

[5th November 1954

అభివృద్ధిపరచి, దాన్ని సక్రమంగా గనుక అమలుపరచినట్లయితే తప్పకుండా దేశానికి ఇది మార్గదర్శంగా ఉంటుందని అభిప్రాయ పడ్డాము. కాని ఈ సంస్కరణ కొద్దికాలములో సక్రమంగా అమలు జరపాలంటే సాధ్యపడదు. ఈ సంఘసంస్కరణను అమలు జరపాలంటే, ఒక ప్రభుత్వ యంత్రాంగమే చాలదు. ప్రభుత్వము, ప్రతిపక్షసభ్యులు, ప్రజలు అందరు కూడ సరియైన సహకారము ఇస్తేనేగాని సాధ్యపడదు కనుక నిజముగా ఈ సంఘసంస్కరణము సరిగా అమలు జరిపేందుకుగాను సభ్యులందరుకూడ సంపూర్ణ సహకార మివ్వవలసిందని కోరుతూ విరమిస్తున్నాను.

**The House adjourned for lunch.**
**After lunch (2 .00 P. M)**

Sri T. Potha Raju:—అధ్యక్షా ! ఈ వేళ మనం చర్చిస్తున్నటువంటి ఈ విశ్వాసరాహిత్య తీర్మానం విషయంలో ఏమినిర్ణయం జరుగుతుంది ? అని బైట ఆంధ్రప్రజలు చాలా పట్టుదలతో చూస్తున్నారు. ఇపుడు అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం, అలాగే ప్రభుత్వాన్ని బలపరుస్తున్నటువంటి కాంగ్రెస్‌పార్టీ అంతా మొత్తం ఆంధ్రజాతికి గతంలో చేసినటువంటి అనేక అపచారాలవల్ల ఈ ప్రభుత్వం పోవాలని చెప్పి అత్యధికసంఖ్యాకులైన ప్రజలు కోరుతున్నారని నేను మనవి చేస్తున్నాను. అవతలిపక్షం ఈ విషయాన్ని అంగీకరించకపోవచ్చుకాని వాస్తవ విషయం ఇది, అని మాత్రం మీకు మనవి చేయవలసి యుంటుంది. ఆంధ్రప్రజ హృదయం బహుదఫాలు గాయపరచబడింది. ఈవేళ మనం శాసనసభానిర్ణయాలను ధిక్కరించినటువంటిప్రభుత్వాన్ని గద్దెదించాలని, దీనిమీద విశ్వాసం లేదని చెప్పి ఈవేళ శాసనసభలో చర్చిస్తున్నాము అంటే, ఇది ఈ ప్రభుత్వం అనుసరించినటువంటి అనేక విధానాలయొక్క చివరిరూపం అనిచెప్పి నేను మనవిచేయాలి. ఇపుడు అధికారంలో కూర్చున్నటువంటి Deputy ముఖ్యమంత్రిగా నైనటువంటి సంజీవరెడ్డిగారు ఒకపుడు మంత్రిగా ఉన్నపుడు, మన ప్రాజెక్టు, అంటే ఆంధ్రప్రజలంతా వ్యతిరేకిస్తున్నటువంటి కృష్ణా పెన్నార్ ప్రాజెక్టును ఆచరణలోకి తీసుకురావడానికి కృషిచేసినటువంటివారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రజలు మర్చిపోలేరు, అలాగే ఆంధ్ర ప్రజలు అంతాకూడా,

5th November 1954] [Sri T. Potha Raju

" కృష్ణాపెన్నార్ ప్రాజెక్టు అవసరంలేదు, నందికొండ ప్రాజెక్టుకావాలని కోరుతున్నటువంటి దినాల్లో, కావాలని చెప్పి చాలాపట్టుదలగా, ఇపుడు ఇక్కడ మంత్రిగా, లేకపోవచ్చుగాని, రంగారెడ్డిగారు చెప్పారు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో మంత్రిగా ఉన్నపుడు ఇపుడు సంజీవరెడ్డి గారి యొక్క portfolio నే వారుకూడా చూసేవారు.

Sri G. Nagabhushanam — On a pointof order, Sir.

Sri T Potharaju — I am not yielding, Sir.

Mr. Speaker —It is a point of order, not a point of information.

Sri G Nagabhushanam.— My friend says that, as regards Krishna-Pennar Project, Mr. Sanjeevi Reddi has opposed it when the whole Andhra State wanted it. Mr. Sanjeevi Reddi was not a Minister in the composite State. Krishna-Pennar Project came for consideration only in the composite Madras State.

Sri T. Nagi Reddi.—Sir, Sri G. Nagabhushanam has forgotten, that in 1950 and 1951 Mr. Sanjeevi Reddi and others were in the Cabinet when the Krishna-Pennar Project was finalized. Abook was published and distributed by the composite Madras State in that period before the elections.

Sri T. Potha Raju:—ఇంకొక విషయం నేను స్పష్టపరచాలంటె ఇక్కడ మనముందు మంత్రులుగా ఉన్నటువంటి వారిలో కూడా కొంతమంది composite Stateలో ఈసమస్యవచ్చినపుడు మంత్రులుగా ఉన్నారు. పట్టాభిరామారావుగారు మంత్రిగాఉన్నారు. సంజీవయ్యగారు మంత్రిగాఉన్నారు. రంగారెడ్డిగారు పదేపదే పట్టుదలతో కృష్ణాపెన్నారు ప్రాజెక్టును బలపరచడానికి పూనుకుంటే కాదని చెప్పేటటువంటిస్థితిలోకూడా ఆనాడు లేరు. ఈ మంత్రులు అయితే కృష్ణాపెన్నార్ ప్రాజెక్టు వెనుకకు ...

The Hon. Sri S. B. P. Pattabhiramarao:— It is very wrong information that he is giving, Sir. It is not correct.

[5th November 1954

Sri T. Potha Raju—కృష్ణాపెన్నార్ ప్రాజెక్టు వెనుకకు నెట్టబడి నందికొండప్రాజెక్టు ముందుకురావడానికి ప్రధానమైన కారణం, ఆంధ్రప్రజలు "మా శవాలుమీద మాత్రమే కృష్ణాపెన్నార్ ప్రాజెక్టు నిర్మించబడాలి, మేముమాత్రం దీనిని అంగీకరించం" అని తీవ్రంగా ప్రతిఘటించడం". అప్పుడు కృష్ణా - పెన్నార్ వెనుకకు వెళ్ళింది, నందికొండ ముందుకువచ్చింది.

మాకు కావలసింది నందికొండప్రాజెక్టు, కృష్ణనీటిని ఇతర ప్రాంతాలలోకి తరలించడం మేము ఎట్టిపరిస్థితిలోను సహించమని ఆంధ్రప్రజలు చెప్పినతరువాత, శాసనసభలో ప్రతిపక్షం తీవ్రంగా ప్రతిఘటించిన తరువాత ఈ నందికొండప్రాజెక్టుసమస్య ముందుకువచ్చి, కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు అనేది వెనుకకు వెళ్ళిందనేటువంటి విషయం మరిచిపోవడానికిమాత్రం వీలులేదు అలాంటప్పుడు ఈ సమస్యమీద ఆంధ్రప్రజల హృదయం ఎంతగా గాయపడిందో, ఆంధ్రప్రజలు మరచిపోయారు అని అనుకోవడం చాలా పొరపాటు. అప్పుడు అధికారంలో ఉన్నటువంటివారుమాత్రం మరచిపోతే, మరచిపోవచ్చేమో కాని ఈ చరిత్ర తుడిచిపారేయబడదనిమాత్రం మనవిచేస్తున్నాను. అలాగే ఆంధ్రరాష్ట్రం సాధించబడింది ఆంధ్రరాష్ట్ర సాధనకు ప్రధానమైనటువంటి శక్తులేవి? ఆంధ్రరాష్ట్రాన్ని వ్యతిరేకించిన శక్తులేవి? ఈ వేళ సంజీవరెడ్డిగారు మనకు మంత్రిగారుగానే ఉన్నారు. సంజీవరెడ్డిగారి ప్రోత్సాహంతో 21 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు ఆంధ్రరాష్ట్రం వస్తుందనేటువంటి పరిస్థితులలో ఈ సమస్యను ఆంధ్రప్రజలు తమ చేతిలోకి తీసికొని తీవ్రంగా ప్రభుత్వాన్ని ప్రతిఘటించే స్థితిలోకి వచ్చినపుడు "మాకు ఆంధ్రరాష్ట్రం అవసరంలేదు; ఒకవేళ మాకు ఆంధ్రరాష్ట్రం యివ్వడంకనుక తటస్థపడేటట్లైతే మా రాయలసీమ జిల్లాలు అన్నీకూడా మద్రాస్‌తోనే, తమిళనాడుతోనే వుంటాయని" ఆ 21 మంది కాంగ్రెస్ శాసనసభ్యులతో సంతకాలు పెట్టించి పంపించడమనేది జరిగిందేమో? పెద్దగా ప్రజాస్వామికాన్ని గురించి ఉపన్యాసాలిచ్చే కృష్ణమూర్తిరావుగారు ఆ సంతకాలు పెట్టినటువంటివారిలో ఒకరు. అవునా, కాదా అనేవిషయాన్ని మాత్రం నేను ఈ శాసనసభదృష్టికి తీసుకువస్తున్నాను.

ఆంధ్రప్రజలు "మాకు రాష్ట్రంకావాలి" అని 40 సంవత్సరాల నుంచి బహుముఖాలుగా పోరాడుతూంటే ఆ ఉద్యమము చివరిదశకు వచ్చేటప్పటికి త్రిప్పి వెనుకకు కొట్టడానికి ప్రయత్నించినటువంటి పక్షం, ఈనాడు అధికారంలోకి వచ్చినటువంటి పక్షము అనేటువంటి విషయాన్ని మరచిపోవడానికి అవకాశంలేదు. అయితే ఇపుడు అధికారంలో ఉన్నటువంటి వాళ్ళు మరచిపోతే మరచిపోవచ్చును కాని ప్రజలు మాత్రం మరచిపోరు. ఈ చరిత్రను మాత్రం మరచిపోరని నేను ఒకదఫా ఈశాసనసభకు మీా ద్వారా జ్ఞాపకం చేయదలుచుకొన్నాను. ఆంధ్రరాష్ట్రం యివ్వడానికి యిష్టపడక పోతున్నప్పటికీకూడా ప్రజలు తమకు తాముగా చర్యలలోకి దిగి, పొట్టి శ్రీరాములుగారు, ఆల్లాంటివారే, ఆయనతోపాటు ఇంకొక 11 మంది ఆత్మార్పణ చేస్తేతప్ప రాష్ట్రం సాధించబడలేదు. అలాంటి పరిస్థితులలో సంజీవరెడ్డిగారు ఎక్కడ కూర్చున్నారు? పొట్టి శ్రీరాములుగారు మరణించినపుడు ప్రజలు అంతా ఉద్వేగంగా లేచినపుడు ఢిల్లీనుంచి ఆంధ్రప్రాంతానికి రావడానికి ఏమాత్రం పూనుకోనటువంటి సంజీవరెడ్డి గారు ఈ వేళ ఆంధ్రరాష్ట్రం గురించి చాలా పెద్దగా మాట్లాడడం చాలా విచారకరమైన విషయం అనినేను మనవిచేస్తున్నాను. అంతేకాదు, సంజీవరెడ్డిగారు కనీసం తమ యొక్క సానుభూతినైనా ప్రకటించరా? ఎపుడు? ఇపుడు తీరారాష్ట్రం సాధించబడిన తరువాత దానికి చాలా మంది ఆత్మార్పణ చేసిన తరువాత, తిరిగి అధికారంలోకి రావడానికి, తిరిగి ఇపుడు వరసపెట్టి ఎక్కడపడితే అక్కడ అనేక పొట్టి శ్రీరాములు బొమ్మలను అనేక పట్టణాల్లో, పల్లెలలో నెలకొల్పడానికి సిద్ధపడితే, చేసినపాపాలు గుట్టలుగా పెరిగిపోతే ఒక గోపురం కట్టినంత మాత్రంచేత, పాపాలు తుడుచుకు పోతాయని నేను అనుకోను.

ఇలాగ అనేకసమస్యల్లో ప్రభుత్వము ప్రజలకు వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటూ వచ్చిందనేటటువంటిది ఒకదఫా మనం దృష్టికి తెచ్చుకున్నట్లయితే, బైట ప్రజలు ఏరకంగా ఈ ప్రభుత్వం

Sri T. Potha Raju] [5th November 1955

విషయంలో అభిప్రాయపడుతున్నారో మనకు అర్థంఅవుతుంది. సంజీవరెడ్డిగారు చెప్తున్నారు ! మేముచేసినటువంటి మంచిపనులు జమ పద్దులోవేయరని " ఏది జమ పద్దులోవేయాలి ? ఇందాక నేను చెప్పినటువంటి సమస్యలలో ఏమైనా జమపద్దులో పడతాయా ? ఆలోచించవలసిన సమయంవచ్చింది. అంతేకాదు జాతియొక్క ఆర్థిక వ్యవస్థను మార్చడానికి ఏ ప్రత్యేకమైన నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నది అని నేను అడుగుతున్నాను కార్మికులసమస్య తీసుకుంటే, ఇపుడున్న చట్టాలను, బ్రిటిషువాళ్ళు అధికారంలోవున్నపుడు వచ్చినటువంటి చట్టాలనుకూడా అమలుపరచేస్థితిలో ఈ ప్రభుత్వంలేదు Factory Act అమలులోఉంది. అనేకప్రాంతాల్లో ఈ Factory Act ఉల్లంఘించబడుతోంది. కార్మికులకు కావలసిన గ్యారంటీ, కనీసం Factory Act యిచ్చేటటువంటి గ్యారంటీకూడా ఈనాడు అమలులో లేదని నేను సవినయంగా మనవిచేసుకొంటున్నాను.

ఈనాడు ప్రభుత్వం కార్మికులకు వాళ్ళపని గ్యారంటీ ఇచ్చే చట్టం ఏమైనా తీసుకువచ్చిందా ? కనీసవేతనాలకు guarantee ఇచ్చే చట్టం ఏదైనా చేసిందా ? మధ్యతరగతులలో నానాటికి నిరుద్యోగుల సంఖ్యను తగ్గించడానికి ప్రయత్నం చేయకపోగా, కనీసం వాళ్ళకు జీవనభృతికి సరైన ఏర్పాట్లు చేయలేదు. ఏ westren democracy ని అయితే ఆధారం చేసుకొని మేము పనిచేస్తున్నాం అని మీరు పదే పదే చెప్పుతున్నారో కనీసం దానిని ఆధారంగా తీసుకొనిఅయినాసరే ప్రజలకు జీవనభృతికలుగజేయండి రైతులవిషయంలో ఎప్పుడో కుమారప్ప కమిటి ఒకటి ఏర్పడింది. వాళ్ళు భూసమస్యలను ప్రవేశపెట్టడంలో సలహాయిచ్చారు. అవి నెట్టివేసి తిరిగి ఇంకోకమిటీని వేస్తున్నాం అనిచెప్పారు. వేసినకమిటీలో ప్రతినిధులులేకుండా ఇష్టం వచ్చినవారినిచేర్చి ఒక కమిటీని వేశారు. గతకమిటీలకు ఏదుస్థితిఅయితే పట్టిందో అదేదుస్థితి ఈకమిటీలకికూడా పట్టదని ప్రజలు ఏ రకంగా అనకుండా వుంటారు. వ్యవసాయ సంస్కరణలను అమలు పరచుటకు మన ఆర్థికవ్యవస్థను మార్పుచేయడానికి అవసరమైనట్లుగా వెనుకట్టి, కమిటీల సూచనలను అమలుజరపకుండా

ఈ ప్రభుత్వం మొండిగా వ్యతిరేకిస్తూందని చెప్పి మీకు నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వం కొన్ని చిన్న minor irrigation projects కడితేకట్టవచ్చు. లేదా కొన్నిప్రాంతాలలో electricity వ్యాప్తికోసం ప్రయత్నంచేస్తే చేయవచ్చు. బ్రిటిష్‌వాళ్ళ హయాంలో మనకు పెద్దపెద్ద ప్రాజక్టులు నిర్మించినవి ఉన్నాయి. వాళ్లు మనకు కృష్ణ, గోదావరి నదులపై ఆనకట్టలు నిర్మించారు. కాబట్టి వాళ్ళను మనం పొగడుతూ వుండలేము 20 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయండున్నప్పుడు ఆ 20 కోట్లరూపాయలు ఖర్చుపెట్ట డంలో ఎంతదుర్వినియోగంచేసినా ఇంతో అంతో మంచికోసం ఖర్చు పెట్టబడుతుంది అది ఏ ప్రభుత్వమైనా చేస్తుంది. ఈ ప్రభుత్వంయొక్క ప్రత్యేకమైన గొప్పతనంకాదు. ఏ ముఖ్యమైన కార్యాన్నయినా ఈ ప్రభుత్వంచేసిందా అని నేనడుగుతున్నాను వీటితోబాటు శాసనసభలో మెజారిటీసభ్యులు చేసిన నిర్ణయాన్నికూడా త్రోసివేసేస్థితికి ప్రభుత్వం వచ్చిందంటే కారణం ఏమిటి? ప్రజలయొక్క అభిప్రాయాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం పోతూవస్తూంది.

ప్రజలయొక్క అభిప్రాయాలు ఎప్పుడైనాసరే శాసన సభలో వ్యక్తపడినట్లయితే, ఆ వ్యక్తపడిన అభిప్రాయం తమ పంథాకి వ్యతిరేకం అయితే నెట్టి పారవేసేదానికి ఈప్రభుత్వం పూను కొంటోంది అంటే ఏమన్నమాట? Parliamentary ప్రజాసామ్యాన్ని కూడా ఖూనీచేసేస్థితికి ఈప్రభుత్వం వచ్చినందువల్ల ఈ విషయాలన్నిటి దృష్ట్యా బైట ప్రజలలో తీవ్రమైన ఆందోళన ఉంది. ఈప్రభుత్వం దిగిపోవాలనీ, దీనిస్థానే వేరే ఇంకో ప్రభుత్వం, ఒక ఐక్యప్రజాస్వామిక పద్ధతిన ఎవరెవరు అయితే ఒక కనీస కార్యక్రమానికి కట్టుబడితమ రెయొక్క సమస్యలను పరిష్కారం చేస్తారో అట్లాంటి ప్రభుత్వంరావాలని ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు కోరుతున్నారు. దీనివిషయంలో తోటి శాసనసభ్యులకు నేను మనవిచేయదలుచుకొన్నది ముఖ్యంగా ప్రజలఉద్దేశ్యాలను గమనించి, కోరికలను గమనించి ఈ no-confidence motion ని support చేయండి అని. ఈ ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించవలసి ఉన్నది. దీనిస్థానే వేరే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఏపక్షం నుంచి కలిసివచ్చినాసరే శాసనసభ్యులు అంతా

కూడా మొత్తం ఆంధ్రదేశంలో ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం ఇదిగో వస్తోంది, ఏర్పాటు చేస్తున్నాం అని మనం చూపించవలసి ఉంటుంది. Constitution ని ఆలాగే parliamentary democracy ని మాపుచేసే ఈ ప్రభుత్వాన్ని గద్దెదించవలసిన అవసరం ఉంది. ప్రజలు దీనిని కోరుతున్నారు. దీనికి సహకరించకపోతారా బైటకు వెళ్ళిన తరువాత ప్రజలయొక్క అభిప్రాయానికి ఈ శాసనసభ ఎంతో విలువవలసి ఉంటుంది. ప్రభుత్వం తమయొక్క వాగ్దానాలను తప్పకుండా కాపాడు తారని ఆశిస్తూ ఇంతటితో నేను విరమిస్తున్నాను.

Sri G. Nagabhushnam — Mr Speaker, our friends particularly communist friends, have been placing before the country the problem of land distribution and they are advocating also that the people should drink. Several of them have gone to jails and they want that Prohibition must go and people should drink. This is their slogan. But, let us examine how far and to what extent the principles they are advocating to the people of Andhra State or in India, are scientific in approach. Very recently, Sir, several articales have appeared in the Madras Mail when Mr. Attelee and Mr. Bevan went to Moscow and China. They have put the question straightaway to Mr. Malenkov, the Primier of Russia and Mr. Chou-en-lai, the Premier of China. They have asked the question, "how far and to what extent the distributtion of land is going to solve the economic problem of the people in the world?

Neither Mr Malenkov nor Mr. Chou-en-lai could answer the question. According fo Malthusian theory that was propounded by Mr. Malthus in the 18th century, the land that is available is only limited, while the population is increasing by geometrical proportions. The question put to Mr. Malenkov and to Mr. Chou-en-lai was "how the land problem is going to be solved, how the distribution of land is going to be done?" Neither Mr. Malenkov nor Mr. Chou-en-lai could answer the question. Therefore, I request the communist leaders to answer this question: how the division of land is going to solve the problem? This is a very important question. It is not a panacea because the population is increasing and the land available is only small. By distribution of land, the whole holding becomes uneconomic. Therefore, the great thinkers Mr. Attlee and Mr. Bevan have asked the question and the great

communist leaders have not answered it. This year, in India the same thing has been said by our Prime Minister, Pandit Nehru, while inaugurating the Bhakra - Nangal Project. He said, "Karl Marx no doubt studied the economic and political situations in Europe and laid down certain principles. Did he go to India? Did he study the problems of India? Why these communists in India are repeating those principles like *Parrots*?" That is the language he has used. (Interruption) The same question I put here The communists are telling at the top of their voice that by distribution of land they are going to solve the problem. I am putting the question, "when the population is increasing tenfold and when land available is small, how are you going to solve the land problem?" Please answer the question. (Interruption) I am not speaking against any hon. Member. I am only discussing principles. And I am not making allegations.

Again as regards nationalization of industries, they are speaking at the top of their voice, "Look at Russia, it has established Heaven Look at China, it has established another Heaven." But, what about Mr. Attlee and Mr. Bevan. My communist friends did not read the Madras Mail. Mr. Bevan is a great thinker and my friends may not agree with him and they may say that he is a capitalist. Mr. Attlee and Mr. Bevan have gone and seen China and Moscow; they have toured, they have discussed the problems with great leaders of Russia and China. What is happening in Russia? In Russia all the industries are under the control of the State. What Bevan says is: "now inefficiency has set in. Russian people are now faced with the problem of diminishing returns. Therefore, how is Russia going to advance?" Therefore, Sir, let them think twice. Let them not simply shout. Let them calmly reflect on this. Our Prime Minister has said, "these principles laid down by Karl Marx are dogmas." Our Prime Minister is certainly a great thinker. As a society evolves in a social evolution, the principles also must evolve, whereas the communists are impatient and intolerant and they don't think carefully. How, when the society is evolving, developing and changing, the principles laid down by Karl Marx in the 16th or 18th century, are going to be applicable to the society in 20th or 21st century? These are the fundamental principles. I request the

hon. Member, on the other side, particularly the Leader of the Opposition to answer this question.

As regards Prohibition, I am exetremely glad that one of the Members from the other side Sri N. Venkatayya has given a constructive suggestion and I am grateful to him. I request the members to consider the constructive programme. My communist friends also may give such kind of constructive suggestions. But, their only criticism is destruction, destruction, destruction and no construction. Criticism must be constructive, criticism must be responsible. I really bow to them, if they give constructive suggestions. Please show me what they have done in India, particularly in Andhra Desa. What is their answer to handloom industry, except Sri Rajagopalachari's suggestion which is now corroborated by the Kanungo Report? They have not given any constructive suggestions. They have given only destructive criticisms on the floor of the House Let them remember that this kind of propaganda they are carrying is of no use They must be responsible men. They must give practical and constructive proposals to the Government. Another member says, "we can earn Rr 6·0 crores by scrapping Prohibition. Therefore we should not keep Prohibition." Sir, we should take advantage of the scheme of manufacture of sugar. Our country is a deficit country in sugar. We are getting sugar from Java and other countries. We can also save money and if this industry can be developed as village industry, we can employ one lakh of people. I request them to consider this proposition. But they don't do it. They want to carry on their propaganda. Why do they say that people must drink? The communist party has done it in Austria and Hungary They are telling people to drink more just as Britishers did in India. If you study the history of India and the history of Moguls, drink was never sold in public. I request my friends to read our Indian history written particulary by great thinkers who have written recent history also. It was only the Britishers who said that we should drink because we should not aspire for political freedom. My communist friends are now asking the people to drink because they want that every one must support them, if they drink they do not think of political rights; they will become tools in their hands; that is the *mala fidie* object. They want to capture the

electorate and they want everybody must become a slave, They want to start dictatorship in Andhra State. That is their *mala fide* political object and it is not with any good intentions Even in Russia there is Prohibition. I ask, 'why should Russia have Prohibition?'. If people should drink, why should Russia pass Prohibition law? Why should America pass Prohibition law? Therefore, every nation in the world, humanity itself, thinks that drink is bad.

The only thing is that we must implement it. If you say that it should be implemented well, I am one with you. Human nature being what it is, it takes some time for us to implement it. Therefore, Sir, on principle even Russia has admitted that drink is bad. They are taking advantage of the situation and expediency is their policy, they create disatisfaction; they create agitation so that the party in power may be pulled down; that is called expediency in politics. That is the object of communism, especially in India. It has no constructive programme. I once more challenge the communist party here, "what is the constructive programme that they have placed, before the Andhra State?" I will also put the other question, "what is the constructive programme that they have placed before India?" There is our constructive programme of Mahatma Gandhi as placed before the country in 1921. Even today, that is the constructive programme of the Congress, viz. Hindu-Muslim unity. Prohibition, untouchability and development of village industries. People are talking of unemployment. How many people are wearing Khadi or handloom cloth? They shed crocadile tears. You are wearing cloth manufactured in mills and sending your money to the capitalists. You are encouraging the capitalists. In the same way, the rich man alone becomes rich if Prohibition is scrapped. How are you going to help the poor. Therefore, I submit that all your propositions are misleading. They are not scientific in approach. The main problems that you are telling at the top of your voice are all dogmas and they are misleading. I say to the public of India through this House that these are not to be believed.

**Sri P. Pundarikakshacharyulu**:—Is it Mr. Speaker's proposition or any others proposition?

[5th November 1954

Sri K. Krishna Rao — అధ్యక్షా! ఈ సమస్య కేవల మునూ్న కల్లుత్రాగాలా? కల్లుత్రాగవనిలేదా? అనేటువంటి సమస్య కాదు. ఇది ఒక ethical problem కానేకాదు ఇది నిజమైన రాజకీయ problem. మనం కొన్ని, కొన్ని ఘటనలు కొన్ని కొన్ని ప్రాంతాలలో చూచుకొనేమాటవుంటే, యీ boot licking, యీ విధంగా "illicit distillation of drink". వల్ల సమాజం ఏమి అవుతుందో కొంచెము మనం చూచుకొంటే, యిది కేవలం ఒక ethical సమస్యకాదు, ఇదిఒక రాజకీయసమస్య అనేటువంటి విషయము తేలుతుంది. ఎందువలనంటే, దీనిని ఒక రాజకీయవిధానంగా మనం చూచుకోవాలి ఇది ఒకటి చాలా lucrative trade అవుతున్నది దీనిలో యెన్ని links వున్నాయో, అవిమాత్రం మనకూ, వారికీ తెలియటంలేదు ఇంకా ఒక్కొక్కచోట ఒక boot plugging పద్ధతి వాళ్ళు పెట్టుకుంటే, యిప్పుడు link ఒకటి వున్నను, అతని వెనుక యెంతోమంది రౌడీలు వున్నారు, యెంతోమంది bad characters వున్నారు. ఎన్ని arms వాళ్ళదగ్గర వున్నాయో?, యెన్ని కత్తులు, యెన్ని గొడ్డళ్ళు, యిటివంటివి వున్నాయో? మనం ఆ విషయం మాత్రం ఆలోచించటంలేదు. ఇది గవర్నమెంటు యొక్క అదుపు ఆజ్ఞలలో లేదు. ఇది రాజకీయపక్షాల అదుపుఆజ్ఞలలో లేదు. బహుశః, దీనిని support చేసేటటువంటివి groups యేమైనా వుంటే, యీవైపునమాత్రం లేవని చెప్పాలి ఎందువల్లనంటే, మన యీ శాసనసభ్యులలో నిజంగా ఒక కమిటీని యేర్పాటుచేసి వుండినట్లైతే, బహుశః truth బయటపడి వుండేదేమో! ఎందువల్లనంటే, యీ boot licking trade లో వున్నటువంటివాళ్ళకు, వాళ్లకు ధాటీగా వుండేటటువంటి ఆఫీసర్లకు, యెవరెవరికి యేయే సంబంధాలు వున్నాయో, అసలు నిజంగా మన అధికారవర్గంలోకూడా వారికీ, వీరికీ, యీ boot licking trade లో వున్నటువంటివాళ్ళకు యేవిధమైనటువంటి సంబంధాలు వున్నాయో, అటువంటివాటిని గూర్చి విచారణ చేయకుండా వుండేదానికే, దీనిని ఒక administrative problem గా చేసుకొనడానికే ఈ ప్రభుత్వం యత్నించుతోంది. దీనివల్ల రాజకీయాలలోనూ సమాజంలోనూ జరుగుతూ వుండేటటువంటి నీతిఅధఃపతనం అసలు యీ state life లోనేకాదు, అసలు యీ state

machine లో ఒక భాగంగావుండి, యీ boot licking trade లో ప్రభుత్వమే participate చేస్తోందంటే ఒకవిధంగా anarchy వస్తోంది.

ఇవ్వాళ యీతట్టున ఉన్నవారు కోరేదేమిటో మొట్టమొదట మనం ఆలోచించుకోవాలి. Law and order అనేది Deputy Chief minister గారి స్వంతసొత్తుకాదు Law and order అనేదికాని, discipline అనేదికాని, disciplined life అనేదికాని, అందరికీ కావాలి. సమాజంలో వున్నవారందరికీ కావాలి అందువల్ల యిప్పుడు వుండేటువంటిది కేవలం anarchy అని మనం అనుకోంటున్నాం. ఈ prohibition అనేటటువంటి దానిని మనం యీ విధంగా అనుకోంటున్నాము ఒక వుదాహరణ చెపుతున్నాను. ఒకసారి శ్రీ నాగిరెడ్డి గారు మద్రాసురాష్ట్రంలో వుండివున్నప్పుడు Prohibition Commissioner drunkard అని చెప్పారు. ఆయన చెప్పాడంటే, "ఆయన accidental గా వచ్చారా? plan ప్రకారం వచ్చారా?" అని అడుగు తున్నాను.

తరువాత మరొకవిషయం చూచుకోందాము. ఈ prohibition సమస్యమాటచూస్తే, యీ రాయలసీమ ప్రాంతాలలోనే యెక్కువగా prohibition violate చేస్తున్నారనిచెప్పి, యీ boot licking వుందని చెప్పి, శ్రీ ఒమండూరి రామస్వామిరెడ్డియార్ మంత్రివర్గంలో ఇక్కడ special armed police camps కూడా పెట్టారు ఎందుకంటె, సామాన్యమైన police యిందులో deal చేయలేదని అన్నారు ఇది రాయలసీమలోనే యెక్కువగా అవుతోందనేమాట చూచుకొని వుంటే, మరొకవిషయం తెలుస్తుంది. యిక్కడేవుంది. అందువల్లనే యిటీవల నేను కొన్నికొన్ని చూస్తూవుంటే temple properties యెక్కడ best గా alieniate చేశారంటే, యీ రాయలసీమ జిల్లాలోనే, ఎందుకంటె, ఒక abject, nacked landlordism and oppression యిక్కడవున్నది. Prohibition ను వ్యతిరేకించాలని చెప్పేటటువంటి వారిలో మన ఉపముఖ్యమంత్రిగారు కూడా వున్నారు. ఆయనకూడా ఒక Rayalaseema representative యే. అసలు యీ విషయం బయటపెట్టకుండా వుండడానికి, దీనిలోతుపాతులు తెలుసుకోకుండా వుండడానికే బహూశః legislators లేనటువంటి committee ని [illegible] ? ఇదిలేమిటో ఒక administrative problem అనేటటువంటి

విధంగా దీనియొక్క problem ను divert చేయడానికి యివ్వాళ రామమూర్తి అనేటటువంటి వాళ్ళయొక్క కమిటీనివేశారా ? అనేది నాకుకూడా అనిపిస్తోంది. Towns లో, outskirts లో, ప్రత్యేకంగా కొన్ని extentions లో యెంతోమంది మధ్యతరగతివాళ్లు బ్రతకడానికి వీలుగా యివ్వాళ armed దొంగతనాలు జాస్తీ అయిపోయాయి. ఈ దొంగతనాలు యింతజాస్తీ అయిపోయాయంటే, యిది దానికి ఒక armed gang వున్నదని తెలియపరుస్తుంది ఈ armed gang యీ boot-legging gang ఒకటే అనిచెప్పి తెలుస్తోంది

ఇటీవల రాజమండ్రిలో ఒకవిషయం జరిగింది ఒక మనిషియింట్లో illicit distillation చేస్తూన్నట్లు పోలీసులకు ఎవరో చెప్పారు వారిని చంపించేశారు కూడాను. దానిని గురించి విశాలాంధ్రలో కూడా వచ్చింది. ఇవన్నీ కొన్ని కొన్ని బయటపడుతున్నాయి మేము చూచాము. కొన్ని కొన్నిచోట్ల యీవిధంగా జరుగుతున్నాయి. ఇది మనయొక్క సాంఘిక జీవితానికేముప్పు తెస్తున్నదనే విషయం మాత్రం గుర్తించాలి ఈ anarchy తోటి legislature కు సంబంధం వుంటుందా ? యేమీలేదా ? అంటే, దీనివల్ల legislature కు యేమీ లేకుండా చేసేటటువంటి పరిస్థితికి drive చేస్తున్నారని చెప్పి నేను చెబుతున్నాను. మరొకవిషయం తెలుసుకోండి. ఇవ్వాళ, యీ boot legging గురించి Ramamurthi Committee report లోనే చెప్పారు. ఈ boot legging liquor యివ్వేళ municipal elections లో ఒక part play చేస్తున్నది. నేను చెప్పేది అసలు యీ boot legging liquor రేపటిదినం legislators elections లో కూడా ఒక part play చేయకూడదనేటటువంటిది మాత్రం కలదా ? కాని ఈ విధమైనటువంటి కమిటీలువేశారు యింతకు ముందు. అమెరికాలోకూడా ప్రభుత్వం కొన్ని కమిటీలువేశారు. వాటి ఫలితంగా రిపబ్లిక్ పార్టీకి అక్కడవుండేటటువంటి boot licking trade లోనివారు ఇతర anti social traders కు వుండే సంబంధాలనుమనము తెలుసుకున్నాము. ఇన్నాళ్లు ఇక్కడ తెలుసుకోడానికి అవకాశంలేకుండాపోయింది. ఒక legislature కమిటీలో ప్రతిదేశములో లెజిస్లేచరుకు ఒక function వుంది. ఏమిటిఅంటే ఏడీపార్టుమెంటుగురించి ఎప్పటికైనా పరిశీలించడానికి స్వతస్సిద్ధమైన హక్కుఒకటి వుంది. కాని ఇక్కడమాత్రము ఏమిటంటే ఈ ప్రోహిబిషనువిషయంలో బహుశః

మీరు ఆ హక్కు denish చేసినారు అది కేవలం బురా క్రెటిక్ విషయముగా, official విషయముగా చేసుకోవాలని చెప్పి రామ మూర్తిగారిని, మిగిలినవాళ్ళను వేశారు కాని వీళ్లు మమ్మలనందరిని వేయడానికి వెరిశారు. రెండవది privileges of the assembly అనేటటు వంటిది ఎందుకు ఉన్నది అంటే శాసనసభయొక్క హక్కులను కాపాడడానికి శాసనసభయొక్క నిర్ణయాన్ని ధిక్కరించటం, శాసనసభను అగౌరవపరచటము, ఇది అంతాకూడా ఈవేళ కొత్తవిషయము గానేకాదు. 2½ సం॥ల నుంచికూడా మేముచూస్తున్నదే ఏమిటిఅంటె శాసనసభ ఒకనిర్ణయిము చేసింది అంటే దానిని చక్కగా పరిపాలనచేయాలనిగాని, లేదాఅంటే మేముఇచ్చినప్రశ్నలకు ఖచ్చితంగా జవాబుఇవ్వాలనిగాని, మా ప్రశ్నలకు గౌరవమివ్వాలనేది ఏమీలేకుండా వున్నది. ఈవిధంగా మాకుమేము ప్రెస్సుచేయలేకుండ legislature యొక్క function మొత్తముమీద సరిగా జరగడము లేకుండా వున్నది. ఏమిటంటే సత్యమూర్తిగారి హయాామునుంచి చూసుకుంటే అంతా alegitive appossed policy మీరు చెప్పినటువంటి విద్యయే అంతే కాని ఇవ్వాళ కొత్తది రాలేదు. ఈవేళ లెజిస్లేచరును మనము పాజిటివుగా వుపయోగించుకోవాలి ఈవేళ ఏమిటంటే లెజిస్లేచరువల్ల ఈ తట్టువాళ్ళుకూడా కొంతమంది యడ్మినిస్ట్రేటర్లుగా తయారు చేయడానికి తర్ఫీదుఇచ్చేటటువంటి గ్రౌండ్సు అన్నవిధంగా మీరు చెప్పాలి. నేనుచెబితే ఆలిబరల్సుతోనే పోయింది. ఆవిధమైనటువంటి సంప్రదాయాలను కొంచెము మేము చక్కపరచాలని నేను ప్రయ త్నిస్తున్నాను.

అసలులెజిస్లేచరు అంటే సాధ్యమైనంత మట్టుకు dominating గా గవర్నమెంటు business ను dominate చేయడము జరుగుతుంది. అందువల్ల ఈవేళ legislatrue యొక్క నిర్ణయాన్ని కాలదన్ను తున్నారంటే ఇదిమొదటిసారిగాదు చాలా రోజులనుంచి జరుగుతోంది. ఈ విధంగా ప్రభుత్వము వెళ్ళేటటువంటి swift పద్ధతిని మాత్రము వ్యతిరేకించాలని చెబుతున్నాను. అందువల్ల ఈనాడు వాళ్ళు ఇటువంటి ప్రభుత్వము చేస్తున్నదంటే అయిసులేడెడ్ ఇన్‌స్టెన్సుగా నేనుదానిని చెప్పనే చెప్పాను. ఇదిలేకుండా ఇంకో విషయము ఏమిటంటే ఈ ప్రొహిబిషను break చేస్తున్నారంటే ఇది నాకు ఎక్కడకనిపించదు.

Government departments తీసుకుంటే ఎక్కడ చూసినాసరే అది ఏమిటో అంతా leave it to the local officials అన్నటువంటి విధంగా పూర్వకాలం ఇంగ్లీషువాళ్ళు ప్రారంభించారు అందువల్ల మనచట్టాలు, నిర్ణయాలు, ప్రభుత్వఅధికారంలో ఈ విధంగాచేయడం జరుగుతుంది అటువంటివిధంగా పరిపాలనచేసే పాటవం మనకు వుండాలి అటువంటి strength లేనప్పుడు ప్రభుత్వంకూడా లేనట్లు కనపడుతుంది. అందువల్ల ఈ విశ్వాసరాహిత్య తీర్మానమును బలపరచవలసిన పరిస్థితి ఏర్పడింది.

కనీసము law and order విషయంలో social security అయినా ఉంటుందా అంటే అదీలేదు. మాకు social security లో ఉన్నది చీకటి. మరి ఏమనుకున్నారు under ground life అంటే. అమెరికను కమిటీలుచేసిన investgation కనుక మనము చూసినట్లయితే బహుశ చాలావిషయాలు బయటపడుతాయి అవి బయటపడాలనేటటు వంటిదే నాయొక్క అభిప్రాయము, దీనిలో vested interests కూర్చున్నాయి. అందుకనే మనము యివన్నీ చూచుకోవాలి లేకపోతే ఇంత సామాన్యమైనటువంటి విషయములో ప్రభుత్వము intervene అయి ఒకచట్టముచేసి ఆ విధమైనటువంటి Popular support లేకుండా మేము enforce చేస్తామంటే అది ఏ దేశములోకూడా జరుగలేదు. Popular support లేకుండా ఎట్లాచేస్తారో నాకు అర్థముకాకుండా వుంది. కాబట్టి ఈవిశ్వాసరాహిత్య తీర్మానాన్ని మేము అంతా బలపరుస్తున్నాము.

Sri K. Varadachari.— అధ్యక్షా! ఈసమయంలో మనస్సుకు కొంచెము ఆహ్లాదంగా వుంది. ఈ విశ్వాసరాహిత్య తీర్మానముపై జరుగుతుండేచర్చ నిన్నటి తెల్లవారి మొదలు ఈ మధ్యాహ్నమువరకు చూస్తున్నాము. దేహాము వణికి పోయింది. ఎందుకుఅంటే debate level ఇటువంటి సందర్భంలో ఏవిధంగా ఉండవలయునో మనకు ఇంకా ట్రెయినింగు కాలేదు. నిన్న కృష్ణారావు గారి వుపన్యాసము చాలా ప్రశంసనీయంగా వున్నది. వారు హైలెవల్ లో మాట్లాడారు. వారి అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తే ఏకీభవించ వచ్చు, లేకపోతే పోవచ్చు. నిండ first class గా

మాట్లాడారు వారిని అభినందించక తప్పదు. ఆరంభంలోనే కల్లుత్రాగిస్తే డబ్బువస్తుంది. ఆ డబ్బుతో నందికొండప్రాజెక్టు, భాక్రానంగాల్ ప్రాజెక్టు, ఇంకా ఏమైనా చేస్తాం అన్నారు కల్లుపోయి, వళ్ళు తెస్తాము అన్నమాటగాఉంది మొన్న నాగిరెడ్డిగారు మాట్లాడింది వాస్తవమే నిన్న హైలెవల్ కెనాలు ఎందుకువద్దన్నాను అంటే పెద్దప్రాజెక్టులు నందికొండ ప్రాజెక్టుమాదిరిగా జరుగుతూవుంటే అది లేకుండా చిన్నచిన్నదానికి ఎందుకు చేయాలి అన్నారు దానికి డబ్బుకావాలిఅంటే ఈ మద్యపానము తీసివేసి డబ్బు సంపాదించి పెద్ద పెద్దప్రాజెక్టులు చేయాలనివున్న వుద్దేశ్యమునంతా వివరంగా, పట్టుదలగా మాట్లాడారు. సంతోషము. అంతా అర్థమైనట్టు కల్లు మొదటత్రాగి, అవతల నీళ్లుత్రాగరా నాయనా అనే సూత్రముతప్ప ఇంకేమీ కనపడ్డములేదు. అది అమృతంగా వుండేనిళ్ళు మొదట కల్లుత్రాగి దానినిత్రాగితే మంచి ఫస్టుక్లాసుగావుంటుంది. ఈదేశంలో పుట్టి పెరిగి నటువంటి బిడ్డలకు దీనిమీద ఎంతో వ్యామోహము కలగడానికి కారణముయేమో నాకు తెలియదు.

మనము ఈదేశములో పుట్టిన బిడ్డలము. దీనిమీద ఇంత వ్యామోహము కల్గడానికి కారణము ఏమిటో తెలియదు. ఎక్కడైనా కల్లుతాగినారంటే, ఎక్కడచూసినా త్రాగుతున్నారంటూరుగాని తాగేవారిని పట్టించాలి అనేమాట రానంటూఉన్నదే. త్రాగుడు అనేది పంచమహాపాతకాలలో ఒకటి క్రింద ఈ దేశములో ప్రజలందరు అంటున్నారు. మీకు పురాణములమీద నమ్మకము లేదనవచ్చును. The devil quotes the scuptures అనే సిద్ధాంతములు మీవి. మనవారు త్రాగకూడదన్నారు. మనపూర్వులు త్రాగడము, మంచిదికాదన్నారు. గవర్నమెంటుమీద ఆరోపణలు చెయ్యడము, పరిపాలన చేసేదానికి యోగ్యతలేదు కాబట్టి కల్లుత్రాగ నివ్వండి అని చెప్పడం మీ విధానముగాఉంది. భోజరాజు ఒకనాడు ఒక సన్యాసి ఇంతింత చేపలు 4 తీసుకొనిపోతూఉంటే ఆశ్చర్యపోయి, 'ఏమయ్యా సన్యాసిగాఉండి చేపలు తీసుకొని వెళుతున్నావు అంటే,' ఆసన్యాసి ఇది ఏమిటి మద్యం లేనప్పుడు అన్నాడట. త్రాగుడు పంచ మహాపాతకాలలో ఒకపాతకం అని చెప్పవలెను. ఈ దినము ఆ పార్టీలో యువకులు అందరూకూడా ముద్దుబిడ్డలుబాగా ఉన్నారు. మీ శక్తి

Sri K. Varadachari] [5th November 1954

సాహసాలుచూస్తే మిమ్ముల్ని ఆలింగనం చేసుకోవాలని నాకు ఆశగా ఉంది. ఇట్లుండువారికి ఈ దుర్బుద్ధి కల్గించంటే ఏమిటి అని అనుకోన వలెనో చెప్పండి దేనికిగాను కల్లుకావలెనని అంటున్నారో నాకు అర్థం కావడంలేదు సత్యాగ్రహము చేయమని అంటున్నారు. అది తప్పువేరు. అంత పుణ్యనామము ఎందుకు? దీనిని దురాగ్రహ మన వలెను. అమాయకులను జైళ్లకు పంపుతున్నారు.

మమ్ముల్ని తీసివేయడం మీవల్ల అవుతుందా? లేనిపోనిది ఎందుకు ఈ అవస్థ? మూడురోజులుగా అరిస్తిరి ఇది అయిదవ దినము. ఏమిచేసినారు? తిట్టినారు, కొట్ట వచ్చినారు. మేమంతా peaceful non-violent people. ఏమిభయపడలేదు. ఈ తీర్మానము, ఇదే విషయము మీద అయిదురోజులుగా మాట్లాడుతున్నాం. సారాంశం తేలేటట్లు లేదు నాకు squint eye రెండి దృష్టి ఎప్పుడూ ఒకవైపే ఉంటుంది. ఇదికేవలం అల్పమైన సబ్జక్టు. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అని ఊరికే అంటారు. ప్రజాసామాన్యం ఎక్కడచూసినా కల్లుకావలెనని అంటున్నారా? అని అడుగుతున్నాను.

అది ప్రజల ఇష్టంకాదు. ఎక్కడ census ఎత్తికొన్నారు. ఎంత మంది కావలెనని అంటున్నారు? ఎంతమంది వద్దంటున్నారు? ఏమైనా తెలుసునా? మనకు boot leggers ఉన్నారు అన్నారు. పీనలుకోడు కూనీచేస్తే నేరంఅన్నారు. ఉరిశిక్ష వేస్తాము అని వ్రాసి చెప్పారు. ఈ కర్నూలులో క్రిమినలు వర్కుతప్ప వేరేమీ లేదన్నారు ఒక లాయరుగారు. మన ధర్మసూత్రాల దగ్గరనుంచి ఉంది ఈ పీనలుకోడ్డు. దినము శిక్షలు పెరుగుతునే ఉన్నవి. క్రిమినలుకోర్టులు నిండే ఉన్నవి.

మీకు ఏదైనా ప్రిన్సిపలు ఉంటే, moral background ఉంటే మీరు ప్రొహిబిషను సరిగా పాలన చెయ్యలేదు, మీరు పొండి, మేము రాజ్యంచేస్తాము అని చెప్పండి. ముందుకు రండి. ఈ దినమే రాజీనామా ఇస్తాము. నిజముగా మీరు ఒప్పుకుంటాం అని చెబితే సంతోషమే.

Sri Pillalamarri Venkateswarlu — On a point of order, సాధారణముగా ఒక సభ్యుడు ఒకతడవుకంటె ఎక్కువసార్లు మాట్లాడ కూడదు అని rules లో ఉంది మీాఇష్టంఉంటే మాట్లాడవచ్చును.

Sri K Varadachari — వెంకటేశ్వర్లుగారు మరచిపోయినారు, ఎక్కడైనా స్పీకరు మాట్లాడుతూఉంటే కూర్చోవలెనని.

కాబట్టి మిమ్ములను వేడుకొనేది ఏమిటంటే ప్రొహిబిషను సరిగా పని చెయ్యలేదంటే మావల్ల అవుతుందని చెప్పండి మీాలో యోధానయోధులు, ప్రజ్ఞకలవారు ఉన్నారు. కార్యసాధన తెలియదు. మీాకు ఆశయంలేదు. ఉంటే మీాకు వదలిపెడతాము. సంఘం అభివృద్ధికావలెను. మీారు స్వీకరిస్తామంటే మా అభ్యంతరం లేదు కల్లు అంగళ్లు పెట్టమంటున్నారు ఇప్పుడు ప్రజలు మిమ్ములను అసహ్యం చేసుకుంటారు. నిజముగా ఇది political tecknique కాదు. అవివేకమని నా opinion.

ఈ అవిశ్వాస తీర్మానాన్ని మనం ప్రవేశపెడుతున్నాము. ఫలితం ఏమిటి? మీారూ, మేమూ ఇద్దరం కలసి ఇంటికిపోయే సమా చారం తప్ప ఇంక ఏదైనా వుంటే చెప్పండి. మాకృష్ణమూర్తి ఇదే మాట వేరొక విధంగా అంటే మీాకు కోపంవచ్చింది. 'విశాలాంధ్ర'లో వాడు చెడ్డవాడు అని వ్రాసినారు. నిండామంచిది. మీారందరు ఒకే విధమైన కంఠశోషగా ఈ చిన్న సమాచారం పెట్టుకుని వత్తిడిచేయడం, కాలహరణం చేయడం చాలాకష్టంగా వుంది. ఇంక నేను విరమించు కొంటున్నాను.

Sri C. V. K. Rao :— అధ్యక్షా, ఈనాడు మనం చర్చించ వలసిన విషయం రాజకీయ విషయం. ప్రస్తుత మంత్రివర్గం వుండాలా, వుండకూడదా అనేటటువంటివిషయం కనుక ఇది రాజకీయ విషయం. ఈ సందర్భంలో ఒకటి ఉదాహరణగా ప్రతిపక్షం తీసుకోడం జరిగింది. ముఖ్యంగా ఒకసమస్యపై ప్రభుత్వం ఒకసంఘాన్ని ఏర్పరచి ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన prohibition సమస్యపై ఒకనివేదిక తయారు చేయించి, ఆసూత్రాలు ఈసభ ఆమోదించాలా, లేదా అనేది ఆలోచనకు వచ్చినపుడు రామమూర్తికమిటీ సూచించిన సూత్రాలు ఆమోదించాలని అందరూ division లేకుండా కోరినపుడు ఆ తీర్మానాన్ని మంత్రివర్గం

అమలుపెట్టకుండా పోయింది. ఈమంత్రివర్గం ఆతీర్మానాన్ని అమలుచేయక పోడంవల్ల అగమ్యగోచరమైన పరిస్థితి ఏర్పడింది. ఇందులో పార్టీ రాజకీయాలు వచ్చిపడినాయి. ఇది ముఖ్యంగా రాజకీయసమస్య అయిపోయింది.

ఈ శాసనసభకు బాధ్యత వహించవలసిన ఈ మంత్రివర్గం శాసనసభనిర్ణయాలను ధిక్కరించడానికి పూనుకొన్నదంటే ఎవరికి ఈ మంత్రివర్గం బాధ్యతవహిస్తుంది? బైట ప్రత్యేకంగావున్న పార్టీకి బాధ్యతవహించి ఈ శాసనసభలో వివిధసభ్యులయొక్క హక్కులను మంటకల్పడానికి పూనుకున్నదిగనుక ఇందులోవున్న ప్రజాస్వామికం ఒక రాజకీయపార్టీయొక్క చేతుల్లో వున్నవిషయం అయిపోయింది బైట ఒకనిర్ణయం జరిగింది బయట ఒక రాజకీయపార్టీ ఒక నిర్ణయాన్ని చేసింది దాన్ని అమలుపెట్టడానికి వీలులేదు. అమలుపెడ్తే రాజీనామాయివ్వాలి. ఈ మంత్రివర్గం ఆ రాజకీయపార్టీయొక్క చెప్పుచేతల్లో వుండేటట్లయితే రాజీనామా ఇవ్వాలని కోరాము. రెండు మార్గాలే మంత్రివర్గానికి ఉన్నాయి. ఒకటి ఈ శాసనసభను గుర్తించాలి లేదా, బయట వేరొకరిక్రింద మేమువున్నాం అనుకుంటే వారిమాటనైనా గుర్తించాలి. వారిమాట గుర్తించేటట్లయితే తక్షణం బాధ్యతవదలి తప్పుకోవాలి. ఇదేమీ అగౌరవపరచడంకాదు. 'మేము దీన్ని అమలుచేయలేము, మరొకరు అమలుచేయాలి' అని కోరండి. ఈ మంత్రివర్గం ఎప్పుడైతే ఈ విధానాలను అవలంభించలేదో శాసనసభముందుకువచ్చి దీన్ని అమలుచేయము; దీన్ని తిరస్కరించదలచుకున్నాం అని చెప్పివుండాలి. ఈ విధంగా చేయకుండగా ఒక గందరగోళ పరిస్థితిని మంత్రివర్గం దేశంలో తీసుకువస్తే, అదేవిధంగా సంకుచిత దృక్పథంతో బైటవుండేపార్టీకి బాధ్యతవహించే నాయకత్వం వల్ల దేశానికి గందరగోళపరిస్థితి వచ్చింది. మీరు తగరు, మేము తగుతాం అనేవాదంతో ఈ సంకుచిత తత్వం వచ్చింది. నేను ఒక శాసనసభ్యుణ్ణయినప్పుడు శాసనసభకు బాధ్యతవహించాలి. Treasury Benches శాసనసభకు బాధ్యులైవుండాలి. దేశంలో ప్రజాస్వామిక సూత్రాలపై, ఆర్థికసమస్యలపై, నిరుద్యోగ సమస్యలపై కలుష పూరితమైన రాజకీయ జీవితాన్నిమార్చి సరియైన వాతావరణాన్నిఏర్పరచాలి. నిజంగా దానికిమేము అంగీకరిస్తాం. నాతో బాటే ఆలోచించే అనేకమంది,

ఏపార్టీకి చెందినవారైనా అంగీకరిస్తారు. నిజంగా చేయవలసింది 'మీరు తగరు, మేముతగుతాం, అందుచేత మేము అధికారానికి వస్తాము' అని స్పష్టంగా చెప్పవలసింది అన్నమాట. అంటే ఈ ఎసెంబ్లీలో ప్రతిపక్షానికి 71 సీట్లువుండాలి అన్నమాట కాంగ్రెసు వారు అంతా చేరిస్తే 50 అనుకుంటాను ఇంకొకటివుంది కాంగ్రెసు పదవులరీత్యా మొత్తం భారతదేశంలోని అధికారాన్ని గుత్తకు తీసుకున్నది. ఈ విషయం ప్రతిపక్షంలో వున్నవారెవరు మరచిపోకూడదు. సంఖ్యా రూపంలో వారు తక్కువగా వచ్చారు కనుక 42, 47 మందివున్న మేము అధికారానికి తయారు అవుతాంఅంటే, నిజంగా అది రాజకీయాలను రభసచేయడమే అవుతుంది కాని వాస్తవిక పరిస్థితులను ప్రజలముందు పెట్టడంఅవదు. ఏ బలం ఆధారంగా చేసుకుని మీరుఅధికారంలోవుండడానికివీలులేదని చెప్పడానికి సాహసిస్తున్నారు. మేమువస్తాము, మేమువస్తాము. అని చెబుతున్నారు. దేశంలోవున్న అన్నితరగతులకు, అశేషప్రజానీకానికి కావలసిందిచూసి ప్రజల sanction పుచ్చుకుని చేయాలికాని శాసనసభలో ఒకమాట, బైటవేరొక మాట, పత్రికల్లో వేరొకమాట మాట్లాడినందువల్ల లాభంలేదు. ఆవిధంగా చేయకపోవడం ఈ మంత్రివర్గాన్ని బలపరచడమే అవుతుంది తప్ప మరేమీకాదు. ఈ విషయాన్ని స్పష్టంగా ముందు అర్థం చేసుకోవాలి.

Mr. Speaker:—There may be differences between you and some others.

Sri C. V. K. Rao :— It is an issue in this House. This House cannot be put to rediculе and nobody can make any member to be played a tool into that position. I want to explain that fact here.

Mr. Speaker:— I want to know whether the hon. Member is supporting the resolution or opposing it.

Sri C. V. K. Rao:— I am definitely supporting the proposition that the Ministry should go and somebody else must occupy that place and deliver the goods. That is the proposition.

Mr. Speaker: — The hon. Member should not deviate from the path and begin criticising those who have given the motion.

Sri C. V. K. Rao — నేను criticise చేయడంలేదండి. ఇది ఒక test గా యిక్కడ పెట్టడం జరిగింది. రెండు గ్రూపుల పదవుల పోరాటవిషయంలో ప్రతిపక్షం బాధ్యత వహించవలసివుంది. ప్రతిపక్షం యొక్క బాధ్యత ప్రజలందరును సమీకరించి శాసనసభలో నున్నటువంటి ప్రతిపక్షాన్ని బలవత్తరమైన ప్రతిపక్షంగాచేసి సంస్కారాలను కూడా సాధించలేని పక్షంలో నాగిరెడ్డి, హనుమంతరావు గ్రూపులను సమర్థించడమా అన్న సమస్య మనలను ఎదుర్కొంటుంది. అందుచేత మనం ముందుకు పోతున్నామా, వెనుకకు పోతున్నామా అని ప్రశ్న వేసుకున్నట్లయితే ప్రతిపక్షం మనలను వెనుకకు తీసుకుపోతున్నదని బోధపడుతుంది. ఇదిపనికిరాదని చెబుతున్నాను. మనని యోజకవర్గముల లోని ప్రజలకు యిక్కట్లను, యిబ్బందులను స్పష్టంగా తెలియజేశాము. ముఖ్యంగా రామమూర్తి కమిటీ రిపోర్టులో యిచ్చినటువంటి సిఫార్సులు స్పష్టంగా యీ విషయాన్ని రుజువుచేస్తున్నది ప్రభుత్వం అవలంబించినటువంటి ప్రొహిబిషను పాలసీ పరిపాలనా విధానాన్ని అరాజకానికి తీసుకుపోతున్నదని తెలుస్తున్నది. Ramamurthy కమిటీ రిపోర్టులో 'Results of prohibition in relation to individual society and State' అనే chapter లో స్పష్టంగా వారు ఈ విషయం వివరించారు. ఏ విధంగా ప్రొహిబిషను పాలసీ వ్యక్తికి, సంఘానికి, ప్రభుత్వానికి హానికరంగా వుందో చెప్పారు.

"While drinking was formerly confined to the lower classes in villages and urban areas, the drink habit has now extended into the lower middle classes. Classes of people which did not previously drink have also taken to drink, including even Brahmins and Kshatriyas."

Drink evil అనేది పోలేదు సరికదా ఇంకా ఎక్కువ అయింది. యీ పరిపాలనా విధానంలో,

"In the result, prohibition has practically ceased to prohibit."

"With a major line of corruption in the Co-operative Department, all evidence shows that regular bribes were received by the enforcement staff whether of the Prohibition or police Departments at the rate of so much per tapper per week or month. The persons prosecuted are only a fraction

of the real offenders and their cases are put up for the purpose of statistics. We have no hesitation in stating that administration in these three departments has lamentably broken down."

ముఖ్యమైన department లలో administration పూర్తిగా చెడిందని verdict యిచ్చింది.

"The sight of prohibition law and rules being openly and widely disobeyed tends naturally to lower the respect of the public for law in general."

అనేటటువంటి verdict యిచ్చింది. తరువాత corruption విషయంలో :

"Some have admited that no measures for improved enforcement will be capable of tackling the situation as it has developed in the absence of public opinion in favour of prohibition and that the result of more severe measures will be only to harass the poor tools while the rich men behind escape."

వాంచూగారి రిపోర్టులో యీ విధంగా అన్నారు:

"I would therefore recommend for the serious consideration of the leaders of the new State the necessity of giving up Prohibition if their State is to avoid bankruptcy from the very beginning."

ఈవిధంగా స్పష్టంగా ప్రభుత్వం నియమించినటువంటి కమిటీ verdict యిచ్చినతరువాత యీ ప్రభుత్వం బయటనుంచి రాజకీయ పార్టీల పాచికలకులోనై శాసనసభ్యులను ధిక్కరిస్తున్నది. అదే game ని opposition లో వున్నటువంటి కొంతమంది play చేయడంవల్ల ప్రభుత్వాన్ని బలవంతం చేసినవారు అవుతున్నారు. అందుకోసం దీనినుంచి బయటపడాలంటే ఒక బలిష్టమయిన ప్రతిపక్షమును ఏర్పాటు చేసుకుని ప్రభుత్వంపైతగిన ఒత్తిడి తీసుకొనివచ్చిన్యాయమైన కార్యాలు చేయించడంద్వారా ప్రజలకు సరైనమార్గం చూపడానికి పూనుకోవాలి. అందుచేతనే మేము యీనాడు యీ ప్రభుత్వంపైన అవిశ్వాసాన్ని ప్రకటించ దలచుకున్నాను.

Sri Vavilala Gopala Krishnaiah] [5th November 1954

Sri Vavilala Gopalakrishnaiah :—అధ్యక్షా ! ప్రొహిబిషను పనికిరాదని ఎవరూకూడా హృదయపూర్వకంగా చెప్పలేరు. అయితే త్రాగుడు నివారించడంకోసం జైలుకువెళ్లి దెబ్బలుతిని చావుబ్రతుకుల మధ్యలోనున్న యిటకాల రామశాస్త్రినంటి మిత్రులనుగాని, 30, 31, 32 సంవత్సరాలలో జరిగిన సంఘటనలుగాని మరువలేము అయితే యివ్వాల్టిరోజున మనం అచ్చంగా నీతివిధానం ఆలోచిస్తున్నామా లేక రాజకీయ విధానంగురించి ఆలోచిస్తున్నామా అని చూస్తే నిజంగా రాజకీయ విధానంమీదనే ఆలోచిస్తున్నాం. పాపం వరదాచారిగారు మాట్లాడుతూ opposition వారు యీ prohibition issue ను expediency క్రింద తీసుకున్నారన్నారు నాకు విశ్వనాథంగారిమీద complaint లేదు ఎందువల్లనంటే వారు, నేను reconsider చేయాలని యిదివరకు అనుకున్నాము అప్పుడు K L P వారు Hamlet అవస్థలో పడి చేయడమా, చేయకపోవడమా అన్న సందిగ్ధావస్థలో పడ్డారు. అప్పుడు వారికి కావలసింది prohibition వుంచాలా, మానాలా అన్నదికాదు.

రాజగోపాలాచారిగారి మంత్రివర్గం పడకుండా చూడటమే వారియొక్క expediency Prohibition ఎట్లాపోయినా పరవాలేదు వాళ్ళకు. ఈ ప్రభుత్వంపోతే వాళ్ళవుద్దేశం నెరవేరడానికి వీలుంటుంది. ఇంతవరకు కాంగ్రెసుసభ్యులు దీనిని విని చంకలు ఎగురవేస్తారు. కాని కాంగ్రెసువారికికూడా అనుమానం వచ్చింది. ప్రొహిబిషను మీద విశ్వాసం వున్నదా లేదా అని. ప్రగడకోటయ్య, సుబ్బారెడ్డిగార్లలాంటి కాన్షన్సుకీపర్సుకూడా వాల్టేరుసమావేశంలో division కు ఎందుకు press చేయలేదని అడుగుతున్నాను. ఎందుకు press చేయలేదంటే మంత్రివర్గం పడిపోతుందేమోనన్న భయంచేత విశ్వనాథంగారిగ్రూపు వోటుచేస్తుందనుకున్నాంకాని రహస్యం బయట పడుతుందేమోనని ఏకగ్రీవంగా అందరూ ఆమోదించారు. అందువల్ల యీరోజు నైతిక standards ఎవ్వరూ చూడడంలేదు. కావలసిందల్లా expediency యే. Capital issue మీదగాని, departments issue మీదగాని యింతవరకు expediency యే ఆలోచించారుగాని నైతికంగా ఆలోచించలేదు. ఈ political set up లో వేరే గత్యంతరంలేదు. పుస్తకాలు, రిపోర్టులు చూచి లాభంలేదు. ఎందువల్లనంటే చాలామంది కాంగ్రెసుసభ్యులే

ప్రొహిబిషనుకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఈ సమస్యగురించి ప్రజల్ని అడుగుతే సరైన జవాబుచెబుతారు. మీరెవరు, నేనెవరు జవాబు చెప్పడానికి. తరువాత గవర్నరుపరిపాలన వస్తుందని బెదిరిస్తున్నారు. గవర్నరుపరిపాలన రాకుండావుండాలని ఎప్పుడూ నాకోరిక. కాని విధి లేని వైధవ్యంవస్తే ఏమిచేస్తాం Democracy పద్ధతులమీద తమకు నమ్మకంవుందా, తెచ్చితెచ్చి యీ చవకబారు కల్లుతీర్మానం తెచ్చారేం అన్నారు. ప్రజాస్వామికంమీద మీకు విశ్వాసంలేదా అన్నారు. కాని నేను అడుగుతున్నదేమిటంటే మీహృదయాల మీద మీకు విశ్వాసం వున్నదాఅని.

మరోపక్షము ఏదైనా ప్రభుత్వంలోనికి రానివ్వండి. అయితే అది మా కిష్టములేదని అంటారేమో. కాని మాకు మీరుండడం ఇష్టంలేదు. మీరున్నారని అవతలవారు రానక్కరలేదా! అంటే ప్రజాస్వామికంలో కూడ ఇష్టంలేదన్నమాట. అయితే ఇప్పుడు ఇక్కడవచ్చినచిక్కు ఏమిటంటే 'మహానుభావా! ఉండండి ఈవిశ్వాసరాహిత్యతీర్మానం కల్లుగీతగురించి పెట్టారే, ఇంకొకదానిమీద పెడితే బాగుండేదే' అని అంటున్నారు. అయితే నేను ఒకవిషయము మనవిచేస్తున్నాను. తక్కిన విషయాలపైన తీర్మానాలగురించి మీరు ఆలోచనైనా చేస్తున్నారు. అది తప్పో, ఒప్పో వదలిపెట్టండి. బంజరుభూములు ఇస్తామంటున్నారు. ఆ విష యములో oppose చేయలేదు. కాని ఈ విషయంలో తీర్మానం pass అయింది. దానికి వోటుచేశారు. కాని ఆ మరుసటి దినంనుండే దాన్ని oppose చేస్తామని అంటున్నారు. కనుక మీ strength ఏదో చూసు కోండి. నిన్ననే ఒక మిత్రుడన్నాడు, "మీ కొక్కప్పుడు మామీద విశ్వాసమున్నదనా ఇది, ఈ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని పెడితే మా కేమివస్తుంద"ని. కాని మీకు నిజముగా విశ్వాసమున్నదో లేదో మీ హృదయాలనడిగి తేల్చుకోండి అని చెప్పుచున్నాను. మనం ఇప్పుడు political set up లో ఉన్నాము. Moral basis మీద లేము. లేకపోయి వట్లైతే మొన్న ఈ తీర్మానంచేసి దానిని అమలుపరచడాని కొప్పుకొని మళ్ళీ ఆ రోజునుంచి జనాన్ని సరిచేసుకొని, ఈవేళ దాన్ని కాదంటున్నారు. ఇది ఏవిధంగా ఉన్నదంటే, మీబలహీనతవల్ల మేము బతుకుతున్నాము, మా బలహీనతవల్ల మీరు బ్రతుకుతున్నారు. అది [illegible] ప్రజలమీద ఆధారపడి ఇద్దరు బ్రతకడంలేదు. ఆ పరిస్థితి రాబో

తున్నది. ఆ పరిస్థితి వచ్చినప్పుడు ఆ మహాప్రవాహంలో, మిగిలేవాళ్లు మిగుల్తారు, కొట్టుకపోయేవాళ్లు కొట్టుకపోతారు కనుక ఈనాడు ప్రభుత్వంమీద విశ్వాసంలేదని చెప్పడానికి కారణం మీరు వొప్పుకొని తీర్మానించినటువంటిదాన్ని అమలు జరుపకపోవడమే కల్లుగీతకొరకు సత్యాగ్రహమేమిటని వరదాచారి గారంటున్నారు ఇది సత్యాగ్రహం కాదు, మరేదో దుర్గ్రాగ్రహమని అంటున్నారు. పోని ఇది వదిలిపెట్టండి. భూమికోసమై అడిగితే అది democracy కాదా? ఉప్పుకొరకై చేసింది democracy కాదా? కనుక దాన్ని సత్యాగ్రహమనండి, మీరేమన్నా అనండి. మనకు స్వాగ్రహంతప్పితే మరేమిలేదు మనకు రెండే మిగిలినాయి. పరపక్షీయులు, స్వపక్షీయులు అని ఇద్దరే మిగిలినారు. వాళ్ళేమో మమ్ములను పరపక్షీయులు అంటారు. మేము వాళ్ళను స్వపక్షీయులనుకోవాలి. మాకు స్వపక్షీయులు కాదుగాని గవర్నమెంటుకు స్వపక్షీయులు. కనుక మనమందరంకూడ పక్షీయులేనని జ్ఞాపకముంచుకోవాలి. పక్షులంమాత్రం కాదు.

పక్షులైతే, ఇక్కడ కుర్చీలు, బల్లలు లేకుండా చెట్లుపెట్టవలసి వచ్చేది. అందుకోసం నేను మనవిచేసేది దీనిలో ethics లేవు అని. ఇది విశ్వాసాలకు సంబంధించింది మాత్రమే. ఈ ప్రభుత్వము ఉండడమా, పోవడమా అని మేముచూస్తున్నాము, మీరూ చూస్తున్నారు. మీలో weakest link ఏదిఅని వెతికాము. వెతికితే ఇది దొరికింది. దీన్నే వొత్తుతున్నాము. గెలుస్తామా, ఊపుతాము, పోతామా, చూస్తాం ఏమి జరుగుతుందో. అందుకోసం నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

**Sri K. Varadachari**:— On a point of personal explanation, Sir. కడపటికి నేను చెప్పిందే జరిగింది. ప్రజాస్వామ్యమంటే ఏమో రేపు తెలుస్తుందని అన్నారు. మనదేశంలో ఉండే స్త్రీలనుమొదట అడిగితే తేలిపోతుంది.

**Sri A. Venkataramaiah**:— అధ్యక్షా! నిన్నటినుంచి ఈ విశ్వాసరాహిత్య తీర్మానంమీద విపరీతమైనటువంటి వాదోపవాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ రామమూర్తికమిటీ సిఫార్సులు గురించి, ఈ Prohibition policy గురించి తీవ్రమైనచర్చ జరుగుతూ

5th November 1954] [Sri A. Venkataramaiah

ఉన్నది. ఇప్పుడు ముఖ్యంగా ఈ మద్యపాననిషేధము గురించి చర్చించే సందర్భములో, ఈ నిషేధము ఎట్లువచ్చిందని ఆలోచించినట్లైతే, ఇది స్వాతంత్ర్యంకొరకు పాటుపడినటువంటి మహాత్మా గాంధీగారి ఉద్దేశానుసారం వారి నాయకత్వంక్రింద, మనము ఈ కల్లుగీత పనికి రాదని చెప్పి, ఎన్నోవేలమంది జైళ్ళకు వెళ్ళవలసి వచ్చిందనే విషయం మనం మరచిపోకూడదు. ఈ నాడు ఈ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని move చేసినటువంటి మన గౌతు లచ్చన్నగారుకూడాను ఆరోజులలో ఈ కల్లుగీత పనికిరాదని picketing చేసి, జైళ్ళకు వెళ్ళినటువంటివారు. అటువంటివారు మరల ఈ రోజున ఇక్కడ మద్యపాననిషేధాన్ని గురించి ఒక విశ్వాసరాహిత్య తీర్మానమును ప్రవేశపెట్టడం చాలా విచారకరంగా ఉన్నదనిమాత్రం చెప్పకతప్పదు. కాని, మనకు ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత అప్పటినుంచి, ప్రకాశంపంతులుగారి నాయకత్వాన మంత్రివర్గము అనేక సమస్యల నెదుర్కొని చేస్తున్నటువంటి దానికికూడ మనము గర్వపడక తప్పదు.

కాని ఇప్పుడు ప్రధానంగా ఈ రామమూర్తికమిటీ సిఫార్సులు గురించి వాత్తేరు session లో తీర్మానం pass అయిందని, దానిని ఈ ప్రభుత్వము ఉల్లంఘిస్తున్నదని, ధిక్కరిస్తున్నదని వాదిస్తున్నారు. కాని ఈ సందర్భంలో ఆ తీర్మానం ఆనాడు శాసనరూపంగా పెట్టారా లేక non-official తీర్మానం రూపంలో recommendation గానే ఇచ్చామా అనే విషయం ఆలోచించుకోవలసిందని కోరుతున్నాను. అది recommendation గా ఒక non-official తీర్మానం మాత్రమే ననే విషయం మరచిపోకూడదు. అంతేకాదు. ఈ రామమూర్తికమిటీ రిపోర్టులో ఈ మద్యపాన నిషేధాన్ని బొత్తిగా తీసివేయాలనేటటువంటి విషయంలేదు అనుకొంటున్నాను. ఆ కమిటీవారే కాకుండా ప్రజానీకంలోకూడ చాలామంది ఈ మద్యపాన నిషేధం ఉండాలంటున్నారనే విషయం చెప్పక తప్పదు. ఈ మద్యపాన నిషేధం తీసివేయాలనేటటువంటి వాదనలో ఇది తీసివేసినట్లైతే, దీనివల్ల ప్రభుత్వానికి చాలా ధనం వచ్చే అవకాశం ఉన్నదనే point తప్పితే మరేమి కన్పించడంలేదు. 'బీదప్రజానీకాన్ని పీడించి వారియొక్క రక్తమాంసాదులు శోధనాన్ని తీసుకొని మనము ప్రాజెక్టులు కట్టుకోవలెనా' అనే

Sri A Venkataramaiah] [5th November 1954

విషయం ఆలోచించి నట్లైతే ఈనాడు ప్రాజెక్టులేవైనా దీనికోరకు ఆగాయా అని ప్రశ్నిస్తున్నాను ఆగలేదని చెప్పకతప్పదు ఎందువల్లనంటే అనేకసంవత్సరములనుంచి క్రిష్ణా రెగ్యులేటరు ప్రాజెక్టు కావలెనని జెప్పి మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో గూడాను అనేకవేలమంది రైతాంగం ఆందోళన చేసినటువంటి విషయం మనకందరికి తెలుసును. కాని ఈ మద్యపానంయొక్క డబ్బు లేకపోవడంవల్ల క్రిష్ణా Regulator project ఏమైనా ఆగిపోయిందా ? అదేమి ఆగలేదు. ఆంధ్రప్రభుత్వము తక్షణం ఏదోవిధంగా దాన్ని నిర్వర్తించడానికి పూనుకొని దానిని కొనసాగించేందుకు ప్రయత్నించినటువంటి విషయంకూడ తెలుసును. అందువల్ల కేవలం మద్యపానంవల్ల వచ్చేధనాన్ని ఇతర కార్యక్రమాలకు ఉపయోగించడంకంటె బీదప్రజలను, బీదకుటుంబాలను రక్షించడం ఎంతోమంచిది. మద్యపానం పోయిన తరువాత ఈనాడు సామాన్య రైతాంగం కానివ్వండి, మాలపల్లెలలోని ప్రజానీకం కానివ్వండి వారందరు తమ భార్యాబిడ్డలతో ఎంత సుఖంగా ఉంటున్నారో అనే విషయాన్ని మరచిపోకూడదు ఇప్పుడు ఈ మద్యనిషేధం పోవాలని చేస్తున్నవాదనలవల్ల అనేకపల్లెలలోను, అనేకచోట్లను ప్రజలు ఈ మద్యపాన నిషేధము ఎక్కడ పోతుందేమోనని భయపడుతున్నారు. ఈ మద్యపాన పిశాచాన్ని మరల తీసుకు వస్తారేమోనని ప్రజలు తహతహ లాడడం కన్పిస్తున్నది. అటువంటప్పుడు ప్రత్యేకంగా ఈ మద్యపానం సమస్యమీదనే, ఈ issue వల్లనే ఈ ఆంధ్రప్రభుత్వంపైన అవిశ్వాసాన్ని ప్రకటించడం చాలా విచారకరమైన విషయము. నాలుగు రోజులనుంచి ఈ విషయమై వాదించుకొంటున్నాము గాని పరిస్థితులేమి తేల్చడం లేదు.

ఈ విషయంలో ప్రజానీకం ఏమిచెప్పుతున్నదోగూడ గమనించవలసియున్నది. నిన్నగాక మొన్ననే దుగ్గిరాల ఉపఎన్నికలలో ఈ మద్యపానం విషయంపైనే కాంగ్రెస్ contest చేసి, కాంగ్రెస్ ప్రభుత్వముయొక్క ఆదర్శాన్ని నిలబెట్టింది. ఇంకా ఈ మద్యపానం issue మీదనేకాదు, మరేదానిపైనైనాసరే, కాంగ్రెస్ నిలబడడానికి వెనుదీయదు అనేదిమాత్రము గ్రహించుకోవాలి. దానికి నిదర్శనం దుగ్గిరాల ఉపఎన్నికలనిజెప్పి ప్రత్యేకంగా మనవిచేస్తూ, ఆవిధంగా అది

5th November 1954] [Sri A. Venkataramaiah

కూడ ప్రజానీకముయొక్క అభిప్రాయాన్నే వెల్లడిచేసిందనే విషయాన్ని మరచిపోకూడదు. ఈ విషయాన్ని కమ్యూనిస్టుసోదరులు గుర్తించ వలసిందని కోరుతున్నాను. ఆంధ్రరాష్ట్రం వచ్చినతరువాత గుంటూరుజిల్లాలో పంచాయితీ ఎన్నికలలో ఎన్నిగ్రామాలలో కమ్యూనిష్టులు వచ్చారని లెక్కపెట్టి చెప్పమని అడుగుతున్నాను. కేవలం తెనాలి తాలూకాలోగాని, గుంటూరు జిల్లాలోగాని కాంగ్రెసులో సభ్యులుగా ఉన్నటువంటి సభ్యులు మొత్తం నూరుమందికి 90 మంది వచ్చారని నామట్టుకునేను చెప్పగలను అందువల్ల ప్రజాభిప్రాయ మనేటటువంటిది వారుచెప్పితే ప్రజానీకము, లేకుంటె లేదనికాదు. ప్రతి దానికి ప్రజలపేరు చెప్పుకొని వాదించడం సరియైనదికాదు. మన అభిప్రాయాలు నిజంగా ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఉన్నాయా, లేదా అని మనం విమర్శించుకోవలసియుంటుంది.

ఇతరదేశాల్లోకూడా మద్యనిషేధంపెట్టారు, అమెరికాదేశంలో పెట్టారు అక్కడ success కాలేదుకాబట్టి అక్కడ తీసేశారు. అమెరికాదేశంయొక్క, హిందూదేశంయొక్క చరిత్ర తీసుకొంటే దానికి, మనకు ఏవిధమైనటువంటి సంబంధంఉందో మనంఆలోచించక తప్పదు. అమెరికాదేశంలో ఉన్నటువంటి పరిస్థితులు; అమెరికాదేశంలో వారు స్వాతంత్ర్యం సంపాదించు కొన్నపుడు, వారు ఎటువంటి పరిస్థితిలో, ఏవిధంగా సంపాదించుకున్నారో, మన ప్రజానీకంయొక్క పరిస్థితులు ఎటువంటివో గమనించాలి. శాంతియుతమైన మార్గంతోటి, శాంతియుతమైనటువంటి ఆయుధంతోటి స్వాతంత్ర్యం సంపాదించిన మనదేశానికి అమెరికాకు ఎటువంటిసంబంధంఉంది అనేవిషయాన్ని మనం ఆలోచించాలి. అక్కడి వారికి మనప్రజానీకానికి ఎటువంటిసంబంధం లేదని నేను మనవిచేస్తున్నాను. ఇట్టి పరిస్థితిలో, నైతికపతనమైంది మన ఆంధ్ర గవర్నమెంటు అని మనవారు చెప్తుంటే, మనం అందరం చాలా విచారపడక తప్పదు. ఇక నైతికపతనం ఎవరికి కల్గివున్నది? అది ఆలోచించితే, ఈ నైతికపతనం మన ఆంధ్ర గవర్నమెంట్ వచ్చిన దగ్గరనుంచి ప్రత్యేకంగా మన ప్రకాశంగారి నాయకత్వం వచ్చిన దగ్గరనుంచి, ప్రకాశంగారిని పడగొట్టాలి అని చెప్పి అనేకపర్యాయాలు [illegible]టువంటి విపక్షాయొక్క అనేక అడ్డంకులేనని మనవిచేస్తున్నాను.

Sri A. Venkataramaiah] [5th November 1954

అనేకవిషయాల్లోమీరుఓడినారు. మొన్నటాయంత్రంకూడా మీరుఓడిపోయారు. ఈ మద్యపాననిషేధం విషయంలోకూడ మీరు ఓడిపోయినటువంటిసందర్భాలుకొన్ని నాకు తెలియనివికావు. నైతికపతనం,నైతికపతనం అని మీరు ఈనాడు చెప్పేటటువంటి నైతికపతనం ఎవరికి వచ్చింది? అనే విషయంకూడా తెలియకపోదు. ఈ వేళ జరిగినటువంటి విషయం తెలుసు. రేపు 5 గంటలకు ఎవరికి నైతికపతనంవచ్చేది తెలియకపోదు. కాబట్టి ఎప్పుడూకూడా, ఎట్టిపరిస్థితిలోకూడా ఈ prohibition policy అనేటటువంటి విషయంలోకాని, మరేవిషయంలోకాని ఈ ప్రకాశం పంతులుగారు ఉన్నంతవరకు వారి నాయకత్వంక్రింద నడుపబడేటటువంటి ఈ గవర్నమెంట్‌ను దించేదానికిగాని, పంపించేదానికిగాని, మీకు opposition వారికి చేతకాదని నేను గట్టిగా చెపుతున్నాను. ఎందువల్లనంటే నైతికపథం అనేదానిమీద నిలబడి నడుపుతున్నటువంటి నాయకుడు ఉండగా ఈ నైతికంతోటే అదే ఆంధ్రగవర్నమెంట్‌కు విజయాన్ని చేకూరుస్తుందనిచెప్పి నేను గట్టిగావిశ్వసిస్తూ ఈ మద్యపానాన్ని మీరు అందరూకూడా ఎటువంటి పరిస్థితిలోనూ రాకుండానే చేసుకోవాలని చెప్తూ, లచ్చన్నగారిని ఈ తీర్మానాన్ని విరమించుకోవాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri V. Rama Rao.— అధ్యక్షా! ఈ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని బలపరుస్తున్నాను. నాకు ముందుమాట్లాడిన వెంకట్రామయ్యగారు మాట్లాడుతూ, రామమూర్తి కమిటీరిపోర్టులో కేవలం నిషేధం తీసేయాలని ఉన్నదో, లేదో అని అనుమానంగా మాట్లాడారు. ఇదే విధంగా ఇదివరలో సంజీవరెడ్డిగారుకూడా విశాఖపట్టణంలో తీర్మానం pass అయినతరువాత, జూన్ 10 వ తారీఖున మాట్లాడుతూ రామమూర్తి కమిటీశిఫార్సులను గురించి, ఇవి మద్యపాన నిషేధమునకు భిన్నంగా ఉండేరీతిగా ఉన్నాయని, వీటిని అమలుపరచే విషయమై పరిశీలిస్తామని చెప్పారు. దీనినిబట్టినాకు బోధపడేదేమిటంటే ముఖ్యమంత్రిగారు గాని, మిగతాకాంగ్రెస్ శాసనసభ్యులు ఎవరైనా కాని, అసలు ఆ report ను ఎప్పుడైనా తిరగవేశారా, ఎప్పుడైనా పరిశీలించారా, అని నాకు చాలా అనుమానం కల్గుతోంది.

5th November 1954] [Sri V. Rama Rao

ఇందాక నాగభూషణంగారు మాట్లాడుతూ – ఇపుడు వారు chairman గా ఉన్నారు, ఆ రూపంగా అనడంలేదు, సభ్యులుగా ఉద్దేశించి అంటున్నాను – కమ్యూనిష్టులు drinkingకు ప్రోద్బలం చేస్తున్నారు "every man should drink అనేమాదిరిగా ప్రచారం చేస్తున్నారు" అని చెప్పారు. అయినప్పటికీ నేనుక్రొత్తగాచెప్పేదికాదు రామమూర్తిగారు, రంగనాథంగారు, తరువాత సత్యనారాయణ రావుగారు కూడా గత 7 సంవత్సరములుగా మద్యపాననిషేధం ఏవిధంగా అమలుజరిగిందో, తమయొక్క జీవితఅనుభవాలు ఏమిటో, ఇదేరకంగా America దేశంలో, నార్వేదేశంలో, Sweeden దేశంలో, ఫిన్లండ్ దేశంలో అనుభవాలు ఏమిటో అన్నీ పరిశీలించి, మన ఎదుట ఉన్నటువంటి బైబిల్‌లాంటి రాజ్యాంగచట్టాన్ని, దానిలో ఉన్న directive principles, fundamental rights ఇవిఅన్నీ పరిశీలించి వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. ఆచట్టంపెట్టినపుడు దానిని మంచి ఉద్దేశంతోనే పెట్టిఉండవచ్చు. మద్యపానాన్ని తీసివేయాలనేఉద్దేశ్యం మంచిదికావచ్చు. ఆచరణలో, అనుభవంలో గత 7 సంవత్సరాల అనుభవం చూసుకుంటే అది పూర్తిగా విఫలమైందికూడా. అయితే ఏ ఆశయాలు ఆశించామో అవిరాలేదు.

తిరిగిమళ్ళా ఒకపర్యాయం వెనుకకు తిరిగి చూసుకొని రెండు అడుగులు వెనక్కువేసి, తిరిగి మరొకమార్గాన్ని మనం పురోగమించాలని సూచించారు. కాని, రామమూర్తిగారు క్రామేడా ? కాదు. సత్యనారాయణగారు క్రామేడా ? కాదు. వారంతా చెప్పారు. ఇటువంటి ఉద్యోగాలలో ఉండేవారు, న్యాయవాదులు, అలాంటివారు కనుక అనాడు ఆ విషయాలను అన్నిటిని పరిశీలించుకుంటూ మేము చెప్పినంతమాత్రాన గుడ్డిఉద్దేశ్యంతో, కమ్యూనిష్టులు చెప్పారని వారు ఈవిధంగా వారి రిపోర్టు యిచ్చారా ? ప్రజలను త్రాగమని ప్రోద్బలం చేస్తున్నామనే రకంగా చెప్పడం చాలా హాస్యాస్పదమైన విషయం. ప్రజలకుకూడా తెలుసు ఎవరు త్రాగేవాళ్ళో, ఎవరు త్రాగనివాళ్ళో, ఎవరు పెట్టుబడులు పెడుతున్నారో, ఎవరు పెట్టుబడులు పెట్టడంలేదో అనేటువంటి విషయాలు. ప్రభుత్వానికికూడా తెలుసును కాని, ప్రత్యేకించి మరల ఇక్కడనే ఉచ్చరించవలసిన అవసరంలేదు.

[Sri V Ramarao] [5th November 1954

తరువాత నాగభూషణంగారు మాట్లాడుతూ ఎప్పుడో పూర్వం మొగల్ సామ్రాజ్యపు రోజుల్లో మద్యాన్ని రహస్యంగా అమ్మేవారని చెప్పారు. ఈ మద్యపాన నిషేధచట్టాన్ని ప్రవేశపెట్టిన తరువాత ఎక్కడా లైసెన్సులున్న షాపులు లేవు అయినా ఈ వ్యాపారం రహస్యంగానే సాగుతోంది దీనినిబట్టి తిరిగి మరల మొగల్ సామ్రాజ్యాన్ని స్థాపించ నున్నారా? అన్నట్లుగా ఉంది. అందువల్ల ఆరకంగానే ఈ ఎసెంబ్లీ ఎత్తేసి, తుంగభద్రానదిలో కాకుండా అక్కడే ఉంది ఒక మహల్, ఆ మహలుపేరు నాకుతెలియదు ఆ మహల్‌ను మరమ్మతుచేసి అక్కడ ఎసెంబ్లీ స్థాపించి అదేరకముగా మద్యనిషేధాన్ని police కు అప్పజెప్పి నిర్బంధాలతో harass చేసి ఈ రకంగా సాగించుకోవచ్చు.

తరువాత వరదాచార్యులుగారు – ఈ సందర్భంలో వారుఇక్కడ లేరు. మాట్లాడుతూ మమ్మల్నిచూస్తే వారికి చాలా వ్యామోహంగా వుందని, చివరకు రాగా ఆలింగనము చేసుకొనడానికి బుద్ధికూడా పుట్టింది అన్నారు అపుడు నాకు, ఇక్కడకువచ్చి కూర్చునేముందే వారు ఈ చట్టాన్ని ఉల్లంఘించి వచ్చారా ?అని అపోహకల్గింది.

మామూలుగా ఎవరికైనాకాని, స్త్రీకికాని, పురుషునికికాని, సాధారణంగా స్త్రీకి పురుషునిమీద, పురుషునికి స్త్రీమీద వ్యామోహం ఉంటుంది. కాని ప్రత్యేకంగా ఈ విధంగా మగవాళ్ళకు మగవాళ్ళమీద వ్యామోహం కల్గడమంటే ఇది ఏదైనా విపరీత పరిస్థితిలోనైనా కల్గాలి. అందుకనే వారు ఈ చట్టాన్ని ఉల్లంఘించి వచ్చారా ? అని నాకు అనుమానం కల్గింది (Interruption). Directive Principles లో కూడా మద్యపాన నిషేధంవిషయం ఉన్నదని మొన్న తునిరాజాగారు చెప్పారు. "Directive Principles, Fundamental Rights వీటన్నింటిని మనమంతా కూడా చూసుకొని ముందుకు పోవాల"ని Directive Principles యొక్క ఆదర్శాలను కొన్నింటిని సూచించారు.

---

[Sri V. Ramarao] [5th November 1954

Directive Principles లో 47 వ దానికి పోవడ మెందుకు? 39 వది ఏమైంది? 40 వది ఏమైంది? 41 వది ఏమైంది? అవిఅన్నీ ఏమయాయి? ప్రజలయొక్క జీవితస్థాయిని పెంచమని, పనిలేనివాళ్ళకు పనిచూపించమని. living wage ఏర్పాటుచేయమని, standard of living పెంచమని, ఈ లాంటివి అన్నీఉన్నాయి. వీటి విషయమైకాంగ్రెస్ ప్రభుత్వం ఈ 7 సంవత్సరాలనుంచి ఏమైనచర్యలు తీసుకుందా? ఏమైనా, ఆవగింజంతయినా ప్రజలజీవిత స్థాయిని పెంచగల్గిందా? Minimum Wages చట్టం ఇంతవరకైనా ప్రవేశ పెట్టి ప్రజలకు ఏమైనా మేలు చేయకల్గిందా? అలాంటివాటి జోలికి పోదు, వాటిని ముట్టుకుంటే వెంటనే భూస్వాములు, జమీందారులు, రాజులు, ఉపరాజులు అంతా కూడా రంగంలోకి రావలసిఉంటుంది. వారికి నష్టం కల్గుతుంది. అలాంటిదానికి పోరుకాని, రెండవవైపున పేదలను పీడించేందుకు పేదలమీదకు ఒంటికాలుమీద పోయేందుకు మట్టుకు కాంగ్రెస్ ప్రభుత్వంవారు సిద్ధంగావుంటారు.

ఇటీవల press లో ఈ prohibition శాఖను పోలీసుశాఖకు అప్పజెప్పుతారా అని ఒక వార్తపడ్డది ఈ పద్ధతిలో ఈ చట్టాన్ని ఇంకా తీవ్రంగా అమలుపరచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని నమ్మకంకల్గుతోంది. దీనిఫలితాలు ఏలాఉంటాయి? అని విచారించి నపుడు, నేను చెప్పేదికాదు, కడపకలెక్టరుగారే చెప్పాడు ఆరకంగా దీనిని పోలీసులకు అప్పచెపితే ఇంకా harassment, ఇంకా ప్రజలను పీడించేఅవకాశం ఎక్కువవుతుంది. ఎన్నోఅంశాలు ఎక్కువవుతాయి. ఇంకా బాగా పనిబాగాచేసినా, దీనివల్ల ఏమి జరుగుతుందంటే Prohibition రద్దుకాదు. కాని ఈ Prohibition వల్ల వచ్చినటువంటి దుష్ఫలితాలు అన్నీకూడా, పోలీసుశాఖలోకి ప్రవేశించి, పోలీసులను ఈ Prohibition తినేస్తుంది అనే రకంగా ఆ కలెక్టరుగారు అభిప్రాయం యిచ్చాడు. అలాంటి అభిప్రాయాలు ఉన్నాయని కూడా తెలిసి ప్రభుత్వం దీనిని ఈ విధంగా అమలుపరచడానికి ప్రయత్నించడం కళ్ళకు గంతలుకట్టుకొని తుంగభద్రలో దూకేందుకు పోతున్నట్లు

కన్పిస్తున్నది కాని మరొక విధంగా కనిపించడంలేదు. తరువాత పదేపదే ఈ పాపపుడబ్బుతో ప్రాజెక్టులు కట్టించుకోమంటున్నారు, స్కూళ్లు పెట్టించుకోమంటున్నారు అని ఈ ఒకచేపాల పాడుతున్నారు. అయితే నేను ఒకప్రశ్న వేస్తున్నాను. సరే! అదిపాపపుడబ్బే! ఈ పాపపుడబ్బును, ప్రజలుయిస్తున్న ఈ అయివేజువల్ల వచ్చేడబ్బు నేడు ఎవరికి ఖర్చు పడుతుంది? నూటికి 80 మంది ఉన్నటువంటి భూమిలేని పేదవాళ్లకొరకై ఖర్చుపెట్టి, వాళ్లవిద్యార్థులకు hostels కోసంకాని, పుస్తకాలు కొనుక్కునేందుకుకాని, నిర్బంధ పాఠశాలలలో తిండితిప్పలకు ఏర్పాటుచేయడానికిగాని మనం ఆ పాపపుడబ్బునే ఖర్చు పెడితే యింటింటా ఒక్కొక్క ప్రహ్లాదుడు పుడతాడు. ఇంటింటా ప్రతివాడు చదువుకొని వారిలో చదువుసంధ్యలు ఎక్కువైనపుడు, ఆడవాళ్లలో, పిల్లలలోకూడ వచ్చేతరంలో ఈ దురభ్యాసం లేకుండాపోతుంది, అదేమైనా అమలుచేస్తుందా ప్రభుత్వం?

ఇది జాతికి అప్రతిష్టని కొందరు పెద్దమనుష్యులు మొన్న చెప్పారు. ఇది వేదకాలంనాడూ ఉంది. మొగలాయీల సామ్రాజ్య కాలంలోఉంది. గుప్తసామ్రాజ్యకాలంలో ఉంది. కౌటిల్యుని అర్థ శాస్త్రంలోకూడా ఉందని మనం అక్కడనుంచి చూస్తూవచ్చాం. ఇది బ్రిటిష్‌సామ్రాజ్యంలో వచ్చిన జబ్బుకాదు ఇది పూర్వకాలంనుంచీ ఏదోఒక పానీయంగా వస్తోంది. ఒకరోజునాటిదికాదు. ఇది ఒక దేశానిది కాదు ప్రపంచంఅంతా ఉంది. అయినప్పుడు జాతికి అప్రతిష్ట అన్నంత మాత్రాన ఇదిపోదు. ఆ చెప్పిన పెద్దమనుష్యులు, వాళ్ళయొక్క బంధువులు ఎంతమంది త్రాగడంలేదు? ఈనాడు ప్రక్కనఉన్న హైదరాబాద్ రాష్ట్రంలో త్రాగుతున్నారు. అక్కడ ఈ అవకాశం ఉంది. ఇదేకాదు. మొత్తం భారతదేశం తీసుకుంటే త్రాగేవాళ్ళు ఎక్కువమందిఉన్నారు. ఎక్కువ రాష్ట్రాలలో Prohibition అమల్లోలేదు. కొద్దిప్రాంతాల్లో మాత్రమే అమలులోవుంది. అయినప్పుడు ఈనాడు జాతికంతకూ అప్రతిష్టకాదా? కేంద్రగవర్నమెంట్ కాంగ్రెస్‌దేకదా! ఆ రకంగా వీలుఅయితే ఎందుకని అన్నిప్రాంతాలలో అమలుపరచలేదు? వృత్తులు

పోయినవాళ్ళకు ఉపాది కల్పిస్తాం అని కబుర్లుచెబుతున్నారు. బంజరు భూముల forms లో ఒకకాలం అచ్చువేయడం జరిగింది.

అది ఏమంటే - దరఖాస్తుదారు చేనేతవృత్తివాడా ? లేక కల్లుగీత వృత్తివాడా ? అని. దాన్నిబట్టి మేము ప్రత్యేకంగా దానికోసం ఏమైనా సిబ్బందినివేసి అలాంటిది ఏర్పాటుచేస్తారేమో అని ఆశపడ్డాం చివరకుచూస్తే అలాంటి ళ్ళను గురించి దరఖాస్తుఫారంసులో ఉందని చెప్పకోడానికేగాని చివరకు చూస్తే అలాంటివాళ్లకు ఉపయోగించడానికి ప్రత్యేక ఉద్యోగులను వేయలేదు. కాని, ఈ రాజకీయబాధితులకు భూములు ఇచ్చేందుకుమాత్రం వారిని వేయడం జరిగింది. దాన్నిబట్టి వృత్తులుపోయిన ఈ మాజీ కల్లుగీతవారికిగాని, చేనేతవృత్తులవారికిగాని ఎంతవరకూ వీరు సహాయం చేస్తున్నారనే విషయం బోధపడుతున్నది. కేవలం lip sympathy తప్ప ఆచరణలో వారు కల్పించిందిఏమీలేదు. దశరధరామయ్యగారు, మాట్లాడిన సందర్భంలో, ఈ లంచకొండి విషయంలో మాలకొండయ్యగారు ఏమీచెప్పలేదని చెప్పారు. గవర్నమెంట్ report లలో యధార్థమైన report ఏదైనా ఉన్నదీ అంటే అది రామమూర్తి కమిటీ report. ఈ లంచకొండితనం ఏ రకంగా ఉన్నదీ ఒక Collector report తీసుకుంటే, లేదా ఒక Deputy Collector report తీసుకుంటే ప్రతిదానిలోకూడా ఏముంది ? Sub-Inspector దగ్గరనుంచి అంతా కూడా పుచ్చుకొంటున్నారనీ, భాగాలు పంచుకోడంలో police లు prohibition వాళ్ళు అంతా తగాయిదాలు పడుతున్నారని కావలసినన్ని reports ఉన్నాయి. గొంగళీలో భోంచేస్తు వెంట్రుకలుఏరుకున్నట్లు మేము చెప్పవలసిన అవసరం ఏమిటి ? ప్రభుత్వం మీదే కదా ? Police లు, Collectors మీ వాళ్ళేకదా ! అలాంటి వాళ్ళను ప్రభుత్వం ఎందుకుశిక్షించకూడదు ? కాబట్టి ఇవన్నీ జాగ్రత్తగా పరిశీలించి ఇప్పుడైనా రామమూర్తికమిటీ రిపోర్టును జాగ్రత్తగాపరిశీలించి, కాంగ్రెస్ సభ్యులు అందరూ ఒకసారి చదువుకొని అయినా సరే, - ఇప్పటికీ టైము మించిపోలేదు - ఇదివరకు ఏఉద్దేశంతో విశాఖపట్నంలో గెలిపించారో, అదేవిధంగా గెలిపించడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

Sri G. Nagabhushanam —Sir, on a point of personal explanation. I did not say that the Muslims during their rule encouraged drink secretly.

Sri V. Rama Rao — నేను ముస్లిములు encourage చేశారని చెప్పలేదు ముస్లిముల రోజుల్లో రహస్యంగా త్రాగేవాళ్ళు అనిచెప్పాను. అంతే.

Sri Ch S. R. V P. Murthi Raju:—అధ్యక్షా ! మనం మంచి కోసం, ప్రజలకు మంచిచేయాలని, ప్రజలని మనంఅంతా ఉద్ధరిస్తాం అని, సలహాలు చెప్తాంఅనీ, వాళ్ళను దేశానికి పనికివచ్చేలాగ తయారుచేస్తాం అనీ, పిల్లలను అందరినీ మంచిస్థితిలో పెడతాం అనిచెప్పి ఇక్కడకు వచ్చాం. మొన్న ఎన్నికలకుకూడా మనం కబుర్లు ఏమిచెప్పినప్పటికీ, ఓట్లనిమిత్తం ఏదో కల్లుఇస్తాంఅని చెప్పినా, ఇంకో విధంగా చూపిస్తాం అని చెప్పినా, మనంయిక్కడకు వచ్చినతరవాత అయినా మంచిపనులు చేస్తాం అనే ఆశతో ఉన్నాం కాని దురదృష్టవశాత్తు ఇక్కడకు వచ్చినతరువాత ఓట్లుకోసం, అవసరంకోసం, కల్లుఇస్తాం అని చెప్పే అలవాటు ఇంకా పోలేదు. దానివల్లవచ్చే ఫలితం ఏమంటే, దేశాన్ని బాగుచేయడానికి పోయి పాడుచేయటంకోసం మనం తయారు అయాం ఈస్థితి ఆంధ్రదేశానికి పట్టడంలో కమ్యూనిష్టు సోదరులు అందరూముందుకువస్తున్నారు. ఏదోelectionsకోసం పాటుపడుతున్నారు, అప్పుడు ఏదో కల్లు ఇప్పిస్తాం అనిచెప్పినా తరవాత వదిలేసుకుంటారని అనుకున్నానునేను. కాని అదేపద్ధతిలో వాళ్లు ప్రజలను నడిపించాలని చూస్తుంటే దేశాన్ని బాగుచేయడానికి ప్రయత్నంచేస్తారా ? లేక అందరినీ తీసుకువెళ్ళి త్రాగించడంతప్ప ఇంకోపనిలేకుండా చేస్తారా ? అనేసంశయం పట్టింది నాకుకూడా. దేశాన్ని బాగుచేద్దాం అనుకొని ఒకవేళ మనిషి ఒకతప్పు చేస్తూంటే దాన్ని ఖండించ వచ్చుగాని, మనం పెత్తనం చేయడంకోసం ఇంకా తప్పుపనిచేద్దాం అనే దృష్టిలోపడేవారికి ఈనాడు అధికారం కావాలంటే అది ఎప్పుడూ రాదు. ఉన్నవాళ్ళను పోగొట్టడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, కొత్తవాళ్ళు రావాలన్నప్పుడు వాళ్ళదగ్గరఅయినా మంచిగుణంఉంటే వస్తుంది. కాని మాదగ్గరలేదని మీరు ఎప్పుడైతే అన్నారో మీదగ్గర మంచిగుణాలు ఉన్నాయని నిరూపణ చేయవలసిన అవసరం ఉంది. ఆ బాధ్యత అంతా మరచిపోతున్నారు. దీనివల్ల మీచేతికి ప్రభుత్వం అప్పచెప్పినా

Sri Ch S R. V. P. Murthi Raju] [5th November 1954

ఒకసంవత్సరమైనా నడిపాంకాని మీరు నెలైనా నడపలేరు. ప్రజాస్వామిక విధానాన్ని నడపాలంటే మీచేతికివచ్చిన తరవాత ఇంత విచ్చలవిడిగా మాట్లాడితే మీరుఎవరూ వూరుకోరన్నసంగతి ప్రజలకు తెలుసు, మాకు తెలుసు, అందరికీ తెలుసు. ఆవిధానంచేత సాగించ గలరేకాని ప్రజాస్వామిక సూత్రాలకు అనుకూలంగామాత్రం మీరు నడపలేదు. ఆమాదిరిగా, జరగదు. ఈ మాదిరిగా మేము ఉన్నంత సౌమ్యంగా మీరుఉన్నట్టయితే, మీరాజరికం నెలకూడా ఉండ దనే విషయం మీకుకూడా తెలుసు సరే ఇక ఈ మద్యనిషేధాన్ని మనం సామాజిక దృష్టితో చూడటం మానివేశాం. రాజకీయంగా దీనిని తీసుకువచ్చి మనం ప్రజలను నాశనము చేస్తున్నాము. ఈనాడు మద్యనిషేధాన్ని వ్యతిరేకిస్తూపోయి మద్యంత్రాగండి అని చెప్పతూ, ప్రజలంతా మద్యాన్ని కోరుతున్నారని చెబుతున్నారు.

ఎన్నికయిన తరువాత మనం ఏమైనా పొరపాటుచేస్తే, అయ్యా మీరు పొరపాటుచేస్తున్నారు, మీరు యిల్లా నడుచుకుంటే పనికిరాదు అని మన శాసనసభ్యులుఅంతా బయలుదేరి ప్రచారం చేయవలసియున్నది. తెలివిఅయినవాళ్లని ఎన్నుకున్నాము కాని సభ్యులకు తెలివిలేదనుకుంటున్నారు ప్రజలు. మీకు తెలివిలేదనుకుంటే మాకేమీ అభ్యంతరములేదు. తెలివిలేనివాళ్లు యింటికి వెళ్లిపోవడం మంచిది. తెలివి ఉందనుకున్నవాళ్లుఉంటే ఎప్పటికూడ సుఖంఉంది. ఆంధ్రదేశానికి అదృష్టవశాత్తు, మద్రాసురాష్ట్రంలో ముందుండి యిక్కడకు వచ్చినతరువాతకూడ మద్యపాననిషేధం continue అయింది. మద్యనిషేదాన్ని నెట్టివేయడాన్కి వీలులేదు అనే సిద్ధాంతాన్ని మన ప్రభుత్వం, ప్రకాశంగారి ప్రభుత్వం support చేసింది అంటే కారణం ఏమీకాదు. అసలు మనదేశంలో రాజకీయాలు ప్రాధాన్యతకువచ్చిన తరువాత గాంధీమహాత్ముడు మద్యనిషేధాన్ని ఒక issue క్రింద తీసుకొని ప్రతిమానవుని మానవుడుగా తయారుచేయాలని ప్రయత్నం చేశారు. ఆనాడు చేసినదానిని యిప్పుడువ్యతిరేకించే వాళ్లలో నూటికి 90 మందికిపైగా సత్యాగ్రహంకూడ చేసిఉంటారు. దానిని అప్పుడు మంచిది అనిచెప్పి యీనాడు మంచిదికాదు అని చెప్పడం సబబుకాదు.

ప్రజలుకోరుతున్నారు కాబట్టి దీనిని చేస్తున్నాము అని చెప్పతున్నారు. ప్రజలు ఒక తప్పుదారినిపడినప్పుడు శాసనసభ్యులు వాళ్ళతో మీరు వెళ్ళేదేతప్పుదారి' అనిచెప్పి మీరు అంతాకూడ దీనిని support చేయాలి మద్యనిషేధానికి మీరు అంతా అంగీకరించారు. దానిని అమలుపరుస్తేనే కాని మీకుకాని, మీపిల్లలకు కాని, దేశానికి గాని ఉపయోగంలేదనిచెప్పి ప్రచారంచేసి మీరు అంతాతగిన సావుకాశం ప్రజలకు కల్పిస్తే వాళ్లకు అర్థంఅయ్యేది కాని అమాయకపు ప్రజలను చూసి ప్రత్యేకంగా వారితో మాట్లాడే ప్రజలే ప్రజలని, యీ త్రాగి నటువంటి ప్రజలంతా కూడావచ్చి త్రాగుడుకావాలని చెప్పే ప్రజలని యీ మాటలుపట్టుకుని బయలుదేరడం న్యాయమయిన పనికాదు,

(At this stage Mr. Speaker occupied the chair)

త్రాగేటటువంటి వారికి స్వతస్సిద్ధంగా త్రాగాలని బుద్ధివుంటుంది. కాఫీత్రాగేవాడికి 1, 2 సార్లు లేక 4 సార్లు త్రాగాలని బుద్ధివుంటుంది. సిగరెట్టు త్రాగేవాడికి 4 సార్లో, 10 సార్లో త్రాగాలని బుద్ధి వుంటుంది కాని ఇది తప్పని చెప్పవలసిన బాధ్యత శాసనసభ్యులుది. అటువంటి శాసనసభ్యులు తప్పని చెప్పటం మానివేసి, corruption వుంది, యిది fail అయింది కాబట్టి మళ్ళీ మద్యపాన నిషేధమును తీసివేయండి'' అని చెప్పేటటువంటి slogan యీ రోజున తీసుకు వచ్చామంటే, యిట్టి పరిస్థితులు దేశానికి యెప్పుడూ అనర్థదాయకం. అని మనవిచేస్తున్నాను ఇప్పుడు మనం చేయవలసినది యిదికాదు మద్యపాన నిషేధ చట్టమును సరిగా అమలుపరచటం లేదు కాబట్టి, యీ ప్రభుత్వము పనికిరాదు, "మీరు దిగండి'' అని చెప్పండి. అందులో తప్పులేదు. అంతేతప్ప యీ మద్యపానం తీసుకువచ్చి, దేశములో యీనాడు మళ్ళీ అరాచ కాన్ని తీసుకువచ్చి నడిపించమనుట మంచిదికాదు. ఈ పరిస్థితులలో మద్యపానాన్ని "అదిచెడుగు'' అని మీరు ఒప్పుకుంటున్నారు, "త్రాగుడుచెడ్డది'' అని మీరు వొప్పుకుంటున్నారు. కాని మీరు. చెప్పేదియేమిటంటే, "మీరు సక్రమంగా అమలుపర్చటంలేదు కాబట్టి, యీ మద్యపానం మళ్ళీ ప్రవేశపెట్టండయ్యా'' అని అంటున్నారు. మద్యపాన నిషేధమును సక్రమంగా అమలు పర్చడం చేతకాని

ప్రభుత్వమును వెళ్ళిపొమ్మనమని చెప్పండి, మీరేకాదు, మేముకూడా చెప్తాం దాని కేమీ అభ్యంతరములేదు. కాని యిప్పుడు మద్యపాన నిషేధమును తీసివేయమనే "శబ్దం" కనుక తీసుకు వచ్చినట్లైతే, మనదేశంలో గాంధీగారే కనుక బ్రతికివుంటే "ప్రజాస్వామ్యమ"ని చెప్పుకుంటూ కాంగ్రెస్ చేసే యీ చర్యలను చూచివుంటే, ప్రజాస్వామ్యముమీద మనకు ఎంత నమ్మకంవుందో తెలిసేది ఈరోజున యీ శాసనసభలో కూర్చుండకుండా యింటికి వెళ్ళిపోయే వాళ్ళము. గాంధీగారు మాత్రం యివన్నీ సహించలేక పోయేవారు. దురదృష్టవశాత్తు ఆయన చనిపోవటంవల్ల మనం మన యిష్టంవచ్చినట్లు యీ మద్యపాన నిషేధమును తొలగించాలని మనమందరము నిర్ణయం చేయదలంచటం అధర్మం. దీనికి మనలను హర్షించేవారు వున్నారు కాని, గాంధీగారే కనుక బ్రతికి వున్నట్లయితే, యీపాటికి ఆయన సత్యాగ్రహంచేసి, ఈ proceedings ను కనుక మానకపోతే "యిక దారిలేదురా" అనేస్థితి మన కందరకుపట్టేది. తప్పకుండా గత్యంతరము లేకుండా పోయేది.

ఇప్పుడు యీ మాజీ కల్లుగీత పనివారికి వుపకారం జరగాలి అని అంటున్నారు. మాజీకల్లు గీతపని వాళ్ళకు యింతవరకూ నష్టంవచ్చిందంటున్నారు. త్రాగేవాళ్ళకంటే, కల్లు గీసేవారు తక్కువే! మాజీ కల్లుగీతపనివారికి కావలసిన సదుపాయములను చేకూర్చుటకు ప్రభుత్వము సిద్ధంగా వున్నది. అది, వారికి బంజరు భూములనివ్వటం. అంతేకాకుండా శ్రీ వెంకటయ్యగారిచ్చిన ఒక scheme (పతకము) కూడా ప్రభుత్వాలోచనలోవున్నది. దాని వల్ల లాభం కలుగుతుందని మీకు నమ్మకం వుందా? చెప్పండి. పోనీ, అదికూడా లేదన్నప్పుడు మరియేదైనా నిర్ధారణం అయినప్పుడైనామీకు యేమిచేయాలో చెప్పడానికి సావకాశము దొరకదా? అదీ కాకుంటే మీరు (Interruption)

**Mr. Speaker:** (Addressing a member of the Opposition) You are not sitting in your seat and secondly you are disturbing him.

[5th November 1954

(Sri Ch. S. R. V. P. Murty Raju, Contd.)

ఇప్పుడు ఆంధ్రరాష్ట్రంలో నూజగీతపనివారు సత్యాగ్రహం చేశారంటే, వారు రాజకీయ ప్రాబల్యం కోసమే చేసారేతప్ప, వారి వృత్తి పోయినదని కాని, వారిమీద ప్రేమతోగాని మాత్రంకాదు. దీనిని యెవరు support చేసినప్పటికీకూడా, వారుచేసినది వారి రాజకీయ ప్రాబల్యం కోసమే. ఎక్కడైతే weaknesses వుంటాయో, వాటిని పట్టుకొని సాధించటం అనేది యెంతమాత్రమూ మంచిదికాదు. ఇప్పుడు ప్రభుత్వము ను criticise చేయటంలోకూడా, "యిది మీరు చెడుగు చేస్తున్నారని చెప్పితే" అంతకన్న పదిరెట్లు చెడుగు చేసినవారు అవుతారుమీరు. మీరు దేశానికి యే విధంగాను వుపయోగపడరని అంటున్నాను ఈవిపత్కర పరిస్థితులలో యిప్పుడు నీరాఅనేది hyginic గా కూడా చాల మంచిది, చాల ముఖ్యమైనది. ఈ నీరావల్ల తప్పకుండా కొన్ని రోగాలు కుదరడానికి వీలుంది. అందులో, కావలసినటువంటి ఆహారపదార్థములు వున్నవి. వారికి దానియొక్క వుపయోగం చాలా వరకూ చెప్పివున్నాం కాని అప్పుడు అమలు జరుపడానికి వీలులేకపోయినా, యిప్పుడు నీరా Scheme ను పూర్తిగా అమలు జరిపినట్లైతే, నీరాలో వుండే లోపాలు మనకు పూర్తిగా తెలియవచ్చు. అది గాంధీగారియొక్క ఆశయము. నీరాను అమలులోకి తీసుకొనివచ్చినందువల్ల వచ్చే లాభాలుకూడా అప్పుడే నిర్ణయించారు. అదేమిటంటే, కుష్టు, క్షయ వ్యాధులకు నీరాను వాడుతారు. తరువాత, పిల్లలకు కనుక యిచ్చినట్లైతే యెముకపుష్టి వస్తుంది. మామూలుగా విజ్ఞానవంతులైనవారుకూడా నీరాను తీసుకుంటే, వారికి విజ్ఞానం వస్తుంది. ముసలివాళ్ళు సేవించిన యెడల ఆయువు పెరుగుతుంది. అంటె నీరాను వుపయోగించుకోవటం చేతకాకుండా దానిని ferment చేసి, పిచ్చివాళ్ళక్రింద అందరిని తయారు చేయాలనే వుద్దేశ్యముతో చేయడం అన్యాయం కాదా ? అందుచేత, యిప్పుడు యీ neera scheme ను తప్పకుండా అమలు జరుగుతుందని యీ cottage industry క్రింద sugar తయారు చేయడానికి వేరే machines వున్నాయని మన ప్రకాశంపంతులుగారు మాకుచెప్పారు. మనం యీ scheme ను అమలు పర్చుటకు అంగీకరించినట్లైతే, యిది అమలులోకి వచ్చిన తరువాత ప్రతిచోట cottage industries develop చేయుటకు వీలుగా వుంటుంది. ప్రత్యేకంగా cottage industries ను తెరుస్తా

మన్నారు. దీనివల్ల వుపయోగం తప్పకుండావుంది. ఈ నీరాను ప్రత్యేకంగా తయారుచేయడానికి, ప్రభుత్వము సిద్ధంగా వున్నదని నేను చెప్పచున్నాను. కాని, యీ విషయంలో మీరంతా నైతికంగా గ్రహించటం మానివేసి, దీనిని రాజకీయంగా తీసుకొని ప్రభుత్వంలో మంత్రివర్గమును వుంచటమా, లేక తేల్చటమా, అనే సిద్ధాంతమును తీసుకొని వచ్చారు. కాబట్టి, గవర్నమెంటుకు యేమీ పరవాలేదు. Opposition వుందంటే Opposition పనియెప్పుడూ ప్రభుత్వానికి యెదురు తిరగటం, పడగొట్టటం అవే వారిపని. వారికి అందకుండా వుండటం మాపని. ఇదేసిద్ధాంతము యిప్పుడు నడుస్తున్నది తప్ప, ప్రత్యేకంగా దీనిమీదవున్న విలువగాని, మద్యపాన నిషేధం మీదవున్న విలువగాని అర్థం చేసుకొని మాట్లాడేది మాత్రం నాకు యెచ్చట కల్పించలేదు.

మద్యపాన నిషేధమును తీసివేయాలని మీకు అభిప్రాయము వుండివున్నట్లైతే, యిది విధానంకాదు. ఈ విధానమంతా ప్రజలు, త్రాగేవాళ్ళలోనుంచి తీసుకువస్తున్నా అదికాదు సాహసం, ప్రజలలోనుంచికాదు. దేశములోవున్న విజ్ఞానవంతుల దగ్గరనుంచి, "ప్రత్యేకంగా యీ మద్యపాన నిషేధమును తీసివేయటం చాలా అవసరము" అని తీసుకురండి. అదీ సాహసం. కాని యీ మద్యపాన నిషేధమును తీసివేయటంవల్ల దేశంలో ప్రజలనుండి వచ్చే డబ్బుతో యేదో చేద్దామంటున్నారు. అది సరికాదు. మనము అప్పుడు మద్యపాన నిషేధమును ప్రవేశపెట్టినదికూడా వెంటనే యిది అమలు జరుగుతుందనే వుద్దేశముతో మేము పెట్టలేదు. మావుద్దేశ్యం యెప్పుడూకూడా దీనిని రద్దుచేయుటవల్ల వచ్చే ఆదాయముతో యింకేదో చేద్దామని చెప్పటంకాదు. అది మా వుద్దేశ్యం యెప్పుడూ కాదు. వీరు యిప్పుడు కాకపోతే, కనీసం వీరి పిల్లలైనా సరే దానిని అమలు జరుపుకోగల్గుతారని, అప్పుడు దేశము బాగుపడుతుందని, అప్పుడు మనము ఉచ్ఛదశలోకి వెడతామని యీ విధంగా మేము నిర్ణయించాము. కాబట్టి యిప్పుడైనా యిందులో వున్నటువంటి మంచిచెడ్డలే కావాలంటారా అది చేయండి. లేదా, రాజకీయంగా తీసుకుంటామంటారా రాజకీయంగా మీపని మీరుచేయండి. మాపని

మేముచేస్తాము ఏలాగూ మీకు మాకూ తగవు తప్పేదికాదు. కాని, యిప్పుడు మంచిమనస్సుతో ఆలోచించగల శక్తిప్రశ్న మెంబర్సు వున్నట్లయితే, తప్పకుండా ప్రభుత్వమును యీ issue మీద వోడించ టము అనేది చాలా అన్యాయం. ఇంకొక issue తీసుకువచ్చి వోడించ గల్గితే వోడించండి, అప్పుడు చూద్దాము ధీమా.

Sri M Narayanaswamy ——

అధ్యక్షా! ఈ మద్యపాన నిషేధ సమస్యమీద మాట్లాడుతూ, గుంటూరుజిల్లానుంచి వచ్చినటువంటి కొంతమంది మిత్రులు గుంటూరు జిల్లాలోని పంచాయితీబోర్డుల యెన్నికలనుండి దుగ్గిరాల నియోజకవర్గ బై ఎలక్షను వరకూ, యీ మద్యపాన నిషేధసమస్యపైన వారు చాలా పంచాయితీబోర్డులు సంపాదించినట్లు దుగ్గిరాల ఉప యెన్నికలలో నెగ్గినట్లు సెలవిచ్చారు. కాని ఒక ప్రశ్న వున్నది.

అసలు గుంటూరుజిల్లా కాంగ్రెసుటిక్కెట్టుమీద అభ్యర్థులను నిలబెట్టే సందర్భములో గ్రామాదులలోకి వచ్చి, కాంగ్రెసు జిల్లా నాయకులుగాని, తాలూకా నాయకులుగాని, అభ్యర్థులను నిలపెట్టారా? అనేదే మొదటిప్రశ్న. గుంటూరు యెన్నికలలో జిల్లాకాంగ్రెసు కమిటీగాని, తాలూకా కాంగ్రెసు కమిటీగాని, అభ్యర్థులను యే ఒక్క- చోటకూడా కాంగ్రెసు అభ్యర్థులను యే గ్రామపంచాయితీ యెన్నికలలో కూడా నిలబెట్టలేదు. అది మొదటి విషయము. (Interruption) పంచాయితీబోర్డు ఎన్నికలు (major issue)

కమ్యూనిష్టు పార్టీతరఫున అభ్యర్థులుగా, లేదా కమ్యూనిష్టుపార్టీ బలపరచిన అభ్యర్థులుగా చాలా గ్రామా దులలో నిలపెట్టాము. కాని న్యాయంగా డబ్బువిషయంలో స్వార్థము నకు చాలాదూరంగా వ్యవహరించే వ్యక్తులను ప్రతీగ్రామంలో చాలాచోట్ల Communist party పేరుతోనో, లేదా Communist party బలపరుస్తూనో చాలా అభ్యర్థులను పెట్టింది. ఆరకంగా తాలూకాకు 25, 30, 40 మందిని, Communist party యీ నాడు పంచాయితీ బోర్డుల అధ్యక్షులుగా యెన్నికలలో తీసుకువచ్చింది. Communist-

Party కి చెందిన అధ్యక్షులు majority గా వున్నటువంటి Panchayat-Boards ప్రతితాలూకాలోనూ వున్నాయి. కాని, యెక్కడైతే యితరులు గెల్చారో, "ఆ గెల్చినవారంతాకూడా మావాళ్లని" చెప్పి, యీనాడు కాంగ్రెస్ ముద్రవేసుకొంటున్నారు. ఒకటిమాత్రం, గుంటూరుజిల్లాలో, కొన్నికొన్నిచోట్ల, "యిది మా పంచాయితీ బోర్డు" అని చెప్పకొంటేమాత్రం వారు చెప్పగల్గేదియేమీలేదు.

అదేవిధంగా దుగ్గిరాల seat కు అని శ్రీ నాగేశ్వరరావుగారు అంటున్నారు. Duggirala seat విషయంలో, General Elections లో Congress కు యెన్ని votes వచ్చినాయో ఆలోచించండి. మొన్న Bye-Election లో Congress కు యెన్ని Votes వచ్చాయో ఆలోచించండి. మాకే యెక్కువ votes వచ్చాయి. కాంగ్రెస్‌కు యెక్కువ votes వచ్చాయో, తక్కువవచ్చాయో ఆలోచించండి. తక్కువ votes వచ్చాయి. ఇది ఒకటేకాదు. ఆంధ్రదేశంలో జరిగినటువంటి యితర bye-elections అన్నిటిలోనుకూడా, ప్రతీ bye-election లోను కూడా, Congress కు తక్కువవోట్లు వచ్చాయి కాని, యెక్కువ వోట్లురాలేదు. అందుకని, మద్యపాననిషేధ సమస్యలోకూడా మేము దుగ్గిరాల బై ఎలక్షను లో గెలిచాం. అది మధ్యపాన నిషేధంయొక్క మహాత్యం అంటే అది చాలా పొరపాటు. అక్కడకూడా Congress కు తక్కువవోట్లు వచ్చాయనేదిమాత్రం గతంలో కంటె యిప్పుడు గమనించవలసిన విషయం.

ఇక మూడవవిషయం. ఇప్పుడు చాలామంది మిత్రులు "మధ్యపాననిషేధము హరిజనులను ఉద్ధరిస్తున్నదని చెప్పారు. ఈ సమస్యతో హరిజనుల కడుపుకొట్టి వారు projects కట్టాలని అంటున్నారు." "ఇది చాలామంది పేదప్రజలకు నష్టమైనవిషయం." అనిచెప్పారు. కాని యీ మద్యపాన నిషేధసమస్యలో కేసులలో యిరుక్కొని Jails లో బాధపడుతూ, లంచాలు యిచ్చుకొంటూ నానా అవస్థలూ పడుతూన్న విషయంకూడా హరిజన వాడలలో పూరిగుడిసెలలో నుంచివచ్చేటటువంటిపేదప్రజానీకం నవ్వుతూందనేవిషయం చాలామంది మిత్రులుయిదివరకే మనవిచేశారు. ఈ మధ్యపాననిషేధం విషయంలో

[Sri M Narayanaswamy] [5th November 1954

యింతగా పేదప్రజలమీద ప్రేమానురాగములు చూపించేటటువంటి మిత్రులుఅనేకమంది "మరి బంజరులవిషయంలో ఏమిటి ఆలోచిస్తున్నారు మీరు?" అని నేను అడుగుచున్నాను. మరి గుంటూరు జిల్లాలో వుండే బంజరుల సమస్యలో హరిజనుల విషయంలోను, పూరిగుడిసెలలో వుండేటటువంటి పేదప్రజల విషయంలోనూ ఈనాడు గుంటూరుజిల్లాలో ప్రధానంగా యేమిజరుగుచున్నది? గుంటూరుజిల్లాలో ప్రధానంగా పల్నాడు, వినుకొండ, సత్తెనపల్లి ప్రాంతాలలో అడవిబంజరులు వున్నవి వేలకొలది యెకరాలు వున్నవి. ప్రతిగ్రామంలోనూ పదియేళ్ళు, ఇరువదియైదు యేండ్లనుంచీ సాగు చేసుకొంటున్నారు జరిమానాలు కట్టుకొంటున్నారు. వారివద్ద B - Forms వున్నవి. అనేకపద్ధతులలో నానా అవస్థలుపడుతూ, వాటిని సారవంతముగా చేసుకొని అనుభవిస్తూఉన్నటువంటి భూముల నుంచి, చివరకు యీనాడు కుమరాపద్ధతిలోనైనా యివ్వకుండా యీ ప్రభుత్వము వారందరినీ గెంటించివేస్తోంది. చాలాచోట్ల కుమరా పద్ధతులలో గతంలో 4, 5 యేండ్లకు leases యివ్వటం జరిగింది. ఈప్రభుత్వం కుమరాపద్ధతికూడా నిషేధించి, forest లో వున్నటువంటి వారందరిని సాగుచేయరాదని నిషేధిస్తున్నది. అందుకనే సత్తెనపల్లి తాలూకాలో బోదనములో సత్యాగ్రహంజరిగింది ఇంకా ఇతరచోట్ల పెదనమ్మరపల్లి ప్రాంతాలలోకూడా ప్రజలకు యీనాడు మరొక మార్గంలేక, భూములను ఆక్రమించుకొని, చివరకు చేలలోనైనా కూర్చొని, భూములను స్వాధీనంచేసుకోవాలనిచెప్పి ప్రయత్నాలు సాగిస్తూ, చేలలోనికి వెళ్ళడానికి సిద్ధమౌతున్నారు. అదేరకంగా పల్నాడుతాలూకాలో, వినుకొండతాలూకాలో, ఈ స్థలాలన్నిటిలో కూడా పది, యిరువదిఐదుసంవత్సరాలనుండి సాగుచేసుకొంటున్నటువంటి వాళ్లను భూములనుండి గెంటివేస్తున్నారు. అయితే యిక్కడ శ్రీ విశ్వనాథం పంతులుగారినిగాని, యింకా కొంతమంది మిత్రులనుగాని కలుసుకోవటం జరిగింది. గుంటూరుజిల్లాలో జరుగుచున్నటువంటి బంజరుల సమస్యా పరిష్కారవిషయంలో మంత్రి కోటిరెడ్డిగారిని, మంత్రి విశ్వనాథంగారినికూడా ఆ బంజర్ల సాగుదార్లతరఫున నిన్ననే కలుసుకొన్నాను. ఆ సందర్భంలో విశ్వనాథంగారుకూడా చెప్పారు. 'Forest విషయంలో కొన్నిసూత్రాలు వున్నవి'. Forest తగ్గిపోతే మనదేశానికి చాలా ప్రమాదంవున్నది. అందుచేత ఆసూత్రాలను పాటించాలి," అని.

సూత్రాలనుపాటించవలసినప్పుడు, యిప్పుడు సత్తెనపల్లితాలూకాగ్రామాల లోనూ, రాయుడుపాలెం గ్రామంలోనూ వ్యవసాయకూలీలు హరిజనులు సాగుచేసుకొనేటటువంటి భూములు వున్నవి. ఆభూముల నుంచి, యీ హరిజనులను, పేదలను, సాగుదార్లను మాత్రము తొలగించారు. ఇప్పుడు 300 యెకరాలు disafforest చేసి, వాటిని రాజకీయ బాధితులకు యివ్వ బోతున్నారు మరి శ్రీ విశ్వనాథంగారు చెప్పిన forest సూత్రాలు యిక్కడ యేమై పోయినాయని చెప్పి, యీ ప్రభుత్వమూ, మంత్రులూ చెప్పాలి. రాజకీయబాధితులు యెక్కడెక్కడైతే వున్నారో, అక్కడ forest ప్రాంతాలలోని రైతులను, సాగుదార్లను కూడా తొలగించి, అక్కడ రాజకీయబాధితులకు, యే వ్యాపారమో చేసుకొంటూ పట్టణవాసాలలో నున్నటువంటి డాక్టర్లకు, లాయర్లకు యివ్వబూని, వారిని యిక్కడకు తీసుకువచ్చి, యీ ప్రాంతాలలోని సారవంతమైన భూములన్నిటినీ, అంటే గతంలో సాగుదార్లు సాగుచేసి, ఫలసాయమునకు అనువుగా తీసుకువచ్చినటువంటి భూములను, (రాయుడుపాలెంలోను, యితర వినుకొండ తాలూకా, భట్టుపాలెం మర్రిపాలెం గ్రామాదులలోని భూములను), రాజకీయ బాధితులకు కట్టబెట్ట తయారు చేస్తున్నది యీ ప్రభుత్వము ! (Interruption - రాజకీయ బాధితులంటే రాజకీయఖైదీలండి.)

రాజకీయ బాధితులు ఎక్కడైతేవున్నారో అక్కడ ఈ ఫారెస్టు ప్రాంతాల్లోకూడా సాగుదార్లను రైతాంగాన్ని తొలగించి అక్కడ ఏ పట్టణవాసాలలో వ్యాపారము చేసుకునో, డాక్టర్లుగానో, లాయర్లుగానో వుంటున్న వాళ్ళను మాత్రం ఇక్కడకు తీసుకువచ్చి ఈ ప్రాంతాల్లో సారవంతమైన భూమిని అంతనూకూడా గతంలో సాగుదార్లు సాగుచేసి ఫలసాయానికి లాయకి అయినవిగా చేసిన భూములను ఈ రకంగా రాయుడుపాలెం లాగానే ఇతర వినుకొండ తాలూకాలోకూడా భట్టుపాలెం, మర్రిపాలెం ప్రాంతాల్లో అంతా కూడా ఇప్పుడు మాజీఖైదీలకు వాటిని యివ్వడానికి తయారవుతున్నది ప్రభుత్వం. అదే రకంగా ఇంకా ఇతర ప్రాంతాల్లో కూడా చాలా చోట్ల ఈ రాజకీయ బాధితులనే పేరుతో నాలుగు, [illegible] పది ఎకరాలనుంచి చేసుకుంటున్నటువంటి వాళ్లను ఈ

భూములనుంచి తొలగించడము జరుగుతోంది. తొలగించడము ఒక విషయము చాలా చోట్ల ఈ భూముల్లో తగాదాలు, కుట్రలు, దెబ్బలాటలు జరుగుతున్నాయనే విషయము కూడా తెలుసు కాని ఈ దెబ్బలాటలు గతంలో సాగుదార్లకు వుండేటటువంటి కూలీలకు, పేద రైతులకు, ఈనాడు రాజకీయబాధితులకు లేకపోతే మరొక భూస్వాములకు ఈ మధ్య చాలాచోట్ల భూముల్లో తగాదాలు జరుగుతున్నాయి. అందులో కారంచేడు కూడా వుంది దెబ్బలాటలు జరుగుతున్నాయి. ఇరుపక్షాలవారూ జైళ్ళలోనూ, ఆస్పత్రులలోనూ కూడా చేర్చ బడ్డారు కాని ఈ నాడు అరెస్టు చేసినది ఎవరిని ? పది ఏళ్ళనుంచి 1947, 1948 నుంచి సాగుదార్లుగా వున్నటువంటి పేద ప్రజలను, సాగుదార్లను ఈ నాడు అరెస్టుచేసి ప్రభుత్వం కేసు నడుపుతోంది. అదే విధంగా నర్సాయపాలెం గ్రామంవుంది. నర్సాయపాలెంలో ఈనాడు పీపుల్సుకోర్టు అని చెప్పి ఈమధ్య పేపర్లలో కూడా వినియుంటారు. నర్సాయపాలెం గ్రామంలో ఇళ్లు తగులబెట్టారు. తగులబెట్టబడితే పోలీసులకు రిపోర్టుచేయడము జరిగింది.

Sri Pragada Kotayya ---on a point of order sir, కోర్టులలో వున్నటువంటి వ్యవహారాలగురించి ఈ సభలో చర్చించడానికి అవకాశమున్నదా ? అధ్యక్షులవారు రూలింగుఇవ్వాలని కోరుతున్నాను.

Sri. M. Narayanaswamy ---నేను చర్చించడము లేదండీ. ఈ రకంగా కేసులోని వివరాలకు పోవడములేదు ఇక్కడ తగులబెట్టబడ్డ విషయాన్ని పోలీసులకు రిపోర్టుచేస్తే దానిమీద action తీసుకోలేదు. ప్రతిగ్రామంలోను అలాంటి అక్రమాలు, అన్యాయాలు జరుగుచున్నప్పుడు గ్రామాల్లో వున్నటువంటి ఇరుపక్షాల అందరిపెద్దలుగా వున్నటువంటి వాళ్ళు ఆలోచిస్తూండే సందర్భంలో ఈ ఆలోచన ఇక్కడ ఒక పీపుల్సుకోర్టు అనిచెప్పి అప్పుడు ప్రభుత్వానికి ప్రగడ కోటయ్యగారే బహుశ రిపోర్టుపంపారు. స్వయముగా వారువచ్చారు. దానిమీదట వెంటనే పీపుల్సుకోర్టు జరుగుతోందని నర్సాయపాలెంలో అనిచెప్పి ఇక్కడనుంచి D. I. G. రిపోర్టురావడం, పేపర్లలో ప్రకటించబడడం జరిగింది. అప్పుడు గ్రామాల్లో పెద్దలుగావున్నటువంటి (అందులోఅన్నిపార్టీలు ఉన్నాయి)గ్రామపెద్దలు అంతాకూడావున్నారు.

[Sri M. Narayanaswamy] [5th November 1954

వాళ్ళనందరినిఅరెస్టుచేయడము, జైళ్ళలో పెట్టడము జరిగింది. ఈనాడు అది ఒక కేసు. దానిఫలితంగా బాపట్లతాలూకాలో రైతాంగము, కూలీలు, స్త్రీలు, పురుషులు ఈ నర్సాయపాలెంలో జరిగిన సంఘటన గురించి ఆశ్చర్యపడుతున్నారు. నిజముగాకూడా. ఇళ్ళు ఎవరుఅయితే దుర్మార్గంగా అక్రమంగా తగులబెట్టారో వాళ్ళు ఈనాడు బహిరంగంగా బజార్లో తిరుగుతున్నారు కర్నూలు బజార్లోకూడా తిరుగుతున్నారు. కాని పెద్దమనుష్యులుగా గ్రామాదుల్లో వున్నటువంటి మామూలు పెద్దలు జైళ్ళలో, ఈనాడు కేసుల్లో వున్నారు. ఈ పరిస్థితుల్లో ఇదిఏమిటి అనిచెప్పి అక్కడ వున్నటువంటి కొంతమంది మిత్రులు జిల్లాకలక్టరును కలుసుకోవడము జరిగింది.

Mr. SPEAKER —You can go to the next point. You have said enough about it.

Sri. M. Narayanaswamy:—— ఇటీవల గుంటూరులో సత్యాగ్రహం జరుగుతున్న ప్రాంతాల్లో ఈ బంజరు భూమి సాగుదార్ల పోరాటసందర్భంలో గవర్నమెంటుకు వ్రాసుకోవడము, చెప్పడము, అనంతరము రైతాంగము ఈ రకంగా భూములకొరకు పోరాడుతున్న సందర్భంలో ఇక్కడ శాసనసభలోవున్నప్పుడే అక్టోబరు 31 వ తేదీన ఒక G.O. కూడా వచ్చింది. ప్రభుత్వం G.O. ప్రకటించింది. బంజరుభూముల G O. తల తోక కొంతవుందని చెప్పి దానిని పదేపదే తిరగేసి, బోర్లేసి చదివాము. చదివితే ఏవో ఇంత ఆందోళన అనంతరము బయటరైతాంగము, శాసనసభ్యులు పత్రికల్లో వ్రాసినఅనంతరము ఇది ఏదో కొంతబాగుపడింది, కొంతనయము అని అనుకున్నాము.

చివరకు ఆ G. O. యొక్క సారాంశము ఏమిటంటే రాజకీయ బాధితులకు వ్యతిరేకంగా అక్కడక్కడ సాగుదార్లు పోరాటాలు, సత్యాగ్రహాలు చేస్తున్నారు. అందుకని బసవరాజుగారు దానికి సంబంధించిన వారిని రాజవుద్యోగస్థుని ఎవరుఅయినాసరే మరి రాజకీయ బాధితులకు జాగ్రత్తగా అక్కడకాకపోతే మరొకచోటైనా భూములు యున్నాయలని చెప్పి జరిగే గవర్నమెంటుయొక్క పోజిషను restore చేయడము జరిగింది తప్ప అంతకుమించి మరేమీ లేదనిచెప్పి కోటిరెడ్డిగారు

ఇచ్చిన వుపన్యాసంలోనే స్పష్టముఅయిపోయింది అందుచేత ఈ బంజరు భూముల సత్యాగ్రహం విషయంలో ఇది దురాగ్రహము అనిచెప్పిగాని, ఇంతటిలో ఎవరోకొంతమంది భూములు ప్రశ్నసాగ్లకుకూడా కంకట వాలెంలో ఆగ్రామ పంచాయితీబోర్డు ప్రెసిడెంటు దీనికి ఏదో సంబంధము వున్నట్లు మనకు ఒకమిత్రుడు చెప్పారు. కాని గ్రామములలో ఎటువంటివాళ్లదగ్గర బంజరుభూమివున్నగా, దానికి వారికి కమ్యూనిస్టు పార్టీకి ఎలాంటి సంబంధంలేదు మేముచెప్పేది ఒక్కటే ఎలాంటి వాళ్ల ఎవరిదగ్గరయినాసరే బంజరులువున్నట్లయితే ఆజిల్లాలోవున్న శాసనసభ్యులు కమ్యూనిష్టుకు సంబంధించిన అందరము కూడా వస్తాము. భూస్వాములదగ్గర, ధనికులదగ్గర వున్నటువంటి బంజరుభూములను, బంజరుభూముల G. O ల ప్రకారము లెక్కకట్టడానికి ప్రగడకోటయ్య గారు అక్కడ మాట్లాడిన వెంకటరమణయ్యగారు ఇద్దరూ కూడా మాతోటివచ్చి బంజరు G. O. అమలుజరపాలని అంటే, శాసన సభ్యులతో ఒక కమిటీ నియమించి ఆ కమిటీలో వారుకూడావుండి ఈలాంటి అక్రమంగా ఎవరిదగ్గర అయితే యీ బంజరుభూములు వున్నాయో దీర్ఘకాలంగా భూస్వాముల దగ్గరవున్నటువంటి బంజరులను తీసుకొని పేదలకు పంచడానికి వెంకటరమణయ్యగారు, ప్రగడకోటయ్య గారు అలాంటి కమిటీలోవుండి పనిచేస్తారా అని చెప్పి నేను వారిని సవాలుచేస్తూ ఇంతటిలో శలవు తీసుకొంటున్నాను.

**Sri C. Subbarayudu**·— అధ్యక్షా! ఈ రోజు మనము చర్చిస్తూవున్నటువంటి విషయము శాసనసభకు ప్రభుత్వము మీాద విశ్వాసమువుందా, లేదా, అని చెప్పేటటువంటి సమస్య. విశ్వాసము లేదు అని చెప్పేటటువంటి మిత్రులు ఆ రామమూర్తికమిటీవారి విచారణ చేసి ఇచ్చినటువంటి సలహాలను శాసనసభాతీర్మానము చేసినతరువాత కూడా వాటిని పాటించలేదనే కారణముతో ఈ ప్రభుత్వం అధికారంలో వుండడానికి వీల్లేదు అని చెబుతున్నారు. ఇది ఈ రామమూర్తి కమిటీ అనేటటువంటి దానిని ఏర్పాటు చేయడము ప్రభుత్వంయొక్క మొదటి పొరపాటు. ఆ కమిటీని ఏర్పాటు చేయడముకాకుండా వారు సమగ్రంగా పరిశీలనచేయడానికి అవకాశము ఇవ్వకుండా వుండడము రెండవపొరపాటు.

[Sri C. Subbarayudu] [5th November 1954

దీని ఫలితంగా ఈనాడు ఆంధ్రదేశంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు అన్నీకూడా తర్జనభర్జనలు చేసుకోడానికి అవకాశం యిచ్చింది. ఇప్పుడు మద్యపాన నిషేధము మంచిదని ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. ఆకమిటీ న్యాయము చేయగలిగిందా, లేదా అనేదృష్టితో చూసినట్లయితే సమగ్రమైన పరిశీలన చేయలేదని ప్రతిఒక్కరు వాళ్ల హృదయముమీద చేయిపెట్టుకున్నట్లయితే అర్థమవుతోంది ఇక రెండవది; పోనీ ఆకమిటీ ఇచ్చిన సిఫార్సుల వారుచెప్పిన ప్రధాన వుద్దేశ్యము ఏమిటి? కంక్లూషను అనేటటువంటి పేరాలో వారుయిచ్చిన రిపోర్టు చదివినట్లయితే అది అర్థమౌతుంది. వారు చెప్పినటువంటి మద్యనిషేధము మంచిది. అయితే అది అమలుపరచడంలో వుండే లోపాలను సరిదిద్ది ప్రస్తుతానికి దీనిని కొంత పరిమితము పెట్టుకొని చివరకు మద్యనిషేధము జీరోపాయింటుకు తీసుకురావలెఅనేటటువంటిది వారు స్పష్టపరుస్తున్నారు. వారి రిపోర్టులో 93 వ పేజీలో ఈ మోస్తరుగా చెబుతున్నారు.

We therefore consider that in place of Prohibition, Andhra shonld adopt a new excise policy, in which the sole objective is minimum consumption where the minimum is regulated so that immediately the goal of temperance is served and ultimately the minimum may tend towardes zero as nearly as feasible. In the old excise policy there was behind the scenes a desire to get as much revenue as possible for the Govt. so that where discretion was allowed under the rule it was found exercised in favour of the renter increasing his sales. This spirit should now be changed under a new excise policy. It is the reduction of consumption that should be the primary aim of excise policy. Revenue should be incidental.

వారిరిపోర్టులో 93 వ పేజీలో ఈమోస్తరుగా చెప్పుచున్నారు.

వీటినిబట్టి అర్థంచేసుకోనండి. వారివుద్దేశములో మద్యపాన నిషేధము సాధించవలెనని స్పష్టపరచారు. అయితే అమలుజరపడములో

[Sri C. Subbarayudu] [5th November 1954

ప్రస్తుతము ఉండేలోపములు పోతవిఅనిఅన్నారు. వారిసలహాలుపాటిస్తే మద్యపానము పెరుగుతుందా? తగ్గుతుందా? అనేది ఆలోచించవలెను. దీనిని తగ్గించడానికి సాధ్యమౌతుందా? Prohibition మంచిది అని చెప్పుతు కల్లుఅనేది రేషనింగుచేయాలి అనడము హాస్యాస్పదము అవుతుంది. అది ఎలాగు అమలుపెట్టగలము? స్వీడన్ దేశములో 40 సం॥రాల క్రితము ప్రయత్నించి విఫలమై అది రద్దుచేయవలసివచ్చింది. ఇది ఒక దురభ్యాసము. దానినుంచి తప్పించుకొనడము చాలా కష్టము. వస్తువు కంటికి అగుపడకుండ చేయవలయును. ప్రభుత్వము ఇంతవరకు ఈపనిమాత్రము చేయడములేదు శిక్షించడమేకాని దొంగ సారాబట్టీలను, చెట్లగీతలను అరికట్టడానికి ప్రయత్నములేమి ఆంధ్ర ప్రభుత్వము చేయలేదు. చేయడానికి పూర్తిగా అవకాశము లేక పోవచ్చును. అయితే పట్టుదలఅయినా చూపించలేదు. మంచికి కాల పరిమితిలేదు. సత్యము చాలామంది చెప్పడములేదంటే సత్యము వదల గలమా! లోపములు చట్టములో నుండవచ్చును. ఆశయాలలో, ప్రయత్నాలలో అది అడ్డము ఎలావస్తుంది? గనుక మిత్రులందరుకూడ ఆ దృష్టితో ఆలోచించి ప్రధానఆశయాన్ని అందరు ఒప్పుకొన్నప్పుడు అమలుపరచి దానిని సరిదిద్దే ప్రయత్నాలుచేస్తే మనము సేవచేసినవారు అగుతాము. సంఘాన్ని ముందుకు నడిపించినవారం అవుతాము. శాసనసభ నిర్ణయముచేసినదిగదా అంటున్నారు. గవర్నరు ప్రసంగము చర్చమీాద అమెండ్మెంట్లు ఇవ్వడము, చర్చించడము, అవి వీగ డము జరిగింది. ఈసభ నిరూపణము చేసుకొనగలిగింది. ఆ చర్చలలో ప్రభుత్వముయందు నమ్మకములేదు అనేమాట ఋజువయ్యింది. ప్రభుత్వము రాజీనామా పెట్టవలెను. లేకపోతే confidence ఓటు అయినా తీసుకొనవలసివుంటుంది. ఈ సమస్యపైన నామటుకు Prohibition మంచిదే అని నా అభిప్రాయం. నిన్నటిదినము గవర్నరు అడ్రసుమీాదకూడ సభఅభిప్రాయము తెలిపింది. మిత్రులు రాజకీయాలను ప్రక్కనుపెట్టి దేశదృష్టి ప్రజలదృష్టి ఆలోచించి మద్యపాన నిషేధము జయప్రదము చేయడానికి సర్వవిధములా ప్రయత్నము చేయవలెనని మనవిచేస్తున్నాను.

Sri A. Venkatarama Raju:—అధ్యక్షా! ఇప్పుడు మన ముందున్నట్టి ఈ అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని కారణములు

[Sri A. Venkatarama Raju] [5th November 1954

చెపుతున్నాను. మీకు నేను కారణాలను చెప్పబోయేముందు శ్రీ మూర్తి రాజుగారు ఉపన్యాస సందర్భంలో తీసుకు వచ్చిన ఒకటి రెండు సమస్యలను గురించి చెప్తుతాను. ఒకటి ఎన్నికల సందర్భాలలో కల్లు త్రాగిస్తామని చెప్పే సభ్యులు ఇప్పటికైనా మరచిపోతారని అన్నారు. గాని ఎన్నికలలో ఏ సభ్యులుకూడ ఆ మాట చెప్పలేదని నేను మనవి చేస్తున్నాను. కాంగ్రెసుప్రభుత్వములో రెవిన్యూమంత్రిగాను, మద్యపాన నిషేధం మంత్రిగాను ఉన్న కళా వెంకట్రావుగారు ఎలెక్షన్కు పదిరోజులున్నవనగా నీరా ఉంటే బాగుంటుందని చెప్పిన మనిషి ఓడిపోయినారని చెప్పతున్నాను. అదేరకముగా గాంధీగారిని గురించి ఆయన చెప్పారు. గాంధీగారు బ్రతికివుంటే దేశమంతటా మధ్యపాన నిషేధము ఏర్పడివుండేది అన్నారు. గాంధీగారు అసెంబ్లీలో ప్యాసు చేసిన తీర్మానము తోసివేయమని చెప్పరు అలా త్రోసివేయడము ప్రజాస్వామికమని, మా అందరికి ఏూపద్ధతులను నేర్పమని చెప్పమని మూర్తిరాజుగారికి చెప్పతున్నాను. ఈ విషయములో మనముందున్న సమస్యఏమిటి? శాసనసభ చేసినతీర్మానముధిక్కరించడమా? రామూర్తి కమిటీ రిపోర్టు అంగీకరించడమా ? ఇప్పుడు ప్రధానమైన సమస్యలు, అటువంటి ప్రభుత్వము ఈ నాడు ఆంధ్ర దేశములో పరిపాలనచేయడానికి, అర్హతలేదని చెప్పడానికి మేము ఈ సమస్యను ముందుకుతీసుకువచ్చింది. అసలు Prohibition సమస్యలో మదరాసు రాష్ట్రములో విశ్వనాధము గారు నాయకులుగా నున్నారు. అప్పుడు ఎవరు చెప్పలేదు. ఈ సమస్య పునరాలోచించవలసిన పరిస్థితులలో నున్నదని ఆ రోజున వారు చెప్పారు. ఆ పునరాలోచన సమస్యను ప్రధానమైన సమస్యగా తీసుకొని ఆయన పట్టుదలతో ఈ కమిటీ ఏర్పడిందని నా అభిప్రాయము. కమిటీ ఒక అభిప్రాయము ప్రకటించింది. ముఖ్యముగ సంజీవ రెడ్డిగారుకూడ చెప్పేరు. ఈ సమస్యలోకూడ విశ్వనాధంగారు రామూర్తి కమిటీ గురించిగాని, దానిపరిశీలన గురించిగాని ఏమిజరిగింది ఈ నాటికీ చెప్పలేదు. ఆంధ్ర దేశములో యిది fail అయింది కాబట్టి ఏమి చేయడానికి లేక ఈ ప్రభుత్వము యిరుక్కుపోయి ఏమిచెప్పలేకుండా ఉంది,

ముఖ్యముగా గత ప్రభుత్వములో ఐదు సంవత్సరముల పరిపాలన చేసింది ఈ కాంగ్రెసు మంత్రివర్గము, పెద్దపెద్ద నాయకులు, మంత్రివర్గము

[Sri A. Venkatarama Raju] [5th November 1954

ఓడిన కారణములు ఎన్నికలలో తెలిసినవి. మదరాసులో Democratic Front ను ప్రకాశంగారు ఏర్పాటుచేసి పెద్దపెద్దవారిని ఏ విధముగ ఓడించారో చెప్పారు. అయన వృద్ధులు కాని ఈ రోజున వున్న పరిస్థితులు వేరు. మంత్రివర్గము ఏర్పాటు చేసినపుడు ఆ సందర్భంలో బయటకి వచ్చింది ఆశ్రితపక్షపాతము పర్మిట్లమ్మకము ఈ సందర్భంలో అవి చెప్పనవసరము లేదు ఈ నాడింకా ఆ రూపము దాల్చలేదుగాని ఆ మార్గములోనే ఉన్నదని చెప్తున్నాను

ఉదాహరణకు బంజరు భూములసమస్య వున్నది 18 సంవత్సరాలుగా బ్రిటిషు ప్రభుత్వకాలంలో రిజిష్టరు అయినవి Harijan field labour societies తూర్పుగోదావరిజిల్లా, రాజోలు తాలూకాలో వున్నాయి. 1948 లో వాటిని కళా వెంకట్రావుగారు మంత్రిగా వుండి కమ్యూనిష్టు సొసైటీలనే సాకుతో నిషేధించారు. మళ్ళీ తిరిగి 1952 లో ఉమ్మడి రాష్ట్రంలోను, ఆంధ్రరాష్ట్రం వచ్చినాక కోటిరెడ్డిగారి దృష్టికి వీటిని తీసుకువెళ్ళాం. అయినప్పటికీ దీన్నిపట్టించుకోలేదు వాయిదా వేస్తూ వచ్చారు. 1954 ఏప్రిల్ నెలలో ఆ నిషేధాన్ని తొలగించారు. బంజరు భూములను పంచే సందర్భంలో ఈ నిషేధాన్ని పురస్కరించుకుని వీటికి ఇవ్వవచ్చునని చెప్పాము. తిరిగి 1948 ఈ సొసైటీలకు మారుగా వేటిని rigister చేసినారో అదే societies కు తిరిగి లంకలను ఇవ్వడం హరిజనోద్ధరణ కార్యక్రమాన్ని ఆ రూపంగా తీసుకు రావడానికి ప్రయత్నించడం దృష్టిలో పెట్టుకుంటే ఆశ్రిత పక్షపాతం ఏరూపంలో పోతున్నదో ప్రకాశంగారు గుర్తిస్తారని ఆశిస్తున్నాను. రాజోలుతాలుకాలో జిరాయితీదారు Ch. PedaSuryanarayanaraju550ఎకరాలను Grow More Food పేరుతో ఆక్రమించారు. ఎనిమిది సంవత్సరాల కాలంలో ఒక అంగుళం భూమి కూడా ఆయనసాగు చేయలేదు. 1952వ సంవత్సరం వచ్చినాక బంజరు భూముల ప్రకటనకులోబడి ఒక సొసైటీద్వారా హరిజనులు వందమంది 1-20 సెంట్లు తీసుకుని సాగుకు లాయికీ అయిన పరిస్థితులకు తీసుకు వచ్చారు. ఈభూమిని సూర్యనారాయణరాజుగారికి ఇస్తారని వదంతులు బైలుదేరినాయి. దీనిమీద ప్రభుత్వం ఏమిచేయబోయేది తెలియడం లేదు. ఇందులో కూడా ఆశ్రిత పక్షపాతం వున్నది. దేవుడిసమస్య కూడాచర్చకు వచ్చింది. దేవుడు లేడని కమ్యూనిష్టులు అంతా

అంటునా వు. దేవుడున్నాడనే వాళ్లు ఎన్నివేలఎకరాల దేవుడిభూములను ఏకార్యక్రమం చేయకుండా గుటకాయస్వాహా చేస్తున్నారో జాబితా యిస్తాను వరదాచారిగారికికావలిస్తే దేవునిపూజపరకంగాసాగుతున్నదో అర్థం అవుతుంది. ప్రకాశంగారు అందరికిపెద్దలే గురుతుల్యులు వంటి వారు. రామమూర్తి కమిటీ రిపోర్టుమీద వార్తేరులో తీర్మానం ప్యాసుచేసినపుడే ప్రకాశంగారు రాజీనామా చేయవలసింది. ఆరకంగా వారు చేయలేదు. కనీసం ఇప్పుడైనా తీవ్రమైన పరిస్థితులు ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడ్డ సందర్భంలో పచ్చి అబద్ధాలతో ప్రజాస్వామికాన్ని మింగి వేస్తున్న సమయంలో వోటింగుకు రాకుండా రాజీనామా ఇవ్వడం ప్రకాశం గారికి మంచిదని ప్రకాశంగారికి మనవి చేస్తున్నాను. అట్లా కాని పక్షంలో మేమే ఓడించవలసి వస్తుందని మనవి చేస్తున్నాను. రేపు మనం తిరిగి వచ్చేసరికి ప్రకాశంగారి మంత్రివర్గం రాజీనామా ఇచ్చి భవిష్యత్తులో ప్రజాస్వామికానికి సరియైన మార్గం చూపిస్తారని కోరుతూనేను విరమిస్తున్నాను.

Sri L. Lakshmana Dass:—అధ్యక్షా, ఈ ఆరు రోజులనుంచి జరుగుతున్న చర్చలు చూస్తూంటే ఆంధ్రశాసనసభ్యులు ఎంత వెనుకకు పోతున్నామా అనిపిస్తుంది. ముఖ్యంగా, ప్రభుత్వం శాసనసభ చేసిన తీర్మానాన్ని ధిక్కరించింది అని చెబుతున్నారు. ప్రతిపక్షములు గుండె మీద చెయ్యి వేసుకుని, ఎవరు శాసనసభ చేసిన తీర్మానాలను ధిక్కరించడానికి ప్రయత్నించి అల్లకల్లోలానికి కారణమైనారో అని అడుగుతున్నాను. నిన్నగాక మొన్న ఈ విషయం మీద తీర్పు ఇచ్చిన సంగతిమరచిపోకూడదు. కేవలం ఈప్రభుత్వం ఆతీర్మానాన్నిధిక్కరించింది. కాబట్టి ఇది పోవాలి అనిచెప్పుకోడానికి ఇది ఒక ఉపసాకు దొరికింది. కాని ఈ ప్రభుత్వం ఈ ఒక సంవత్సరంలో చేసిన ఘనకార్యాలు ఏప్రభుత్వం చేయగలుగుతుంది అని అడుగుతున్నాను.

ఇప్పుడు రామమూర్తికమిటీ ఎందుకు వేయవలసి వచ్చింది అని దీర్ఘంగా ఆలోచిస్తే దీనిలో ముఖ్యంగా వున్నది మాజీ గీతపనివారి సమస్య. దేశంలో కల్లుదుకాణాలుపెట్టాలి అనేది భారతదేశం ఏనాడు అంగీకరించదు. బ్రిటీషు ప్రభుత్వంలోతప్ప అంతకుముందు ఎప్పుడు భారతదేశంలో కల్లుదుకాణాలు పెట్టుకున్న ప్రభుత్వం ఏనాడు

[Sri L Lakshmana Das] [5th November 1954

లేదు బ్రిటిషుప్రభుత్వంవచ్చి దేశంలో కల్లుదుకాణాలు పెట్టిన సంగతి మనం మరచిపోకూడదు. ఈమాజీగీతపనివారల విషయంలో కూడా ప్రభుత్వం ఏ మాత్రము అశ్రద్ధ చేయలేదని చెబుతున్నాను ఈ సమస్యపై ప్రభుత్వం పోనాలనుకునే వెంకటయ్యగారు ఒక పథకం వేసారు. ప్రభుత్వం ఒక కమిటీవేసింది. నిజంగా ఈపథకం సమగ్రంగా అమలు జరిగితే రైతాంగానికి ప్రతి ఒక్కరికి వెంకటయ్యగారు మేలు చేసినవారు అవుతారు. ఈ పథకం చాలా ఉపయోగకరమైనది మాజీగీతపనివాళ్లకు వృత్తికల్పించడమేకాకుండా దేశంలో నిరుద్యోగ సమస్య బాగుపడడమే కాకుండా ఆర్థికంగా కూడా ప్రభుత్వానికి లాభకారిగా వుంటుందని తెలుస్తోంది ఈ స్వల్ప విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈశాసనం సక్రమంగా అమలు చేయలేకపోయింది అనుకుని ప్రతి పక్షం తీసుకున్నచర్యను దేశం ఆమోదించదు అని కూడా మనవిచేస్తున్నాను. నాగిరెడ్డిగారు, లచ్చన్నగారు, P. V. G. Raju గారు గమనించవలసిన విషయం మరొకటివున్నది. మనది నూతనమైన ఆంధ్రరాష్ట్రం మనం దినదినాభివృద్ధిచెంది విశాలాంధ్ర స్థాపించేయత్నం చేయవలసిన సమయంలో అల్లకల్లోలానికి తావు ఇస్తే మనకు, మనపై ఆశపెట్టుకున్న వారికి మహాపకారం చేసినవారం అవుతాము కనీసం రెండు సంవత్సరముల వరకైనా ఈ ప్రభుత్వాన్ని బలపరచవలసిన అవసరంవుంది. మన అదృష్టవశాత్తు దేశానికి పెద్ద మార్గదర్శియైన ప్రకాశంగారు విశాలాంధ్ర స్థాపించడానికి పూనుకుని ప్రధానమంత్రిగా ఉండడం సామాన్యమైన విషయంకాదు. ఇది అందరూ గమనించాలి. రాజకీయాలకు తావులేకుండా సుదీర్ఘంగా ఆంధ్రరాష్ట్రం ఏవిధంగా అభివృద్ధి చేసుకోగలమో ఆలోచించి ప్రకాశం గారి ప్రభుత్వాన్ని అన్నిరాజకీయపక్షాలు, రాజకీయభేదాలు మరచి ప్రస్తుతానికి ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వ్యవహరించితే తప్పకుండా విశాలాంధ్ర సవ్యంగా సాధించగలము. మనపై ఆశలు పెట్టుకున్న లక్షలాది ఆంధ్రప్రజను విముక్తిచేసివారం అవుతాం. ఇప్పుడు మనం చూస్తున్నాం. అప్పుడే ప్రక్కరాష్ట్రాలలో వున్న ఆంధ్ర జాతిని అక్కడి రాష్ట్రప్రభుత్వాలు ఏవిధంగా హీనంగాచూస్తున్నారో పర్లాకిమిడిలో జరిగిన సంఘటన విషయంమాత్రం మరచిపోకూడదు. మనం ముందు వారికి మార్గదర్శకంగా వుండాలని మనవిచేస్తున్నాను. మొట్టమొదటవచ్చిన శాసనసభ్యులైన మనము చాల జాగ్రత్తగా

[Sri L Lakshmana Das] [5th November 1954

వ్యవహరించి ఆంధ్రజాతికి సంతోషము కలిగించే విధంగా మన కార్యక్రమం జయప్రదంగా సాగించడానికి చాల అవకాశాలుంటాయి మనకు ఏ రాజకీయసమస్య వచ్చినాసరే పరిష్కారము కావాలంటే ప్రభుత్వం వుండాలి ప్రభుత్వం సక్రమంగా నడుస్తుందనీ, క్రమంగా అన్ని సమస్యలను పరిష్కరించగలదని మాత్రం మీ దృష్టికి తీసుకువస్తున్నాను కల్లుదుకాణాలు పెట్టినంతమాత్రాన ప్రభుత్వము క్రమంగా పనిచేయడం లేదనగలమా? అందుచేత ప్రభుత్వం దేశంలో అరాజకానికి తావిచ్చే పనులు చేస్తుంటే దానిని దింపడానికి ప్రయత్నం చేయవచ్చును. కాని ప్రభుత్వంమీద మీ రటువంటి ఆరోపణ చేయడానికి అవకాశంలేదని నాకు తెలుసును. అందుచేత యీ ఒక్క సాకుపట్టుకొని ఆంధ్రజాతియొక్క భవిష్యత్తును మరువవద్దని హృదయపూర్వకంగా మనివి చేస్తున్నాను. మనమందరం ఆంధ్రులం. రేపు విశాలాంధ్రను సాధించాలన్నా ఆంధ్రజాతిని రక్షించాలన్నా మనం తప్పకుండా యీ ప్రభుత్వాన్ని బలపరచితీరాలి. అంటే రెండు సంవత్సరాలవరకు రాజకీయపు కొత్తులను కట్టిపెట్టి రెండు సంవత్సరాల తరువాత రాజకీయపుకొత్తులు, రాజకీయపక్ష ప్రోగ్రాములు దేశంలో పెట్టుకోవచ్చును. ప్రజలు ఏపక్షాన్నిపంపిస్తే వారే పరిపాలన సాగించవచ్చు. తప్పేమీలేదు. అందరం ఆంధ్రులమే. కమ్యూనిస్టులలో చాలమంది కష్టపడి పనిచేసేవారే అందులో గోవిందరావుగారు నాతో చదువుకున్నారు. వారంటే నాకు చాల అభిమానము. కాని కమ్యూనిస్టుల నియంతృత్వ పరిపాలన మంచిదికాదు. ప్రజాస్వామ్యము యెడల వారికి నమ్మకములేదు. అందుచేత యిలాంటి చిన్నచిన్న విషయాలగురించి తగువులాడడం మంచిపనికాదు.

తరువాత వెంకటయ్యగారు ఒక పథకంయిచ్చారు. దానిని అమలుపరచడానికి ప్రతి ఒకశాసనసభ్యుడు పూనుకొందాం. ముఖ్యంగా గౌతులచ్చన్నగారికి ఒక విషయం మనవిచేస్తున్నాను. వాళ్ళ K. L. P. పార్టీనాయకులైన రంగాగారుసారాకొట్లుపెట్టడానికి ఒప్పుకోరు. ఎందుచేతనంటే రంగాగారు దేశంలోవున్నటువంటి రైతాంగానికి సామాన్య ప్రజానీకానికి మహానాయకుడు. నిజంగా ఆయన ఒక రైతుబాంధవుడని చెప్పకతప్పదు. వెంకటయ్యగారి పథకాన్ని అమలుపరుచ[illegible]నుకుంటామని ప్రభుత్వంవారు తమఉద్దేశాన్ని తెలియచేశారు. [illegible] లచ్చన్నగారు ఈ అవిశ్వాసతీర్మానాన్ని ఉపసంహరించు

Sri L Lakshmana Das] [5th November 1954

కోవాలని ఆంధ్రజాతియొక్క భవిష్యత్తు దృష్టిలోనుంచుకోవాలని హృదయపూర్వకంగా మనవిచేస్తూ విరమిస్తున్నాను

Sri. G. Anjaneyulu —అధ్యక్షా, నాముందు మాట్లాడిన మిత్రులలో చాలమంది ప్రధానంగా గాంధీగారిసిద్ధాంతాన్ని ప్రకాశం గారి నాయకత్వాన్ని నూతనంగా సంపాదించిన ఆంధ్రరాష్ట్రాన్ని యివన్నీ తీసుకువచ్చి యివాళ మనముందు శాసనసభ ముందుపెట్టి మళ్ళీ ఏదో కొత్తఎత్తుగడతో ఉపసంహరించుకోవాలని చెప్పు తున్నారు ఐతే వీరికి గాంధీగారి నాయకత్వంమీద ప్రకాశంగారి ప్రభుత్వంమీద నూతనంగా ఏర్పడిన ఆంధ్రరాష్ట్రాన్ని నిలబెట్టు కోవడానికి సక్రమమైన కార్యక్రమం అమలుపరచాలనే తహ తహ ఎంతవరకువుందో పరిశీలించమని కోరుతున్నాను ఎందుకంటే గాంధీగారి ప్రధానమైనటువంటి శిష్యుడుగావున్న నెహూ్రగారి రాష్ట్రంలోనే ప్రొహిబిషనును అమలుపరచలేదు అక్కడ పనికిరాని మద్యనిషేధచట్టం యిక్కడ ఎందుకువుంచాలో అర్థంకావడంలేదు. తరువాత ప్రధానంగా ప్రకాశంపంతులుగారు ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తొలి సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రదేశంలో అందరికీ తిండి గుడ్డ, యిల్లు సమస్యలను తీసుకుని పరిష్కారంచేస్తానని చెప్పి కూర్చున్నారు నిజంగా వారు ప్రధానమంత్రిగా వచ్చిన తరువాతయినా యీ మూడూ లభిస్తాయనిఆశించాను మొన్న వాల్టేరుసమావేశంలో యిదేమాదిరి తీర్మానం వచ్చినపుడు సారాబుడ్లు Station లో వున్నాయి. సీళ్ళు వూడతియ్యాలని చెప్పారు యిప్పుడు వెంకటయ్యగారి proposal తీసుకువచ్చి మీముందుపెట్టారు ఇది గమనించాలని కోరుతున్నాను. విశ్వనాథంగారు ప్రతిపక్షంలోవున్నపుడు enquiryకమిటీవేసిప్రొహిబిషను తీసివేయాలన్నారు.

విశ్వనాథంగారుమంత్రిగావచ్చినతరువాత మద్యపాననిషేధంగురించి ఆలోచించాలన్నారు. సాంరి రామమూర్తిగారి అధ్వర్యాన ఒక కమిటీని వేశారు. ఆ కమిటీని వేయడానికి ప్రధానంగా విశ్వనాథం, ప్రకాశం పంతులుగార్లే కారణం అని నానమ్మకం. ఆకమిటీ శిపార్సులను ఎందుకు తృణీకరించిరని అడుగుతున్నాను. మంత్రివర్గం తాము వేసిన కమిటీ

సిఫార్సులను అమలు చేయకుండా వుంటే తాతగారనవచ్చునుకుంటాను. ప్రకాశంపంతులుగారు, విశ్వనాథంగారువూరుకున్నారంటే ఆశ్చర్యంగా వున్నది ఈ మంత్రివర్గం నిజంగా resign చేసి ప్రజల్లో నిలబడాల్సినది. నిజంగా వారికిదమ్ముంటే ఈ సమస్యపైనగాని మరేసమస్యపైనగాని మంచిపనికోసం రాజీనామా యివ్వగలమని రొమ్ముమీద చెయ్యివేసి చెప్పమని సవాలుచేస్తున్నాను. వరదాచారిగారు చెప్పారు, 3 సంవత్సరాలు సరిపోదు, ఏమిచెయ్యగలం అని నేను చెప్పేదేమిటంటే 3 సంవత్సరాలు మీరు చేశారు రెండుసంవత్సరాలు ప్రతిపక్షానికి చాన్సుయివ్వండి దమ్ములుంటే, చేసిచూపిస్తాం అని సవాలుచేస్తున్నాను ఇంకొక చిన్నవిషయం మీదృష్టికి తెస్తున్నాను. వరదాచారిగారు పంచ మహాపాతకముల ప్రసక్తి తెచ్చారు. దేవతలతరంలోనే మహాపాతకాల్ని పారదోలడం సాధ్యంకాలేదు. ఈ పంచమహాపాతకాన్ని దేశంలో లేకుండా మద్యపాన నిషేధాన్ని అమలు పరచడానికి మా ప్రాంతానికి వేములకూర్మయ్యగారు వచ్చి ప్రారంభోత్సవం చేస్తూ ఒక బొమ్మకి అగ్గిపుల్ల అంటించి మద్యపిశాచి నశించిందన్నారు. కాని గత ఎన్నికలలో ఆ పిశాచానికి వారి మంత్రివర్గం ఆహుతి అయిపోయింది. గాంధీగారి సిద్ధాంతాల్ని వల్లించే మిమ్మల్ని ఒక విషయం అడుగుతున్నాను గాంధీగారి సిద్ధాంతాలమీద నమ్మకంవున్న మీరు రెండువేల రూపాయలు, 1500 రూపాయల జీతం ఎందుకు తీసుకుంటున్నారు? గాంధీగారు బ్రతికుంటే దానిగురించి సత్యాగ్రహం చేసేవారని నేను అనుకుంటున్నాను. వాంచూగారి రిపోర్టులో ప్రొహిబిషను రద్దుచేసి ఆర్థిక పరిస్థితి బాగుపరచుకొమ్మని వుంది ప్రకాశంపంతులుగారు రాజగోపాలాచారిగారిని సవాలు చేస్తూ అందరిని కల్లు త్రాగమనికాదు. ప్రొహిబిషను ఎత్తివేయడంవల్ల ఆర్థికపరిస్థితి బాగుపడి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోడానికి చూడాలన్నారు.

నిజంగా శాసనసభ్యులలో ఒకకమిటీని వేయండి అని ఎందుకన్నానంటే, ప్రతిపక్షసభ్యులు త్రాగుడుకు అలవాటుపడినారని అంటున్నారు. దానివిషయమై ఎవరు తాగుతున్నారు, ఎవరులేదు అని విచారించి తెలుసుకోడానికి ఒకకమిటీ వేయమంటున్నాను. మద్యపాన నిషేధమంత్రిగారు ఇక్కడ ఉన్నట్లయితే, ఈ సభ్యులలో ఎవరెవరు త్రాగుతారో విచారణ జరగవలసిందని కోరుతున్నాను. నిజాలు బయట

Sri G. Anjaneyulu] [5th November 1954

పడుతాయి. ఏదోగాంధీగారి సిద్ధాంతాలమీద విశ్వాసమున్నట్లు చెప్పుతున్నారు. కాని నేనుకొన్ని నిదర్శనాలుచెప్పతున్నాను బందరుమునిసిపల్ ఎన్నికలలో, కాంగ్రెసువాదులు సారాయి తీసుకువచ్చి, ఆ సారాసీసాలు జీపుకారులలో పెడుతుంటే మేము స్వయముగాపట్టుకొని prohibition department కు వప్పగిస్తే ఒకరైనావచ్చి పట్టుకోటానికి సాహసించలేకపోయారు. వచ్చిపట్టుకోటానికి ఎవరికీదమ్ములు లేకపోయాయి. ఎందుకంటె వీరికి కాంగ్రెస్ప్రభుత్వము అండగానున్నదని, వీరిని ప్రభుత్వము రక్షిస్తుందని, బహిరంగంగా చెప్పకొంటారు. ఇదీ జరుగుతున్న విషయం. కోటిరెడ్డిగారు బంజరుభూముల పంపకంవిషయంలో ఏవేవో సహాయంచేస్తున్నామని చెప్పారు. కాని ఈ మంత్రివర్గమేకనుక ఈ రెండేళ్ళు ఉన్నట్లయితే నేను చూపించిన కేసును వారు సరిగా enquiry చేసి పట్టుకోగలిగినట్లయితే వారి నిజాయితీ రుజువవుతుందని చెప్పుచున్నాను. బందరులో Hospital గురించి మీముందు తీసుకువచ్చిపెట్టాము. కాని ఆ Health Officer ఈవేళ Deputy Director అయిపోయినారు. ఇక ఆ Medical Officer ఏమిఅవుతాడో తెలియదు.

మోపిదేవిలో ఉన్నటువంటి Medical Officer కూడ సంజీవరెడ్డిగారు చెప్పినట్లు చేసినట్లయితే ఇంకొక Deputy Director అవ్వేవారేమో! ఆయనను enquiry చేయకపోగా ఆయన ఇంటికి సంజీవరెడ్డిగారు పార్టీకిపోయినందువల్ల అతను ఈరోజువరకు రాష్ట్రాన్ని ఏలుతున్నాడు. ఆయనను గురించి, ఆయన ఏవిధంగా లంచాలు తీసుకొంటున్నది, patients ను, ఆయాలను బహిరంగంగా పట్టికొడుతున్నది, ఇదంతా అసెంబ్లీలో చెప్పాము-ఏమిజరిగింది ? ఒక Medical-officer చేయవలసినపని ఇదేనా. తరువాత బంజరుభూముల హడావిడి వచ్చినతరువాత, గుంటూరుజిల్లాలో కొంతమంది భూస్వాములు అక్కడ 7 వేలు, 8 వేల ఎకరాలు భూములు అమ్ముకొని క్రిష్ణాజిల్లా కైకలూరు, పెదలంక, నాగన్నచెరువు వగైరా గ్రామాలకువచ్చి, అక్కడ ఉన్నటువంటి గ్రామాధికారులు Field Labour Co-operative-Society ప్రెసిడెంట్లు అంటె జిల్లాకాంగ్రెస్ కమిటీమెంబర్లు, ఏకమై వందలకొలది రూపాయలు లంచాలుతీసుకొని అదివరకు భూములలో ఉన్నవారిని తొలగిస్తూఉంటే, మేమురిపోర్టుచేశాము. ఈ విషయములో

enquiry జరపండి అన్నాము. Enquiry 7 తేది, 8 వ తేది వాయిదా వేసి మమ్ములను రమ్మని చెప్పికూడ ఆనాటికి కోటిరెడ్డిగారు కొల్లేరు లంకలో enquiry కి వస్తే కైకలూరువద్ద మాట్లాడుకొన్నారు. మేము తీరా enquiry కి గాను మా పుస్తకాలు, మా నంబర్లు అన్ని తీసుకువచ్చి సిద్ధంగాఉండగా, మావద్దకు ఆయుధాలతో పోలీసువాళ్లను పంపించారు. మా వద్దకు 6 గురు పోలీసులు, ఒక S I వచ్చారు. ఏమండి మీరు ఈ విధంగా చేస్తున్నారని వారిని అడిగితే, మాకు telegram వచ్చిందని చెప్పారు. అప్పుడు అక్కడికివచ్చిన ప్రజలందరు ఆశ్చర్యపోయారు అక్కడ 11 సొసైటీలకు సంబంధించి, 16 వేల, 20 వేల యకరాల బంజరుభూముల గురించిన సమస్యలున్నాయి. అక్కడ రైతులు తామే స్వయముగా పండిస్తూ, అక్కడి కరణము గారికి పండినదాంట్లో సగము ఇవ్వవలసి వుంటుంది ఆ సంవత్సరము ఏమయినా పండకపోయినా అది గమనించకుండా యివ్వలేమనిజెప్పో, లేకపోతే, ఎవరైనా ఎక్కువ లంచం ఇస్తే భూమిని అన్యాయము చేశావని, పెద్దలంక కరణంగారు అక్కడినుంచి ఆ రైతును తొలగించి ఇంకొకరికి ఇస్తుంటారు. తరువాత నాగన్నచెరువులో ఒక సొసైటీ ఉంటే, ఆ సొసైటీలో ఇద్దరు ప్రెశిడెంట్లు తగాదాపడి ఒక్కొక్కరు లంచాలు తీసుకొని – ఇద్దరూదొంగలే – ఆ ఇద్దరును, సోంపురము మునసబు ఈ ముగ్గురుకలసి చివరకు వాదులాడుకొన్నారు. దానికి కాంగ్రెసు, కమ్యూనిస్టులు ముద్రవేశారు. చివరకు ఈ విషయము కృష్ణాజిల్లాలోని "నవీనఆంధ్ర" అనే పేపరులో ప్రచురింపబడింది. అందులో బందరు M. L. A. నాయకత్వాన ఈ భూములను దురాక్రమణ చేస్తున్నారని వ్రాయబడింది.

(At this stage the Deputy Speaker occupied the chair)

**Mr. Deputy Speaker:**—మీకు నా bell వినపడుతూందా ! అయితే కూర్చోండి.

**Sri G. Anjaneyulu:**— కనుక ఒకఅక్షరములోకూడ విశ్వాసం లేని ఈ ప్రభుత్వాన్ని వెంటనే తొలగించాలని మనవిచేస్తూ విరమిస్తూ ఉన్నాను.

[5th November 1954

Sri T. Mallayya — ఉపాధ్యక్షా, తలవని తలంపుగా నాకు ఈ అవకాశము ఇచ్చినందుకు మీకు నా కృతజ్ఞతను తెలుపుతున్నాను. ఇప్పుడు కల్లుంగళ్ళు గురించి బ్రహ్మాండమైన ఆందోళన జరుగుతున్నది. ఈ ఆందోళన ఎవరికోసం జరుగుతున్నది? రాజకీయపార్టీలకొరకా? లేక బీదవాళ్ళకొరకా? అనేది ప్రధానంగా ఆలోచించవలసిన విషయం. ప్రజలకోసమై మేము వాదులాడమని అంటున్నారు. ఐతే Prohibition లో ఉన్నటువంటి సూత్రమేది? బీదలను ఆర్థికంగా బాగుచేయడమనేది దానియొక్క ముఖ్యమైనటువంటి సూత్రము ఈ Prohibition కు పూర్వము బ్రిటిష్‌వాళ్ళకాలములో ఈ కల్లుంగళ్ళ నుంచి 17 కోట్లరూపాయలు ఆదాయము వస్తూయుండెనని మనకు తెలుసును. ఈ 17 కోట్ల రూపాయలు ఇందులో ఉన్నటువంటి Abkari tax యొక్క incidence ఎవరిమీద ఉండేది? తాగేవాళ్ళమీద ఉండేది. దీన్ని త్రాగేవాళ్ళే కట్టుకోవాలి వీరు చెల్లించే మొత్తంలో 17 కోట్ల రూపాయలు గవర్నమెంటుకు పోగా మిగతా 17 కోట్ల రూపాయలు Abkari Contractors చేతుల్లో ఉండేది. కాబట్టి దాదాపు 35 కోట్ల రూపాయలు అప్పుడు త్రాగేవాళ్లు ఖర్చుచేసేవారు అన్నమాట. అయితే ఆ మొత్తాన్ని వాళ్లు ఏమి నొప్పిలేకుండా చెల్లిస్తూ ఉండేవారు బ్రిటిష్‌వాళ్ళు వారి హయాములో ఎటువంటి విధానాన్ని అవలంబించారంటే ఒకరికి నొప్పిలేకుండా, తమకు ఆదాయము వచ్చేటటువంటి విధానాన్ని అవలంబించారు. త్రాగుడు మైకములో ఉండి ప్రజలు ఏమి నొప్పి, విచారము లేకుండా చెల్లించేవారు. దానివల్ల ప్రభుత్వానికి కావలసిన ధనముకూడా లభించేది. ఈ విధంగా జరిగింది.

ప్రజలమీద ఇంకొక tax వేయండి ఎంత నొప్పి పడతారో! ఉదాహరణకు Sales tax తీసుకోండి. ఎవరికైనా ఇష్టముంటుందా? లేదు. కాని అప్పుడు త్రాగుడు మైకములో ఉండి నొప్పిలేకుండా ఆ విధంగా 35 కోట్లరూపాయలు ప్రతిసంవత్సరం చెల్లించేవారు. ఒకప్పుడు ఇదివరలో advisers కాలములో Prohibition council చేస్తూ దానికొక సాకుచెప్పారు. అంతకుముందు ప్రభుత్వమువారు ఈ Education department కు, Medical department కు ఈ రెండింటికి

5th November 1954] [Sri T Mallayya

అందచేస్తున్నటువంటి 5 కోట్ల రూపాయలు Abkari tax నుంచి ఇవ్వ వలసివస్తుంది. కాబట్టి దీన్నిమళ్లీ అమలుచేస్తున్నామని చెప్పినట్లు జ్ఞప్తిఉన్నది. దీన్నిబట్టిచూస్తే వారికి ఎవరైనను రాగిడబ్బుచ్చినా సంతోషమే. అయితే వారికి కావలసింది ఎవరికి నొప్పిలేకుండా తీసుకోవడమే అందుచేత బ్రిటిష్‌వాళ్లు దీనిని legalise చేసినారు. ప్రజలు అమాయకులైపోయారు వాళ్ళకేమో డబ్బువచ్చింది ఆ విధంగా వాళ్ళ పరిపాలన మనదేశంలో 150 ఏళ్లుసాగింది అయితే Prohibition తరువాత ఏ పరిస్థితి ఏర్పడింది? Prohibition మొదట 1937 లో వచ్చింది. తరువాత cancel అయి మరల 1945 లో వచ్చింది. ఇంత వరకు నడుస్తూనేయున్నది. మనము ఉమ్మడి రాష్ట్రంలో ఉండినపుడు దీన్ని అమలుజరిపాము. కనుక ఆంధ్రరాష్ట్రానికికూడ వర్తించిందని మనకు తెలుసును. అందుచే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ చట్టాన్ని మరల పరిశీలనచేయాలని కొంతమంది ఎక్కువ ప్రయత్నం చేయగా దానిమీద రామమూర్తికమిటీని వేయడం, అది దీనిమీద ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. అయితే ఈ కమిటీయొక్క సిఫార్సును తూచాతప్పకుండ ప్రభుత్వము అమలుజరపాలనే నిబంధన ఎక్కడైనా ఉన్నదా? దీన్ని పరిశీలించి సాధ్యము, అంగీకారము అయితే అమలు జరపవచ్చు. లేకపోతే లేదు. అంతేగాని ఒక కమిటీ తమ రిపోర్టు ఇచ్చినంతమాత్రాన అది తూచా తప్పకుండా అమలుపెట్టడం అనేది అసమంజసమైనటువంటి విషయం. ఒకరు చెప్పినట్లు విని చేసినట్లైతే అది Argumentum of authority అని logic లో ఒక సూత్రం వస్తుంది. కనుక దీనిని గురించి ఆలోచిస్తే ఒక కమిటీ చేసినటువంటిది binding కాదని మనవి చేస్తున్నాను.

Waltair సమావేశంలో మరికాంగ్రెస్‌పక్షంలో, గవర్నమెంట్ పక్షంలో, అపుడు సభ్యులు ఏ కారణాలచేతనో absent కావడంచేతనో, ఈ resolution ఏదో ఒకరకంగా నెగ్గడం జరిగింది. దానిని మనం అనుసరించామా, లేదా, అనేటటువంటి దానిపై ఇపుడు మనం తర్జన భర్జనలలో ఉన్నాము. గవర్నమెంట్ దానిని అనుసరించలేదు. కాబట్టి గవర్నమెంట్‌ను తీసివేస్తాము అనిచెప్పి No Confidence Motion కూడా తీసుకురావడం జరిగింది. అయితే వీటిని ఒకప్రక్కనుపెట్టి [illegible]చేసి సావకాశంగా కొన్నివిషయాలు పరిశీలిస్తే చాలా

Sri T Mallayya] [5th November 1954

బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను గవర్నమెంట్ మీద ఎన్నైనానిందలు మోపవచ్చు ఏ గవర్నమెంట్ అయినా తప్పులు లేకుండా నడవలేదు. దుస్సాధ్యం ఎందుకంటె ఎన్నో గ్రామాల్లోకాని, ఏ పట్టణాల్లోకాని, ఏ మూలల్లోకాని, రాష్ట్రంలో అనేకవిధాల అనేక విధములైనటువంటి అక్రమాలు, అన్యాయాలు జరుగుతూనే ఉంటవి ఇది ఏ కాలంనుండో వచ్చింది. అయితే ఈ గవర్నమెంట్ వచ్చినతరువాత వీటి అన్నిటికి ఒక impetus వచ్చిందని చెప్పి మీరు ఏమైనాచెప్పగల్గుతారా ? అలాగే ఏ విధమైనటువంటి crime లు ఉన్నాయా? సాధారణంగా అనేకమైన రకాలైన crimes ఉన్నాయి. Crimes ఈ విధంగా increase అయిపోయాయన్నారు. ఆంధ్రరాష్ట్రంలో ప్రకాశంపంతులుగారి గవర్నమెంట్ ఏర్పడినతరువాతే అని, మీరు చెప్పగల్గుతారా ? ఇది నిజంగా ఎవరు నమ్ముతారు ? ఇది దుస్సాధ్యమైనటువంటి పని. Crime ఉన్నది. అది జరుగుతోంది, ఒకప్పుడు ఎక్కువవుతోంది, ఒకప్పుడు తక్కువవుతోంది. కాబట్టి దానినిబట్టి Prohibition పోవాలని మీరు చెప్తే ఇందులో ఏమీ అర్థంలేదని నేను మనవిచేస్తున్నాను. అయితే మీరు పేదవాళ్ళకు సహాయపడాలి అంటున్నారు. ఏ విధంగా మనవాళ్ల యొక్క ఆర్థికపరిస్థితిని improve చేయగలం అనేటటువంటిది ప్రధానమైన సమస్య. బంజరుభూములనిచ్చి బాగుచేస్తామంటున్నారు.

ఎంతమందికి ఇవ్వగలం ఈ బంజరుభూములను మన చేతుల్లో ఉన్నటువంటి కొన్ని లక్షలఎకరాలు. మరి ఇంతకుముందు సాగు చేసుకొంటున్నారు చాలామంది. ముప్పాతిక మువ్వీసం occupation క్రింద ఉన్నవి. మా ప్రాంతంలో మా జిల్లాలోమట్టుకు సాధారణంగా unoccupied బంజరుభూములు చాలా తక్కువగా వుంటవి. అవి అన్నీ occupy అయివున్నాయి. వాటికి ఇంక పట్టాలుఇవ్వడమే గవర్నమెంట్ చేయవలసినటువంటి పని. అందులోనూ వాటికి పట్టాలువస్తే బంజర్ lands యిచ్చివేసినాముకదా; అధికారులు దానిని పరిష్కారం చేయగల్గుతారని మేము విశ్వసిస్తున్నాము. అయితే ఏవిధంగా వాళ్ళను ఆర్థికంగాబాగుచేయగలము? బీదలనుబాగుచేయాలి. షాహుకార్లు ఎట్లాగో బాగానేఉన్నారు. వాళ్ళు త్రాగినా పర్వాలేదు. త్రాగకపోయినా

పర్వాలేదు వాళ్ళు సంసారాలు తెగించుకొన్నా పర్వాలేదు. ఆదాయం తగ్గినా పర్వాలేదు. ఇప్పుడు కావలసినది బీదలకు సహాయం చేయాలనేది. మనం ఆర్థికంగా వాళ్ళయొక్క standard of living ఎక్కువచేయాలి వారినినైతికంగా బాగుచేయాలి. ఎట్లా సాధ్యమవుతుంది అని మనం దీనినిబట్టి ఆలోచనచేసినపుడు Prohibition ఉన్నది. అది కొంతమట్టుకు పనిచేస్తోంది ఇది సంపూర్ణంగా fail అయినదని చెప్పటానికి నేను సాహసించను సంపూర్ణంగా ఇది పాడైపోయింది. ఇది చెడిపోయింది. కాబట్టి దీనిని నిర్మూలన చేయాలి. దీనిని తీసివేయాలని మీరు చెప్పగలిగితే మేము సంతోషిస్తాము అయితే మాయొక్క కృషినిబట్టి మేము తెలుసుకొన్నంతవరకు, మాకు తెలిసిన సంగతి, మేము విచారించినప్రకారం Prohibition చట్టం అన్నిచట్టాల కంటే ఎక్కువ fail అయింది.

ఇందులోఉన్న disparity ని మనం గమనించాలి. Criminal Procedure Code కాని, Civil Procedure Code కాని ఇవి అన్నిఉన్నాయి వీటిప్రకారం I. P C. కాని, C. P. C. కాని, G. P. C. కాని, ఇవి fail అయినదానికంటె Prohibition చట్టము కాస్త ఎక్కువ fail అయినది. దీన్ని ఎదిరించినవాళ్ళు సంఖ్యలో ఎక్కువగా ఉన్నారు. అందుచేత ఇది complete గా fail అయినదని చెప్పడానికి వీలులేదు. ఈ Prohibition చట్టము, త్రాగడానికి అలవాటుపడిన క్షలలాది ప్రజలకు ఈ చట్టము వర్తించినపుడు దానిని violate చేసినవారుకూడా సంఖ్యలో ఎక్కువగా ఉండడంలో, ఏమీగొప్పలేదు. కాబట్టి అంత మాత్రాన, ఇది complete గా fail అయినదని చెప్పడానికి వీలులేదు. ముఖ్యంగా నేను మనవిచేస్తున్నాను. మనరాష్ట్రం ప్రక్కనే ఉన్న హైద్రాబాదు రాష్ట్రంలో Prohibition లేదు. హైద్రాబాదు రాష్ట్రంలో కల్లంగడులు, సారాఅంగడులు యథేచ్ఛగా సాగుతున్నాయి. కాబట్టి అక్కడి ప్రజలు ఏవిధంగా ఉన్నారో, అక్కడి బీదప్రజలయొక్క standard of living ఏవిధంగాఉందో మన రాష్ట్రములో prohibition ఉన్నది. ఇక్కడ కల్లంగడులు, సారాఅంగడులు లేవు. ఇక్కడ బీద ప్రజల standard of living ఏవిధముగా ఉన్నది అనే విషయము

Sri T. Mallayya] [5th November 1954

ముఖ్యంగాగమనించవలసియున్నది.47లోతీసికోండి లేక 46లోతీసికోండి. ఇప్పుడుకూడా Survey చేయండి. లెక్కలుతయారుచేసి నిష్పక్షపాతమైన దృష్టితో అన్నిపార్టీలకు సంబంధించినవారుగల ఒక కమిటీని వేయండి. ఆకమిటీ అన్నిప్రాంతాలకు వెళ్ళి, అన్ని పల్లెప్రాంతాలకు వెళ్ళి చూడాలి. ఒక్కొక్క ప్రాంతంలో crime ఎక్కువగా ఉండవచ్చు. మా ప్రాంతంలో యెక్కువగా crime లేదని మేము ధైర్యంగా చెప్పగలము అయితే కొన్ని concentrated centres లో ఈరకమైన crime ఎక్కువగా జరిగింది. అది Prohibition authorities యొక్క failure వాళ్ళయొక్క చేతకానితనమువల్ల జరిగింది.

వాళ్ళమీద సరైనటువంటి control ప్రభుత్వంవారు పెడితే ఇది సాధ్యం అవుతుందనికూడా నేను మనవిచేస్తున్నాను ఆ విధంగా పోయినసారి మా District Congress Committee లో ఒకరిపోర్టులో publish చేయవలసివచ్చింది. దానిమీద చర్య తీసుకుంటామనికూడా promise చేసినారు. ఆవిధంగా చర్యతీసికొని అదిచేయాలి గవర్నమెంట్. ఒకచట్టం చేయబడి సరిగ్గా అమలుజరుగక fail అయిపోతే దానిని సరిగ్గా అమలులోపెట్టడానికి గవర్నమెంట్ ప్రయత్నించాలి. కాని దానిని తూ. చ తప్పకుండా తీసేసి ఏదో ఒకటిమాత్రం పెడతామనడం చాలాబాగాలేదు. అయితే ఇపుడు కల్లుగీతపనివారి విషయంగురించి ఒక instance చెప్పాలనుకుంటున్నానండీ! అధ్యక్షుల వారికి నామనవి, నాకు ఇంకా కొంచెం అవకాశం ఇవ్వాలి. ఆ point ను కనుక నేను చెప్పలేకపోతే నేను మాట్లాడేదికూడా ఏమాత్రం సార్థకంలేకుండా పోతుంది ఎందుకంటే కల్లుగీతపనివారికి పనిలేదు, Contractor లకు ఆదాయంలేదు. Abkari contractor లకు ఆదాయం లేదునిజమే. కాని contractor ల సంగతి ఎట్లాఉంటుంది? వారు ఆర్థికంగా బాగుండినవాళ్ళు ఇపుడుకూడా వాళ్ళకు కాస్తో కూస్తో భూములున్నాయి అవి వాళ్ళు బాగుచేసుకోగలరని చెప్పవచ్చు. కల్లుగీతపనివారికి ఏదైనా ఒకవృత్తి చూపించాలి. వానికి వృత్తి చూపించితీరాలి. "కల్లంగడులు ఉంటేనే మా ఆర్థికపరిస్థితి, మావృత్తి బాగుపడుతుం" దని చెప్పి అదే మావృత్తి, ఆ వృత్తిలోనే మేము బాగుపడతామని వాళ్ళు వాదించడంలో సబబు ఏమీలేదు. అయితే Government ఏవిధంగా solve చేస్తుందో, మరోకొంతకాలం

యిచ్చి గవర్నమెంటువారు ఏవో పథకాలు చేస్తున్నామంటున్నారు ఆ పథకాలయొక్క జయము, అపజయము మీరే చెప్పవలసిఉంది.

కాబట్టి కల్లుగీత పనివారికి కూడా కొన్ని కష్టాలున్నాయి. వాళ్ళయొక్క విద్యార్థులుకూడా employments లేక ఎంతో బాధ పడుతున్నారు. వాళ్ళకు ఒకవిధమైన encouragement ను మనం యివ్వాలి. Backward classes క్రింద వాళ్ళను జమకట్టవచ్చు కాబట్టి ఈ యీడిగవాళ్ళు, ఈ ఆబ్కారీ కట్రాక్టర్లయొక్క పిల్లలకుకాని, కల్లుగీత పనివారిపిల్లలకు కాని employment లో వాళ్ళకు కొన్నిసీట్లు reserve చేస్తే వాళ్ళకు కొంచెము తృప్తి అవుతుంది. Employment question చాలా ప్రధానంగాఉంది. నేను చాలామందిని ఎరుగుదును. అంతేకాకుండా వాళ్ళ కొడుకులు ఉన్నారు. Graduates ఉన్నారు. వాళ్ళు employment లేకుండా బాధపడుతున్నారు ఈ Prohibition వలన వాళ్ళు దెబ్బతిన్నారు. కాబట్టి వాళ్ళకు అవకాశం యివ్వడానికి ఈ reservation of seats చేస్తే బాగుంటుందని, మరి banjar lands distribution విషయంలో వాళ్ళకు ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి వాళ్ళకు జీవనోపాధి కల్పించుటకు, కావలసివస్తే ఇతరులను అంతకు ముందు ఉన్నవాళ్ళను కూడా evict చేసికూడా వాళ్ళకు యిస్తే కూడా అది ఎంతో బాగుంటుందని మనవిచేస్తూ, వెంకటయ్యగారి స్కీమునుకూడా అమలులోపెట్టడానికి ప్రయత్నంచేయాలనిమనవిచేస్తూ మన గవర్నమెంటును support చేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri K. Ranga Rao:—అధ్యక్షా! ఈ రోజు మనముందు ఉన్నటువంటి సమస్య ఈ Prohibition. Assembly pass చేసిన దానిని ప్రభుత్వము మన్నించనందున అనేక లక్షలమంది కల్లుగీత కార్మికులు వృత్తులుపోయి తింటానికి తిండి, కట్టుకోటానికి గుడ్డలేక బాధపడుతున్నటువంటి పేదప్రజలు, ఈనాడు కూడుకోసం, తిండికోసం, ఈ ప్రభుత్వం Assembly నిర్ణయాన్ని అమలు పరచాలని వారు సత్యాగ్రహంచేస్తుంటే వాళ్లు అందరూకూడా దిగజారిపోయారు అనేపద్ధతిలో మన కృష్ణమూర్తిరావుగారు మాట్లాడారు. ఆసత్యాగ్రహం చేసినటువంటివాళ్ళు మన కృష్ణమూర్తిరావుగారిలాంటి విజ్ఞానం కల్గిన

Sri K Ranga Rao] [5th November 1954

వారుకాని, చదువుకొన్నవాళ్ళుకాని కాదు. వాళ్ళు ఈరోజు ప్రసత్వం యొక్క ఈ చట్టం ద్వారా వచ్చినటువంటి అనర్థకాలలో లక్షలాది కుటుంబాలు తిండికోసం, గుడ్డకోసం బాధపడుతూఉన్నారు. వేల మందిని జైలుకు తీసుకొనివెళ్ళి జైళ్ళలోకుక్కి చిత్రవధచేసి దాదాపు 5 గురు మంది అమానుషమైనటువంటి పద్ధతిలో చనిపోయారు ఈసత్యం, అహింసల పేరుతో దీనిని బలపరుస్తున్నటువంటి Kiishnamurthy Rao గారుకాని, ఈసత్యం, అహింస పేరుతోటి కాంగ్రెసుపార్టీని బలపరుస్తున్నటువంటివారుకాని, వారంతాకూడా అక్కడ చనిపోయినటువంటి 5 గురు విషయం మాట్లాడడంకాని జరుగలేదు. వారిని ఏ పరిస్థితులలో ఈ ప్రభుత్వం చంపిందో, వాళ్ళయెడల ఈ ప్రభుత్వం యొక్కవిధానం ఏమిటో చెప్పడంకాని, ఒకమాటకూడా ఈ నాటికి శెలవుయివ్వలేదు. ఇకపోతే నిజంగా, ఈ కల్లుగీత కార్మికులు చేసినటువంటి ద్రోహం ఏమిటి ? వాళ్లువృత్తి చూపించమన్నారు. తిండిపెట్టమన్నారు వృత్తి, తిండి చూపెట్టమన్నవాళ్ళమీదను ఈ అమానుషమైన నిర్బంధాన్ని సాగించి, దానికోసం జైలుకు వెళ్ళినటువంటి వాళ్ళను జైలులోకూడా చంపడమనే అమానుషత్వానికి ఈ ప్రభుత్వం తయారుకావడమనేది నిజంగా సత్యం, అహింస పేరుతో సిగ్గుపడవలసింది, కల్లుగీతకార్మికులుకాదు, ప్రతిపక్షులుకాదుఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన వాళ్ళుకాదు; అక్కడ వీరోచితంగానుంచుని వాళ్ళ హక్కులుకోసం, తిండికోసం, గుడ్డకోసం పాట్లుపడుతున్నటువంటి వేలమంది కార్మికులు, పేదలు, జైలుకువెళ్ళి అమానుషమైన Police నిర్బంధానికినుంచుని ప్రతిఘటించినటువంటి వాళ్ళందరికి కూడా ఈ Assembly తరఫున ప్రతిపక్షంలో ఉన్నటువంటి మేమందరంకూడా అభివందనాలు అర్పించకతప్పదు

కాని సిగ్గుపడవలసింది ప్రతిపక్షులుకాని, అక్కడ పోరాడుతున్నటువంటి ప్రజలుకానే కాదు. సిగ్గుపడవలసింది ఎవరో ఇప్పటికైనా అర్థంచేసుకుని; Assembly pass చేసినటువంటి తీర్మానాన్ని ప్రజాసామ్యముఅనిచెప్తాండేటటువంటిదానిని దగ్ధపరచవద్దని మరొకసారి విజ్ఞప్తిచేస్తున్నాను. తరువాత ఈబంజర్లకు సంబంధించినటువంటి పోరా

టంలో మనమిత్రులు ప్రగడ కోటయ్యగారు, మరికొంతమంది కూడా మొన్న అసభ్యమైనటువంటి విషయాలను గూడా ఇక్కడ ప్రస్తావన లోనికి తీసుకువచ్చారు కాని ఈ వేళ బంజరులకోసం, ఎన్నో సంవత్సరాల నుంచి సాగుచేసుకొంటున్నటువంటి ఈ బంజరులకు, సంబంధించిన పోరాటము నడుస్తోంది. అక్కడవాళ్ళను బైటికి నెట్టేసి రాజకీయఖైదీలకు పారితోషికంగా యిస్తామనిచెప్పి మన మంత్రి కోటిరెడ్డిగారు, వీరుఅంతా ప్రకటిస్తున్నారు ఈ పారితోషికా లిచ్చేపద్ధతి తప్పలని అక్కడ ఉన్నటువంటి, అక్కడ బంజరు పోరా టానికి కొమ్మినీడి అనే మరొక ఆయన, వారు నాయకత్వం వహించా రంటే నాయకత్వం వహించిన ఆయనకూడా ఒక రాజకీయఖైదీ అని, ఆయనకు రాజకీయఖైదీగా కొంతభూమి ఇచ్చాము అని చెప్తున్నారు. ఆయన కమ్యూనిష్టుపార్టీతో సంబంధం లేనపుడు ఆయన దరఖాస్తు పెట్టాడు. అది వచ్చింది ఈనాడు రాజకీయఖైదీలనే పేరుతో వారికి భూములను కట్టిపెట్టడం తప్పు. ఆ పద్ధతిని రద్దుచేయాలని ఆయన సత్యాగ్రహం చేస్తూంటే కమ్యూనిష్టుపార్టీలో ఉన్నటువంటి రాజకీయఖైదీలకు కూడా పొలాలు యిచ్చామని చెప్పి ఏదో చాలా హాస్యాస్పదంగా తీసుకొస్తున్నారు.

కమ్యూనిష్టుపార్టీలో ఉన్న వాళ్ళకు కూడా భూములు యిచ్చా మని యిది ఒక హాస్యాస్పదంగా చెప్పుతున్నారు. ఈ వేళ కమ్యూనిష్టు పార్టీలో ఉన్న ఆ పెద్దమనిషి, కాంగ్రెసు పార్టీలో ఉన్నపుడే భూముల కోసం పెట్టాడు. ఈవేళ కమ్యూనిష్టు పార్టీలోనికివచ్చి ఆయన దీనిని జరుపుతున్నాడు అంతే. రాజకీయబాధితులకు పారితోషికాలు యివ్వడం తప్పు. దీనిని రద్దుచేయమని ఆయన పోరాడుతున్నాడు. దీనిని అర్థం చేసుకోకుండా మరోపద్ధతిలో తీసుకువచ్చి యీ భూములు సాగు చేసుకుంటూన్న ప్రజలను బయటకు నెట్టేపద్ధతిని యీ ప్రభుత్వం ఆపుకోవలసిన అవసరం ఉందని మరోసారి హెచ్చరిక చేస్తున్నాను. మిత్రులు కొంతమంది ఈ భూస్వామ్యవిధానం రద్దు అనే సమస్యపై నిన్న మనకోటిరెడ్డిగారు తీసుకువచ్చిన యీ భూస్వామ్య విధానం రద్దుకమిటీపై కృష్ణమూర్తిరావు గారు పేదవారేగదా – వారుపేదవారే కదా – వీరుపేదవారేకదా – అన్నారు.

Sri K Ranga Rao] [5th November 1954

ఇవ్వాళమిత్రులు ఒకటి అర్థం చేసుకోవలసి యున్నది. పేద భాగ్యవంతులు అనే సమస్యకాదు యిక్కడ ఉన్నది. ఇవ్వాళ భూస్వామ్య విధానం రద్దు అనేపెరుతోటి-జమీందార్లకు నష్టపరిహారం యిచ్చే దానికి యీ రోజున లక్షలరూపాయల ప్రభుత్వం బడ్జెట్టును జమీందార్లకు కట్టిపెట్టే విధానాన్ని అనుసరిస్తున్నది ఎవరో? ఆయన నేను పేదవాడను కాబట్టి జమీందార్లకు నష్టపరిహారం ఇవ్వాలా లేదా యిక్కడ ఆలోచించుకోవాలి తప్ప మరొకటికాదు. యివ్వాళ హరిజనులకు యిళ్ళస్థలాలు యిమ్మంటే యిళ్ళ స్థలాలుకాదు మీకిచ్చేది. ధనికులు, కట్టుకోగల్గిన వాళ్ళకు డబ్బుయిస్తాం అని చెప్పేవిధానం పేదలకు అనుకూలమా, డబ్బుఉన్నవాళ్ళకు అనుకూలమా - అదివాళ్ళే ఆలోచించుకోవాల తప్ప మరొకటిగాదు. భూస్వామ్యవిధానం రద్దు చేసే పోరాటంకోసం యీ రోజున ప్రజలు ఒక పరిమితికి మించి మిగతా భూములు అన్నీకూడా ఎట్టి నష్టపరిహారం లేకుండా ప్రజలకు పంచి యిమ్మనిచెప్పే ప్రతిపక్షాల తరఫున కమ్యూనిస్టు పార్టీలు, యితరపార్టీలు చెప్పతున్నాయి. కాని కోరిక కోరుతున్న పార్టీలుకాని కోరికలు కోరుతున్న, రాష్ట్రరైతు సంఘాన్ని కాని యీ భూస్వామిక విధానాన్ని పరిష్కరించే కమిటీలో వీరినెవరిని వేయలేదు ఎవర్ని వేశారు?

ఈ భూస్వాములకు భూములుఉంచడం న్యాయముఅని యీ భూస్వాములకు పెద్దపెద్ద ఖండాలన్ని బంజరుభూములు కట్టిపెట్టటం న్యాయంఅని వారిదగ్గిర ఏమాత్రం కదలించినప్పటికికూడ చల్లపల్లి జమీందార్లలాంటివారికి మనమంత్రి పట్టాభిరామారావుగారికి వారికి వీరందరికి కోట్లరూపాయలు నష్టపరిహారం అనేపేరుతో కట్టబెట్టడం న్యాయంఅని చెప్పేటటువంటి యీ కాంగ్రెసులో ఉన్నటువంటి యీ భక్తులను అందరినీకూడ యీ కమిటీలో వేసినందువల్ల యీ భూస్వామ్యవిధానం రద్దుకుకావలసిన సూచనలు రావనేది స్పష్టం అయింది. అందువల్ల భూస్వామ్యవిధానం రద్దుఅనేది యీ రకమయిన పద్ధతులలో ఈ రోజున యీప్రభుత్వం అనుసరిస్తున్నది. ఈ భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగాజరుగుచున్న పోరాటాన్ని ప్రక్కదారులకు నెట్టడాన్కి సహాయపడుతుందేతప్ప యిది మరొకందుకు కాదు. ఇక ముఖ్యంగా కొన్నివిషయాలు ప్రస్తావించవలసిన అవసరంఉంది.

ఇప్పుడు మనమంత్రి సంజీవయ్యగారు నిన్న ఒకవిషయాన్ని చెప్తూ ఒక్క అనంతపురంజిల్లా ఒక తాలూకాలోనే 87 యిళ్ళస్థలాలికి applications ఉన్నాయని చెప్పారు గుంటూరుజిల్లా చూస్తే ఎన్ని వేలు ఉన్నాయో చెప్పటానికి నాకు వివరాలులేవు. కాని మాకు పురుషోత్తపుపట్టణం అనే ఊరుఉంది. ప్రక్కనున్న వాగుల్లో యిళ్లు మునిగిపోతూంటే ఇళ్ళస్థలం యింకోచోటుకు మార్చమని 8 సం॥ముల నాడు అడిగారు ఎనిమిది సంవత్సరములనుంచి యింతవరకు మార్చ లేదుకాని వాళ్ళకు గత్యంతరంలేక మొన్న యీమధ్య ఆ హరిజన పల్లినుంచి సంజీవయ్యగారివద్దకువచ్చి బాబూ ముగ్గురు మొన్న వర్షం వచ్చినప్పుడు కొట్టుకువెళ్ళారు – అంటే గతనెల 28, 29 తారీకులలో ఆపల్లికిచుట్టు వాగు వస్తూవుంటే ఆవాగులోంచి పూర్తిగా వచ్చిన తరువాత బయటకు రావాలంటేచాలాకష్టం. వాగు చాలాప్రమాదంగా వస్తే మొత్తం పల్లెఅంతా కొట్టుకుపోతుంది. అందుకని రాత్రిపూట వర్షాకాలంలో మొత్తం ఇంట్లోఉన్న సామాను, పిల్ల, జల్లఅంతా ఊళ్ళోకివచ్చి పడుకోవలసిఉంది. ఇది చాలా అమానుషంగాఉంది. నిత్యం ప్రాణభయంతో మొత్తం పిల్లాజల్లా అంతటితోటి సామాను వేసికొని రావలసిన పరిస్థితి వచ్చిందని సంజీవయ్యగారి దగ్గరకు, కలెక్టరుగారిదగ్గరకువచ్చి చెప్పుకున్నారు. కాని సంవత్సరాల తరబడి చెప్పుతోన్నా ప్రయోజనంలేదు. సంజీవయ్యగారివద్దకువచ్చి విజ్ఞప్తి చేసుకుని – మహానుభావా ? మాకుకనక యీస్థలం యిచ్చినట్టయితే ఆఖరుకు దీనికి సంజీవయ్య నగరం అనే పేరుపెట్టుకుంటాం అని చెప్పినారు కాని ప్రభుత్వానికి దయరాలేదు. కాని యిదిగో మనం యిక్కడ చూస్తున్నాం. వీళ్లకు లక్షలరూపాయలు బహుమానాలు యివ్వడానికి యీ జమీందార్లఅందరికి నష్టపరిహారం కట్టడానికి భూములన్నిటిని వాళ్లందరికి రాజకీయబాధితులు అని యివ్వడానికి యిది ఎవ్వరిహక్కు – ఎవరిసొమ్ము అని అడుగుతున్నాను. యీ భూమి కోటిరెడ్డిగారిదా ? ప్రకాశంగారిదా ? యీ భూమిఎవరిది ? పేదవాళ్లు సాగుచేసుకుంటే వాళ్లను బయటకు తరిమి వీళ్లకు వేలంవేయడమా ? ఈ రకమయినహక్కు ఎవరిచ్చారు ? ఏ ప్రజలయొక్క సూత్రాన్ని, ఏనైతిక సూత్రాన్ని, ఏసత్యం అహింస అనే ప్రజాస్వామిక సూత్రాన్ని అనుసరించి యీ రోజున యీ విధంగా అమలుపరుస్తున్నారు ? అందు వల్లనే యీనాడు యీ ప్రభుత్వాన్ని మార్చుకోవలసిన అవసరం ఎంతఉందో

ఆలోచించుకోమని చెపుతున్నాను ఇంక నిన్న సంజీవరెడ్డిగారు మాట్లాడుతు కమ్యూనిష్టులయొక్క పాపపుచరిత్రను యిక్కడ అనంతపురం సంగతి వచ్చినప్పుడు ఎన్నిగంటలుచెప్పినా తరగదు అన్నారు. నిజమే. ఎన్నిగంటలుచెప్పినా తరగని పాపచరిత్రను వీరు నిర్మించారు కాబట్టే 1937 లోను, 1946 లోను కాంగ్రెసుకు, జస్టిస్‌పార్టీకి వ్యతిరేకంగా ఒక్కఓటుకూడ పోకుండా గెల్పించిన యీ ఆంధ్రప్రజలు 1952-53 వచ్చేటప్పటికి యీకాంగ్రెసువారి మొత్తం పాపపుచరిత్రను అంతా లెక్కవేసుకుని వీళ్లఅందర్కికూడ స్వస్తిచెప్పడం అనేటటువంటి దాన్ని తీసుకుంటే పాపపుచరిత్ర ఎవరిదో చెప్పవలసిన అవసరంలేదు. ఉదాహరణలు చెప్పవలసివస్తే మాచిలుకలూరుపేట ఏరియాలో - మా నియోజకవర్గంలో - గోరింట్లారిపాలెం అనేచోట ఒకపోలీసు క్యాంపు పెట్టారు. ఆక్యాంపులో 9మంది స్త్రీలనుచెరచటం, 600మందినిక్యాంపులో కొట్టడం, 200 మందిని ఒకయింట్లో పెట్టి 29 రోజులవరకు బయటకు నీళ్లకుకూడ వదలలేదు ఆరకమయిన పోలిసుక్యాంపు సంగతి గురించి సంజీవయ్యగార్ని మద్రాసుఎసంబ్లీలో-రాజగోపాలాచారిగార్ని ప్రశ్నవేస్తే ఆసంగతే తెలియలేదంటారు - అసలు క్యాంపేలేదంటారు. అందువల్ల యీ పాపపు చరిత్రను అంతాకూడా వారు చెప్పితే గంటలతరబడి చెప్పినా తరగదంటున్నారు. ఎవరిపాపపుచరిత్ర గంటలతరబడి చెప్పవలసినదో, ప్రజలముందు మనం అర్థంచేసుకోవలసిన అవసరం ఉంది. తరువాత యీ తీర్మానాన్ని యావన్మంది బలపర్చి కనీసం ప్రజలయొక్క ఓట్లతో యెన్నుకోబడిన ఎసంబ్లీ సభ్యులయొక్క నిర్ణయానికి గాని, నైతికసూత్రానికిగాని కట్టుబడని యీప్రభుత్వాన్ని మన సూర్యనారాయణరాజుగారుకూడ వోటుచేసి వోడించాలని కోరుచున్నాను.

(At this stage Mr Speaker resumed the Chair)

Sri G. Bapanaiah, — అధ్యక్షా ! యీసమస్య యీ నాటిది కాదు. రాజగోపాలాచారిగారి ప్రభుత్వం వచ్చినప్పటినుంచి యీ మద్యనిషేధచట్టం పనిచేయటంలేదు. మరి మంచికిపోతే చెడు కలుగుతోందని విశ్వనాథంగారు చెప్పారు. ప్రకాశం పంతులుగారు చెప్పారు. వారితోపాటు మేముకూడ చెప్పాం. కాని తిమ్మారెడ్డిగారు చెప్పలేదులెండి - వారు రాజగోపాలాచారిగారి ప్రభుత్వంలో వోటు

చేయడానికి సిద్ధమయ్యారు అందుకని ఆ రోజున చెప్పతూవచ్చాం. కాని యీ రోజున ఉన్నసమస్య ఏమంటే వారేమో ఆ విధానం వదలుకొని ప్రభుత్వంలో ఉండిపోయినారు. కాని వారు యిదివరకు వద్దని చెప్పారు. దానిని మేము ఈ రోజువరకు కొనసాగిస్తున్నాం. ఇదివారికి తప్పుగా తోచవచ్చు. దీనిని మీరంతాకూడా ఆలోచించండి. ఇంతటితో పోలేదు. ఈసభ్యులు ఆందోళన చేయడంవల్ల రామమూర్తికమిటీని ఒక దానిని వేశారు. ఆ కమిటీ రిపోర్టును ఆచరణలో పెట్టమని వైజాగ్ ఎసంబ్లీలో ఒక తీర్మానం ప్యాసు చేశాం మీరు, మేము కలిసి అంతా ఆ తీర్మానాన్ని ప్యాసుచేస్తే మేము దానిని అమలులో పెట్టము అని ఈ మంత్రివర్గము అంటోంది. ప్రజాస్వామ్యం అంటే వారు ఏమిచెప్పతూ వున్నారంటే ఎసంబ్లీచేసిన నిర్ణయాన్ని మేము అమలులో పెట్ట మంటున్నారు. అదే ప్రజాస్వామ్యం అంటున్నారు అందుకని యీ సమస్య వచ్చింది. వీరు ఎసంబ్లీకి కట్టుబడ్డంలేదు. ఇందుకని ఎసంబ్లీలో ప్యాసుచేసిన తీర్మానం అమలు జరపడంలేదు. అందుచేత వీరు ఉండటానికి తగరు అనివీరి ప్రతిపాదన. మీ కాంగ్రెసులో ఎవరయినా ప్రజాస్వామ్యవాదులు ఉంటే మీరుఅంతా ఆలోచించండి. యిది న్యాయమా! యిది ధర్మమా! ఎసంబ్లీ తీర్మానానికి ఎందుకు కట్టుబడిఉండలేదు. ఇదే ఈ రోజున ఉన్న సమస్య. అందుకని తప్పనిసరిగా యిటువంటి ప్రభుత్వం ఉండటానికి వీలులేదు అని చెప్పతున్నాను. మేము యీ రకంగా చెప్పతూంటే లక్ష్మణదాసుగారు చెప్పతున్నారు ఆంధ్రదేశమును వీరంతా ఉద్ధరిస్తారు, ఈనాయకత్వాన్నే ఉంచమనిచెప్పచున్నారు. ఎసంబ్లీ తీర్మానానికి కట్టుబడి ఉంటారా? లేదుయిదివరకు ఆంధ్రదేశానికి వ్యతిరేకంగా ఉన్న వారిలో కొంతమందిపాటు బడ్డారు. ఆంధ్రరాష్ట్రము ఎప్పుడు వస్తుందా అని ఎనుపోటు పొడుస్తూ రాజగోపాలాచారి ప్రభుత్వములో వద్దుబాబూ అక్కడ మనకు సవతితల్లి ప్రేమగాఉన్నదిఅనిఅంటూంటే మనం ప్రాజెక్టులు కట్టుకోలేము: ఆంధ్రరాష్ట్రం కావాలంటే కాదు. అని 22 మందిసభ్యులు పెట్టారు. ఇంకా అనేకమంది యీ రకంగా చేస్తూంటే యింకా వీళ్ళనెత్తినే కిరీటంపెట్టిఉంచితే మన ఆంధ్రదేశం ఏ గతికిపోతుందో ఆలోచించండి. వీరుఉంటే ఆంధ్రదేశపరిస్థితులు బాగుపడవు సరికదా యింకా అధ్వాన్నస్థితికి పోతాయి అందుచేత

Sri G. Bapanaiah] [5th November 1954

వీళ్లుఉండటానికి ఏ విధాన అడ్డములుకాదు. వీరిని దించాలని నా ఉద్దేశ్యం. అంతేకాదు. కొంతమందిమిత్రులు మాట్లాడుతూ యీ మద్యనిషేధం వల్ల హరిజనులకు చాలా వరిగిపోయింది అని చెపుతున్నారు. అది నేను ఒప్పుకోడంలేదు. ఎందుచేతనంటే యీ రోజున పరిస్థితులు అన్నికూడ చూడండి వ్యవసాయం అంతాకూడ కొద్దిమందిచేతులలో కేంద్రీక రించ బడుతోంది. యీ రోజున వ్యవసాయకూలిలుగా నూటికి 51 మంది ఉన్నారు. వీరుకాక ఈరోజున 22 లక్షలమంది గీత కార్మికులు కూడ కూలికివస్తాం అని పోటీపడుతున్నారు.

మీరే కాదు కూలికి వెళ్ళుతున్నది. మేముకూడా వస్తామని చేనేతకార్మికులు మగ్గాలు ప్రక్కనపడవేసి, మేముకూడా కూలికి వస్తామంటున్నారు. ఈ రకంగా వ్యవసాయంలో వొత్తిడి యెక్కువ అయిపోయింది. ఒత్తిడి యెక్కువఅయిపోయి, ఆ నాటికి, ఆ నాటికి కూలితగ్గి, పడిపోతోంది. 1938-వ సంవత్సరంలో వున్న కూలి యీ రోజున లేదు. ఈ రోజున వుప్పు, మిరపకాయల ధరలన్నీ కూడా చూడండి. మిరపకాయల ధర రు 5- ల వరకు వున్నది. అట్లాగే, చింతపండుధరలు వున్నాయి. ఈ రోజున బియ్యం కొనుక్కోన డానికి వ్యవసాయకూలీలకు, హరిజనులకు ఆర్థికస్థితి లేకుండావుంది. ఒక్కొక్కరే యీ House లో వారిస్థితిగతులు బాగుపడుతున్నాయని మాట్లాడుతున్నారే ఎంతవరకు బాగుపడినవని నేను అడుగు తున్నాను. గ్రామాలలో పూరిగుడిసె పెంకుటిల్లుగా మారినదా ? అని అడుగుతున్నాను. గ్రామాలలో వ్యవసాయకూలిలస్థితి బాగుపడినదా అని అడుగుతున్నాను. వారు బాగుపడలేదు. ఆరోజు కారోజు వీరు అధోగతిపాలవుతున్నారు. అంతేకాదు. భూస్వాముల వొత్తిడి యెక్కువైపోతోంది. "బాబూ ! నేను యెట్లాచేయను అని యీ గ్రామాలలో చెప్పతూంటే" "ఓరే, నీవు బానిసవాడవురా, దొరా అనవలసిందిరా" అని బాదుతున్నారు. ఈ రకంగా ప్రజలేమో యిక్కట్లుపడుతూంటే "దానికి ప్రక్కసూత్రాలు వల్లించుతూ త్రాగవద్దు, త్రాగవద్ద"ని వుపన్యాసాలు చెప్పినంతమాత్రాన మారిపోతారా ?

వారికి జీవిత ప్రతిపత్తి కల్గించాలి. "నేనూ ఒక మానవుడ"ననే ఆర్థిక ప్రతిపత్తి కలిగించాలి. "నీవుకూడా చేసుకో, యిదిగో యింత కొండ్ర" అని చెప్పగలగాలి. వారు వైజ్ఞానికంగా అభివృద్ధికాలేదు.

అటువంటి ఆర్థిక ప్రతిపత్తి కలుగజేసినప్పుడే యీ హరిజనులుగాని, పేదలుగాని, "నేనూ మానవుడను అని తాను అనుకోకూడదా అనే చైతన్యం వస్తుంది. ఇకమీదట బానిసను కాదు" అనుకోవాలి. తమబిడ్డలను బానిసత్వమునకు అమ్ముకోకూడదు. ఆర్థికస్థితి అంతా పెద్దపెద్ద కోటీశ్వరుల చేతులలో, పెద్దపెద్ద జమీందారుల చేతులలో పెట్టుకొని, "నేను యేదో వల్లివేస్తున్నాను, దొంగ సారాయికాచి, కోట్లకొలది రూపాయలకు అమ్ముకుంటాను, నేను లాభంపొందుతాను, మీరు త్రాగవద్దు, త్రాగవద్దు" అని చెప్పినంతమాత్రమున "యిది దయ్యాలు వేదములు వల్లించినట్లు" అంటున్నాను. నిజంగా దయ్యములు వేదములు వల్లిస్తాయనే నేను చెబుతున్నాను. ఎవరైతే త్రాగుటకు పునాదో, ముఖ్యంగా యెవరైతే త్రాగుడును ప్రోత్సహిస్తున్నారో, యెవరైతే యీ త్రాగుడును ప్రోత్సహించి స్వప్రయోజనాలకు వుపయోగించుకొంటున్నారో, వారు యీరోజున "త్రాగవద్దు, త్రాగవద్దు" అంటే నిజంగా యీ వేదాలను వారే వల్లిస్తున్నారని నేను ముఖ్యంగా చెబుతున్నాను. అందుకని దీనికి యీనాడు పునాది యీవిధంగావుంది. కాబట్టి దీని ఆర్థిక పునాదిని పెల్లగించాలి. ఈ ఆర్థిక పునాదిని పెల్లగించినప్పుడే, వ్యవసాయపుకూలీలు త్రాగకూడదనే విజ్ఞానం వారిలో వస్తుంది. విజ్ఞానాభివృద్ధి కల్గుతుంది. ఆర్థిక, సాంఘిక జీవనములో పరిణామాలు వస్తవి. వారూ శ్రీ కోటిరెడ్డిగారిలాగ పాలు, పెరుగు, నెయ్యి, యివన్నీ త్రాగాలి. "నేను కష్టపడ్డాసరే, నాకు కల్లు కాదు కావలసినది. నాకు నెయ్యి, పాలు, పెరుగు కావాలి. అవివస్తాయి" అనే చైతన్యంరావాలి. (Loud cheers in Opposition) నెయ్యి, పాలు త్రాగండి. అంటే నెయ్యి, పాలు లేవు. అందుకని మీరు ఆలోచించవలసినది యేమిటంటే "ప్రతివారు త్రాగుడును ప్రోత్సహిస్తున్నారు, త్రాగుడును ప్రోత్సాహిస్తున్నారు." అని అనటం చాలాపొరపాటు. మీరే ధనమంతా ఒక్కరిచేతులలోనే పెట్టుకొని, త్రాగుడును ప్రోత్సహిస్తున్నారు. అంతాకూడా ఒకరిలోనే కేంద్రీకృతంచేసి, యీ పేదవానిని పేదవానినిగానూ, బికారిగానూ, చేస్తున్నది మీరే. ఈ ఆర్థిక సమాజాన్ని మార్చుకోకుండా, యేదో రకంగా పైపై సూత్రాలను వల్లించినంత మాత్రాన యిది పోదు. ఆ రకమైన పునాదివల్ల వ్యవసాయంమీద వొత్తిడి [illegible] యెక్కువైపోతుంది. అందుకని, దానిని తగ్గించడానికి

న్యాయంగా కావలసినవారికి భూములన్నీకూడా పంచిపెట్టడానికి, గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించి, భూపరిమితికి అనుగుణంగా పునాదివేసి ఆ రకంగా తీసుకువచ్చినప్పుడే, వారికికూడా యింతభూమివచ్చి తప్పని సరిగా విజ్ఞానం కలిగి వారికికూడా ఆర్థికస్తోమతు కలిగివుంటే, త్రాగుటకూడదు, నెయ్యి, పాలు త్రాగాలనే స్థితివస్తుంది. అదితప్ప, మీరు "త్రాగకూడదు, త్రాగకూడదు" అని వల్లిస్తున్నారు. అది చాలాపొరపాటు. ఇకనైనా మానండి. బలవంతంగా పేదలమీద యెక్కడాకూడా యే చట్టం అమలుపర్చలేరు. లచ్చన్నగారు చెప్పారు పాపం. "నేనుకూడా 7 సంవత్సరాలు కాంగ్రెసుజెండాను భుజాన వేసుకొని తిరిగి, తిరిగి వేసారినాను" అని అన్నారు. కొంతమంది "నాకు గుండెచెడింది" అని అన్నారు. గుండెకాదు చెడింది పరిస్థితులనుచూచి అనేకచోట్ల నేర్చుకొంటున్నారు. అది ఒకమార్గమా? ప్రతివారుకూడా, తాను పట్టుకొన్న కుందేటికి మూడేకాళ్ళు, "ఏమైనాసరే" నని కూర్చోటము అది మంచిపనికాదు. దేశచరిత్రను గురించి పాఠాలు నేర్చుకొనకుండా ఏదోచెప్పారు. అది అమలుజరపాలని చెప్పటంకూడా చాలాపొరపాటు అని నేను చెబుతున్నాను.

ఇంకొక మిత్రుడు శ్రీ వెంకట సుబ్బయ్యగారు చెప్పారు. శ్రీ వెంకట సుబ్బయ్యగారు మానవయుగాన్ని 4, 5 యుగాలుగా నిర్ణయించారు. పాషాణ యుగమని, జంతుయుగమని, అదియేదో మానవ యుగం అని నాలుగైదు వర్ణించి చెప్పారు. ఇవన్నీనిర్ణయిస్తూ యీకల్లు త్రాగుతున్నవారిని పూర్వయుగంవారని, రాత్రియుగం వారని పరిశీలించి చెప్పారు. "ఈయన మాత్రం మానవ యుగంలో వున్నారని చెబుతున్నారా?" అని నేను అడుగుతున్నాను. హరిజన క్షేమంవుంది. దానిని అంతాకోరుతున్నారు. రొంపేరు ప్రాంతంలో బంజరు భూమివున్నది. దాదాపు 8 వేలఎకరాల భూమివున్నది. ఈ యెనిమిదివేల యెకరాలలో నాలుగువేలయెకరాలను రాజకీయబాధితులకని చెప్పి, యీరోజున sanction చేశారు. రాజకీయబాధితుల దండును దానిమీదికి తోలినారు. అది యెవరికైనా పేదవాళ్ళకు యిచ్చినట్లైతే నాకు పరవాలేదు. కాని, వారిలో చాలామంది భూవసతి కలిగినవారు,

రాజకీయ బాధితులకైతే 5 యెకరాలు యే హరిజనునికైనా 2½ యెకరాలు అంటారు అందులోనూ మానవయుగంలో ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు. సాగుచేసుకొనేవారిని వెళ్ళగొట్టి, వీళ్ళందరికి యివ్వడానికేమో యీ మానవయుగం సృష్టించబడ్డది. హరిజనులను అభివృద్ధికి తీసుకొని రావడానికి యితరత్రా పాటుపడటంలేదు. యేమిటో యీకల్లు విషయం వచ్చేసరికి "నేను పట్టిన కుందేటికి మూడేకాళ్ళని" చెప్పటం అనవసరం. అందుకని కొంచెము న్యాయబుద్ధితో ఆలోచిస్తే, ప్రభుత్వములోనున్నవారు యీరోజున అనుసరిస్తున్న విధానములు, భూస్వాములకు పెద్దపెద్దవాళ్ళకు, అంతా అనుకూలంగా వున్నవి కనుక, న్యాయబుద్ధితో ఆలోచించండి. పేదవానికి అన్నీకూడా వ్యతిరేకంగా వున్నాయి. ఈరోజున వ్యవసాయకూలీల జీవితంఅంతాకూడా పడిపోతున్నది.

మా ప్రాంతాలలో పేదలకు తినుటకు రెండుశేర్లు, శేరున్నర కూడా బియ్యంలేవు. పూటకుకూడా గింజలులేవు. వారికివేసే కూడు కూడా యేదోవేస్తారు. ఆవిధంగా హీనస్థితిలోవున్నది యీ పేద ప్రజానీకంయొక్కస్థితి. వారిస్థితిని బాగుచేయడానికి మనం, మనప్రభుత్వం యేదోమార్పు తీసుకువస్తామంటున్నారు. ఏ మార్పునూ తీసుకురావటం లేదు. 1948-వ సంవత్సరపు కనీసవేతనాలచట్టం India ప్రభుత్వం pass చేస్తే దానిని అమలుజరపటానికి "మనకు యింకా స్థితిగతులులేవు. మన వ్యవసాయమునకు యిది వర్తించదు" అని అంటున్నారుకనుక కూలి వానికి కూలిపెంచటం యిష్టంలేదు. వానిమీద భూస్వామి యేదో దౌర్జన్యం చేస్తూవుండవలసిందే. వాడుపడవలసిందే. ఇటువంటి విధానాలన్నిటిలోకూడా basic గా "మేము యేదో పైపైన చేస్తున్నాం" అని అంటున్నారు. వారిబాగు వస్తుందని కొంతమంది మిత్రులు శ్రీ మల్లయ్యగారు, శ్రీ రాజేశ్వరరావుగారు, శ్రీ వెంకట సుబ్బయ్యగారు వీళ్ళంతా సమ్మె అంటున్నారు. పాపం శ్రీ శాంతప్ప గారుకూడా యెన్నో అంటున్నారుకాని నాకవి అర్థంకావటంలేదు. నిజంగా యీ విధానాలన్నిటిలోకూడా basic గా మార్పు తీసుకు వచ్చి ప్రభుత్వమేదో చేసి భూమిని బ్రద్దలుకొట్టి భూమిదున్నే వాడికి, పేదవాడికి పంచిపెట్టిననాడే వారిస్థితి బాగుపడుతుంది. శ్రీ కోటి రెడ్డిగారేమో రెండువేలయెకరాలు పెట్టుకొని, శ్రీ పట్టాభిరామా

Sri G Bapanaiah] [5th November 1954

రావుగారేమో యింతపెట్టుకొని, యీస్థితి "అంతా వారిదగ్గర వున్నారే, యెవరిదగ్గరవున్నారే," అని వారు, మీరు అంటున్నారు. "మీరుపంచరాదా, మీరుపంచరాదా" అని అంటున్నారు కాని, నేను ఒకవిషయం చెబుతున్నాను. "పల్లకిలో కూర్చున్నవారు యెప్పుడూకూడా మోసేవాడిని "ఆ నువ్వుయెక్కరా నాయనా నేను కాస్తసేపు మోస్తానని" చరిత్రకూడా యెక్కడా అనలేదు" పల్లకి మోసేవాడే తప్పనిసరిగా పైనున్నవాడిని దించవలసి వుంటుంది దానికోసమే కొంచెముసేపు కష్టపడవలసివుంటుంది. ఏ భూస్వామి అయినా తనంతటతానే దిగివచ్చి భూమిపంచుతానని అనటంలేదు. మీరుయెవ్వరో చెబుతున్నారే "యెవరో 5 వేలయెకరాలు, 50 వేల యెకరాలు భూమిని భూదానయజ్ఞానికి యిస్తున్నారని". పనికిరాని భూములన్నీకూడా దారాదత్తం చేస్తున్నారు కొంతమంది అని చెపుతున్నాను. (Loud cheers).

అది కాకుండా యింకొక విషయం కూడా మీరు చూడండి. ఆకలిగొన్నవాడు వుంటే, ప్రక్కన వున్నవాడు తానుకూడా తినలేనని, తనకు కూడ భయంవేస్తున్నదనే విషయం చూడండి. ఆరకంగా ప్రజలు అంతా వుత్తేజులు అవుతున్నారు ఇవే పరిస్థితులు వున్నాయి అందుకనే పరిస్థితులలో మార్పులు వస్తున్నాయి. దానికోసమే పోట్లాడుతూ వస్తున్నాం ఈ పోట్లాటలో అనేకం సాధించుకొంటున్నారు ప్రజ. ఇదంతాకూడా, శ్రీ సంజీవరెడ్డిగారు పూర్వంనుంచి కూడా నాది అంటున్నారు.

ఎప్పుడూ కూడా పరిపాలనలోవున్న వాళ్ళు కూడా వారికి తమంతటతాము వరాలు ప్రసాదించలేరు. ఈ వ్యవసాయ కూలీలు, పేదలు వారివారి సంఘాలద్వారా పోట్లాడుకుంటేనే వారు హక్కులను సాధించుకోగలుగుతారు. అందుకని, యెప్పుడో కష్టాలన్నీ పోతాయి. ఆ పరిస్థితులలో, ప్రభుత్వము దానికి అనుకూలముగా నడవడంలేదు కనుక, యీ తీర్మానానికి అనుకూలముగాను, యీ ప్రభుత్వానికి వ్యతిరేకంగానూ శాసనసభ్యులంతా వోటు చెయ్యాలని నేను కోరు తున్నాను.

Sri B. Lakshminarasa Raju — అధ్యక్షా! ఇప్పుడు మన యెదుట వున్నటువంటి విశ్వాస రాహిత్య తీర్మానమును బలపరుస్తూ మాట్లాడుతున్నాను కారణాలు, వివరాలు, చాలామంది చెప్పినటువంటి విషయాలు మీకందరికీ జ్ఞాపకము వుండే వుంటాయి. అవన్నీ చెప్పనవసరములేదు. ప్రధానంగా, అనేక కారణములలో అసెంబ్లీ చేసిన తీర్మానమును అమలుజరుపలేదనేది యిదిఒకముఖ్యకారణము అగుటచేత, ఈకారణాలనన్నిటినీపురస్కరించుకొని యీవిశ్వాసరాహిత్యతీర్మానము తీసుకురాబడినదని, ఇంతవరకూమాట్లాడివున్నటువంటి వారివుపన్యాసాల ధోరణినివింటూంటేనే అవి మనకుస్పష్టమౌతవి. అయితే, దానిని యిప్పుడు యింతగా యెందుకు ఒత్తిడిచేయాలి? దానిని యింతగట్టిగా వొత్తిడిచేయడానికి కారణం, యెప్పటినుంచో యీ త్రాగుడు తప్పు అని, కాదు అని తర్జనభర్జనలు మనమేకాకుండా, మనపూర్వులు, ప్రజలు చేశారు. చిట్టచివరకు దానిని తప్పని నిర్ణయించి, అమలు జరుపకుండా చేయాలనేటటువంటి కృషిచేశారు. అయితే యిప్పటికీ తేలనటువంటి పరిస్థితిలో ప్రతిపక్షంగాని, ప్రభుత్వపక్షంగాని యీ చర్చకు స్థిరమైనరూపాన్ని తీసుకురాలేకపోయారు. బహుశః మంత్రి పట్టాభిరామారావుగారు యిక్కడవుంటే, ఒకసారి జ్ఞాపకం చేస్తాను. ఈ సమస్యను తేల్చుకోవటం కోసమే తెలివైనటువంటి, బుద్ధిమంతులైనటువంటి, చాలా అతీతులైనవారిని నియమించటం, వారుచేసినటువంటి నిర్ణయాన్ని మనం అమలుపర్చడానికి ప్రయత్నిస్తామన్నివారు చెప్పారు. అది చాలా హర్షించతగిన విషయం. అంత మటుకు నేనుకూడా చాలా సంతోషించాను. ఏదైనా ఒక పెద్ద మనుష్యుని మధ్యవర్తిత్వానికి, పల్లెటూళ్ళనుంచి పట్నవాసాలవరకూ, బుద్ధిమంతులైనటువంటి వాళ్ళు యెవరైనా, ఒకరు చెప్పినమాటకు కట్టుబడివుండాలని చెప్పినపుడు, దానికి కట్టుబడివుండవలసినదే. అప్పటికీ, యిప్పటికీ అదేధర్మం. కాని నాపక్షం రాలేదనిచెప్పి "నువ్వెవ్వడవురా చెప్పడానికని" అన్నాం. ఇలాంటి (రాజ్యసభలో) శాసనసభలో యిలాంటి నిర్ణయాన్ని యిచ్చినట్లైతే, పల్లెటూళ్ళలోని ప్రజలుకూడా "ఫరవాలేదురా, రాజ్యసభ యిలాంటినిర్ణయం చేశాయ" ని చెప్పి, అనుసరించడానికి మనం దారిచూపించేవాళ్ళం అవుతాము.

Sri B. Lakshminarasa Raju] [5th November 1954

మహాత్మా గాంధిగారిపేరిట రామరాజ్యపరిపాలన చేయటం లేదు. శ్రీ ప్రకాశంపంతులుగారిలాంటి వారి నాయకత్వంక్రింద మనం ధర్మంగా ప్రవర్తించాలని చెప్పేసి, అప్పుడప్పుడు ముఖ్యమైన స్నేహితులు మాట్లాడారు. చాలా సంతోషించాము నేనుకూడా కోరేది అదే

అయితే దీనిని అమలుపర్చడానికి యెంతవరకు అమలుపరుస్తున్నారని, ప్రయత్నం చేస్తున్నారని చెప్పితే, 1, 2, 3 విషయాలలో అన్యాయాలు యీ రామరాజ్యంలో జరిగినవి. ఈ రామరాజ్యంలో జరిగే అన్యాయాలువున్న పరిస్థితులను నేను మీాకు మనవిచేస్తున్నాను. మాకు తగినటువంటి సలహాలుకూడా యివ్వటంలేదని చెపుతున్నారు. ఏ యే సలహాలను యిచ్చామో, వాటిని యింతవరకూ పాటించారా అనే విషయంకూడా ఆలోచిద్దాము. వాటిని సత్యం, అహింస తత్వములతోకూడా ఆలోచించవలసినదని మనవిచేస్తున్నాను. ఇవి కల్పించినవి కావు. ప్రభుత్వపక్షములో వున్నటువంటి శాసనసభ్యుల యెదురుగా, వారిసాక్షిగా నేను అడుగుతున్నాను.

ఇది సత్యమో, అహింసోకూడా ఆలోచించుకోవలయునని మనవి చేస్తున్నాను. ఇవి కల్పించినవికావు. ప్రభుత్వపక్షంలో వున్నటువంటి శాసనసభ్యులను నేనుసాక్ష్యంగాకూడా ఎత్తుకుంటానని అడుగుతున్నాను. క్రిందటిసంవత్సరం పశ్చిమగోదావరిజిల్లాలో ఇసుక మేటలు వేశాయన్న విషయం ప్రభుత్వానికి సంపూర్ణంగా తెలుసు. అందులో వెస్టరన్ డెల్టాలో ఇసుకదిబ్బలతో పూడిపోయాయని ఇప్పుడు సంపూర్ణంగా తెలుసు. అలాంటిపరిస్థితుల్లో అధికారంగా ఎడిషను ఏరియాలో దాళవాకు యిచ్చిన, అదివరకు పండేటటువంటి భూములు అన్నీనిండి పోతాయని, ఎకరానికి 60, 70 రూ॥లు పెట్టుబడిపెట్టిన రైతులు సర్వనాశనము అయిపోతారని యెడిషన్‌గా ఎక్కడఅయినా పండేపంట అంతాపోయినట్లుంటే పల్లపుఏరియాలో కొల్లేరు, సముద్రపువార ముంపువల్ల నష్టమువున్నటువంటి భూములు మాత్రమే ఇవ్వాలని ఉన్నతాధికారులు వారిచ్చిన తీర్మానము వారివారి సంప్రదాయాల కోసము అర్థములేకుండా పదివేల ఎకరాలు తీసుకొని పశ్చిమడెల్టాలో

Sri B. Lakshminarasa Raju] [5th November 1954

50 వేల ఎకరాలు, అర్ధపంట 20 వేల ఎకరాలు సర్వనాశనము అయిపోయి ప్రభుత్వముయొక్క రిమిషనుకోరిన విషయం బాధ్యత కలిగిన మంత్రులకుగాని, బాధ్యతగల ప్రభుత్వంగాని తెలియదా అని అడుగుతున్నాను. ఇది సత్యమా? అహింసా? ఈ రకంగా 2 ఎకరాలు, 3 ఎకరాలు వుండేట్లు భూములు కలిగినటువంటి సామాన్యప్రజలు ఇప్పుడు మన భూములు పంచుతామనుకున్నటువంటి మొగలుతూరి ఫిర్కా మొదలైనటువంటి, భీమవరము తాలూకాలోనున్నటువంటి చివరభూములు కాల్వలమొదల్లో ఎడిషనలుగా యివ్వటమువల్ల నేటివరకుకూడా అవినిండిపోతున్నాయి. దానివల్ల ప్రభుత్వానికి ఎంత రెమిషను యివ్వవలసివచ్చిందో లెక్కలుచూపగలరా అని బాధ్యతగల వారిని అడుగుతున్నాను. అంతేకాదు. ఒక చిన్న ఉదాహరణ; మా తాలూకాలో వెంప అనే గ్రామముంది. అది లక్షబస్తాలు ధాన్యం పండేగ్రామము. అక్కడ మూడు సంవత్సరములనుంచి లక్షబస్తాలుధాన్యం పండక ఇప్పుడు అక్కడప్రజలుఅన్నములేని పరిస్థితిలోవున్నారు. అక్కడ వాళ్ళు కొంతమంది చేపలుపట్టుకొని జీవిస్తున్నారు. ఆ పరిస్థితిలో ఈ సీజనులో ఆరొయ్యలను పట్టుకొని బ్రతుకుతూవారువుంటే తిమ్మారెడ్డి గారు అదివిత్తనాలను, పాడుచేయడము అన్నారు. అక్కడ ఉన్నప్రజలు మమ్మల్ని ఓట్లువేసి ఎన్నుకొని యిక్కడకు పంపారు. ఇక్కడకు వచ్చాము. వారిమాటలు యిక్కడ చెబుతున్నాము. మామాటల యందు విశ్వాసమువుంటే ప్రజలయందు విశ్వాసముంచడమన్నమాటే. మేము ఒక విశ్వాసరాహిత్య తీర్మానం పెడుతున్నామంటే అది ప్రజలు పెడుతున్నట్లే. ఆ మాటలు ఇచ్చట చెబుతున్నాము. దయచేసివింటే బాగావుంటుంది. అయితే చాలామంది బాధ్యత కలిగినటువంటి, పరిపాలనలోవున్నటువంటి పెద్దలుకూడా మాట్లాడుతూ అనుకోలేనేటటువంటి చాలా ఘనకార్యం ఒకటి చేశాము అన్నారు. అయితే ప్రభుత్వం ఏమిచేసింది. పల్లకియెక్కి వూరేగడముకోసం ప్రభుత్వం యెలాగో వచ్చింది. ఏదోచేయాలి. బాధ్యత కలిగినవారు చేస్తారు, చేయాలి. అది ఇస్తాము - ఇది ఇస్తాము అని చెబుతారు. సహజంగా ఆతృతతో వున్నటువంటి అమాయక ప్రజలుఅది నిజమే ననుకుంటారు.

Sri B. Lakshminarasa Raju] [5th November 1954

మనబిడ్డ పొరిగింటివారు పిండివంట చేసుకుంటూంటే అమ్మా నాకుకూడా బూరెలుపెట్టవా అని అడుగుతాడు. బుధవారందాకా నాకు యీ బుద్ధిఉంటే అలాగే చేసిపెడతాను అంటుంది. అలాగే మనము అనుకునేటటువంటి బుధవారంవరకు బుద్ధి సరిగా వుంటుందా! జీవితమువిషయంలో వుండేటటువంటిది అయినా ఆలోచించలేకుండా యింతమేధావులు మనము ఆలోచించకుండా ఈ పిల్లలు పిల్లలుకాదురా బాబు, పీక్కుతింటారు, చస్తూంటే అని అంటారు. (నవ్వులు) దయచేసి ఆ విషయం ఆలోచించమని చెబుతున్నాను.

ఇకసరే, ఇంకా చాలాచిన్నవిషయాలు వున్నాయి. బంజరు భూములను పంచుతామంటారు. చాలా సంతోషము. అనేకచోట్ల దీనికి తగాయిదాలు వున్నాయంటారు. నర్సాపురం తాలూకాలో 40 వేల ఎకరాలువున్నాయి. అక్కడ సాగుచేస్తున్నారు. ఎక్కడ ఇంతవరకు తగాదాలులేవు. దానికి తగాదాలు కల్పిస్తే వస్తాయి. అక్కడ వున్నటువంటి భూములు కొన్నిసంవత్సరాలనుంచి అనేకమంది ఆబంజరుభూములను బాగుచేసుకొంటున్నారు. సాగుచేసుకొంటున్నారు. పరపరిపాలన వున్నప్పుడు వేములదీవి అనే ప్రాజక్టు ఒకటి నిర్మించారు. ఆ నిర్మించినటువంటి ప్రాజక్టుగుండా ప్రజాప్రభుత్వంలో యింతవరకు మంచినీళ్ళుకూడా వెళ్ళలేని దుస్థితిలోవుంది. ఐదులక్షలు రూ॥లు లోపు వెచ్చిస్తే 10 వేల ఎకరాలు సాగుఅవుతుంది. లేకపోతే ఇచ్చిన ఈనాములు ఏమాత్రము సాగుకావు. కోట్లకొలది ఖర్చుపెట్టి ఏదో చేస్తాము అనేటటువంటి ఈప్రాజెక్టుల బదులు వున్నటువంటి కాల్వలు—ఇంతవరకు వుపయోగించుకుందామని భూములను సాగులోనికి తీసుకువస్తేఎంతోమందిసంతోషిస్తారు అనిమీకునేనుమనవిచేస్తున్నాను. అలాంటిప్రజలచేత ఎన్నుకోవలసినటువంటి మేము వారుకాదంటే మాకు విశ్వాసముపుందని మేము ఎలాచెప్పగలము. దయచేసి ఆలోచించండి.

రోడ్లమరమ్మతులను గురించిచూస్తే ఇదీఅదీ ఏమిటండీ. నేను ఎవరినీ కోరడములేదు. ఇంతకు ఇవె ప్రశ్నలసమయంలో ఉపముఖ్య మంత్రిగారుగూడా వున్నారు. మా నర్సాపురము తాలూకాలో ముఖ్యంగా ఒకకోరు కేస్తారంటే మీకోసము కాకపోయినా

5th November 1954] [Sri B. Lakshminarasa Raju

అల్లూరి సత్యంకోసముఅయినా ఏర్పాటు చేస్తాము అని అన్నారు. ఛలోక్తిగానే అన్నారనుకోండి. చాలాసంతోషము. ఎవరికోసము అయినాచేయవలయునుగదా. అలాంటి అల్లూరిసత్యంగారినే నేనుయిప్పుడు సాక్ష్యం తీసుకొంటున్నాను. వారి గ్రామంలో వారి మాలపల్లిలో యిళ్ళు వేసుకోడానికి భూములు యిస్తామంటున్నారు. ఆయన పుట్టి పెరిగిన వూళ్లో మాలపల్లినుంచి ఒకరోడ్డు ఒక ఫర్లాంగు పొడుగు, మూడు గజాలు వెడల్పు కలిగిన రోడ్డుఅయినా ఇంతవరకు అవలేదు. నా చేత్తో మూడుపిటీషనులు పెట్టించాను. దానికి కారణము ఏమిటా అని అడుగుతున్నాను. ఆయన పుట్టవచ్చును. ఆవూళ్ళో ప్రజలు సత్యంగారు అయిదేళ్ళువుండి మాకు దారి చూపించలేక పోయినా అభిమానం వారికి ఎంతో వున్నప్పటికీ వోట్లు వచ్చేసరికి ఎర్రపెట్టెలో పడింది. దానికి బాధ్యులు ఎవరు అని చెప్పి నేను అడుగుతున్నాను. అలాంటి ప్రజలకు మీపట్ల విశ్వాసం వుందని ఎలా చెప్పగలను? అందుచేత అవి మా మాటలుకావు. ప్రజలమాటలే అని అనుకోవాలని చెబుతున్నాను. మేము ఆమాటలు యిక్కడ చెప్పినప్పుడు కూడ మేము ఇక్కడనుంచి వెళ్ళిన తరువాత ఏమయ్యా, మాపట్లఏమిచేశారు అని ప్రశ్నిస్తారు. ఎందుచేత అంటే మీరు పెద్దవాళ్ళ ఇండ్లకు పోతారు. అక్కడే భోజనము చేస్తారు. కూర్చుంటారు. మీరు అందరికికన్పించరు. మేము వెళ్ళినప్పుడు సరాసరి వూళ్ళోకి వెడతాము. ఏమయ్యో మా పట్ల ఏమిచేశారు యని అడుగతారు. మేము జవాబు ఏమిచెప్పాలి? నాకు నిజంగా వారియందు మంచియభిప్రాయం వున్నది. వారికి ఏమి చెప్పాలో మీరు సలహా యివ్వండి.

ఇక ఇంతవరకు విన్నటువంటి మూర్తిరాజుగారి వుపన్యాసము వుంది. వారినే సాక్ష్యం వేస్తున్నాను నేను. ఆయనప్రదేశము కొల్లేరుకు బహుశ విశ్వనాథంగారుకూడా వెళ్ళివచ్చారు. 9 మైళ్ళ కంకరరోడ్డు, మూడుయేండ్లుగా మరమ్మతులేక ఇప్పుడు ఆయనకారు ఎప్పుడు తాడేపల్లిగూడెంలోనో, నిడదవోలులో వుంటుంది. రోడ్డువేస్తేనే గాని కారువెళ్ళదు. నీకారు యిక్కడేవుంటోంది ఏమండీ అంటే,

Sri B. Lakshminarasa Raju] [5th November 1954

పాపము ఆయన సిగ్గుపడో, లేక అభిమానమువుంచో, అప్పు ఎవరో అడిగారు అందుచేత యిచ్చుటవుంచాము అని అంటారు. ఆయన కారు వెళ్ళదు (నవ్వులు) పెట్టె సామానుతో ఆయన డింగిచేసికొని వెడుతూవుంటారు అర్ధరాత్రివేళ స్త్రీ గర్భవతిఅయి, గర్భవేదన పడుతుంటే డోలీలుకాదుగదా ఏమీరావు 8 మైళ్ళలోపల మన మంత్రులు కోటిరెడ్డిగారు, విశ్వనాథంగారు, శ్రద్ధతీసుకొని వెళ్ళితే, ఇదిగో మనమంత్రులు వచ్చారు అనిచెప్పి, మీావన్నీ చక్కబడుతాయి అని చెబితే అమలుపరచకోవాలిగాని ఇప్పుడు అనుభవించినటువంటి అనుభవాన్నిబట్టిచూస్తే ఎవరు సంతోషించలేరని చెప్పి మనవి చేస్తున్నాను. అలాంటిపరిస్థితిలూ నేను పదే పదే అన్నివిషయాలను చెప్పక ఈ ఒక్క చిన్నవిషయాన్ని మాత్రమే చెప్పి ముగిస్తాను.

ఇంకానన్ను తిరుపతి దేవస్థానములో ట్రస్టీగావేశారు. నన్ను చాలామంది ఏమి అన్నారు అంటే, ఏమిటయ్యా నీకు దేముడు లేడు దెయ్యములేదు. ఈకాంగ్రెస్ వారికి నువ్వేగాని యింకెవ్వరుదొరక లేదా అని ప్రశ్నవేశారు. ఏమో అదివారేచెప్పాలిగానినన్నుఅడిగే ప్రశ్న కాదు. సహజముగాసభ్యుడుగాకమిటీలోఎవరినైనానియమించినప్పుడు అందులో వున్న మంచిచెడ్డలు తెలుసుకొని ఏమైన చేయగలిగే టటువంటివారు చేయడంతప్ప ప్రజానీకంతో నిమిత్తములేదు. అయినప్పటికీ అంతా దేముడిమహిమ ఎలావుందో అని నేను అనుకున్నాను. నేనును ఆఖరుకు ఈ తికమకలు, ఈ బాధలు ఏమిటో తెలియడములేదు వివరించిచెప్పు తిరుపతి వెంకటేశా అని ఆయనను ప్రార్థించుకున్నాను. ఈ తికమకలు ఇక్కడవున్నాయి, అక్కడ వున్నాయి. సాధించడము కోసము ఆలాంటి సద్భక్తికల్గించడముకోసము మేము ఇంతవరకు చెప్పినటువంటి మాటలు నిజము అయితే మరి కార్యరూపంలో చూపించి ప్రభుత్వం స్థిరంగా వుండాలనిచెప్పి నేను కోరుతున్నాను. అదికార్యరూపం కనుక చూపించకపోయి నట్లయితే విశ్వాసమువుండని ఎలా చెప్పగలను? కనుక ఈ విధంగా మనవిచేస్తూ యింతటితో ముగిస్తున్నాను.

The House then adjourned to meet again the next day (Saturday, the 6th November, 1954) at 10 A. M.